

# ఇద్దరమ్మాయిలూ—ముగ్గురబ్బాయిలూ

"ప్రేమ!" అని ఆశ్చర్యపోయాడు— హిందీ సినిమాని ఆంధ్ర ప్రేక్షకులకు అనువదించి పెడుతున్న దుబాసీ

"ప్రేమ అనగా ఏమి?" అని గంభీరంగా ఒక ప్రశ్న వేశాడు అతనే జవాబుకూడా చెప్పాడు "ప్రేమ అనగా రెండు హృదయములు ఒకే ంథాన నడచుట!"

రూపాయిటిక్కెట్టుమీద కూచున్న వీర్రాజు పక్కనున్న రామారావుని మోచేత్తో పొడిచాడు "మాశావురా రాముడూ! ప్రేమ అనగా రెండు హృదయములు ఒకే పంథాన నడవడంట నీకూ మీ మావయ్యంటే అసహ్యం సీతకీ మీ మావయ్యంటే రోత అందుకనే నువ్వు సీతని చేసుకోవాలి" అన్నాడు

"సీతకేమన్నా నువ్వు లాయరువా ఏవిట్రా ప్రాణాలు తోడేస్తున్నావ్ విధవ సొదా నువ్వూను నువ్వు వెయ్యి చెప్పు లక్ష చెప్పు నేను సుబ్బుల్ని తప్ప ఇంకొత్తిని చూడను' అన్నాడు రామారావు

వెనకాల ప్రేక్షకులకి తెరమీద గాథపట్ల ఆసక్తి హెచ్చుగా ఉంది రాముడు అనే కుర్రవాడు సీత అనే చిన్నదాన్ని బదులు సుబ్బులు అనే పిల్లని పెళ్ళాడటం సబబా కేసబబా అనే మీమాంస ప్రేక్షకలోకం ఏమంత పట్టించుకోదలచలేదు అందుకని వెనకవారూ ముందువారూ, ఎడవారూ పెడవారూ కూడా 'ష్' అన్నారు సమర్యాదగా

తెరమీద కొత్త దృశ్యం వచ్చేసింది పూర్తిగా అంతకుముందే ఓ పిల్లదగ్గిర చీవాట్లు తిన్న హీరో ఈ దృశ్యంలో ఇంకో పిల్లవెంట పడ్డాడు ఈవిడే అసలు హీరోయిన్

"ఏదైతేనేంలే అనుకున్నాడు పాపం" అన్నాడు దుబాసీ గంభీరంగా

"మాశావురా రాముడూ ఏదైతేనేం అనుకున్నాడట పాపం - ఏం చేస్తాడు చెప్పు సుబ్బులైతేనేం సీతయితేనేం - అందుకని సీతనే చేసుకో మీ మావా, మీ ఊళ్లో జనం సంతోషిస్తారు" అన్నాడు వీర్రాజు మళ్లీ

"మతేమైనా పోయిందా నీకు! సినిమా హాల్లో కూచుని ఇదేం గోలరా - తరిమేస్తారు"

"నీకు తెలీదురా సీతహృదయం నీకోసం సూర్యుడికోసం పద్మంవలె మథనపడిపోతోంది ఒరేయ్ రావుడూ నల్లులు తెగ కుట్టేస్తున్నాయిరా"

"కాంప్లిమెంటరీగాడి వనుకున్నాయి గాబోలు అగ్గిపుల్ల వెలిగించి టిక్కెట్టు చూపించు పోతాయి" అన్నాడు రామారావు శాంతీగా, తాపీగా

రామారావు చలనచిత్ర పరిశ్రమకి మహారాజ పోషకుడు సినిమా పత్రికలకి రాజపోషకుడు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పోషకుడు చిరకాల సాన్నిహిత్యంవల్ల చలనచిత్రపరిశ్రమని అర్థంచేసుకున్నవాడు సానుభూతిపరుడు పరేంగితజ్ఞుడు అందువల్లనే రూపాయిటిక్కెట్టు చూపిస్తే నల్లులు కుట్టవని అతనికి బాగా తెలుసు 'సినిమాలు-నల్లులు' అనే విషయం పైనా, 'సినిమాలో నల్లులు' అనే విషయంపైనా అతడు సమగ్ర పరిశోధనలు జరిపి ఒక సిద్ధాంతం తయారుచేశాడు సంగ్రహంగా దాని సారాంశం ఇది —

పూర్వం సినిమాహాలులో నేలటిక్కెట్లు ఉండేవి జనం చాపగుడ్డలూ గోనెబరకాలూ తెచ్చుకుని కూర్చునేవారు జంతికలూ, పకోడీలూ పులిహోర, మరచెంబుతో మంచి నీళ్ళూ తెచ్చుకునేవారు ఆపైన, తాము

★ ముళ్లపూడి వెంకటరమణ ★



గరుడ ద్వార్ (బేలూరు శిల్పం)

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

కూర్చున్న చోటుచుట్టూ శాయశక్తులా ఉమ్మివేసి ఒకకోటలా కట్టేవారు. దానివల్ల రద్దీ ఆట్టే ఉండేదికాదు. విశాలంగా కూర్చుని, బోలెడుగాలి పీలుస్తూ జంతికలు తింటూ ఊసులాడుకుంటూ జనం సినిమా చూసేవారు. అందువల్ల సైతరగతులు ఆట్టే నిండేవికావు. హాలుయజమానులూ, సినిమా పరిశ్రమవారూ ఇదిమాచి ఏమీబాగులేదనుకున్నారు. ఇలా అయితే పరిశ్రమ అభివృద్ధికీ, దేశాభివృద్ధికీ డబ్బు చాలదన్నారు.

అందులో ఆరోజుల్లో సర్కారువారు రెండుదేశాలను పోషించి బాగుచేసే బాధ్యత వహించారు. అందుకని ఒక సమగ్రపథకం "ఆదాయాభివృద్ధి" పథకం వేయబడింది (పూర్వులకుకూడా పథకాలూ ప్రణాళికలూ వేయడం తెలుసుననడానికి ఇదొక నిదర్శనం. రా॥) సరే ఆ పథకం ప్రకారం నేల ఉన్నచోట్లో ఉత్తిబల్లలూ, ఇంతకాలం ఉత్తిబల్లలున్నచోట్లో జేరబడే బల్లలూ, ఆపైన చేతులాన్చుకుని మరీ జారబడేబల్లలూ వేశారు. అక్కడికి మూడణాల తరగతీ ఆరణాలదీ, తొమ్మిదణాలదీ అయిందా! ఇంక ముప్పావలా వారికి క్రకుర్చీలూ, రూపాయివారికి పేముకుర్చీలూ వేశారు. ఈ పథకం జయప్రదం కావడానికి నల్లుల ప్రయోగం ప్రాతిపదిక. అమాటకొస్తే పథకం పేరే నల్లుల పథకం. నల్లబజారుమనిషికి పాఠాలు నేర్పి, సిగ్గుతో, భక్తిప్రపత్తులతో తలవాల్చేటట్లు చేయగలిగినంత రక్తదాహంగల జమాజెట్టీలాంటి, శాండోల్లాంటి, పైల్వానులవంటి నల్లులను మూడణాల టిక్కెట్టు బల్లలలో పుష్కలంగా వదిలిపెట్టారు. వీటి పని (పేతుకుల్ని తోడేసి రక్తం పుచ్చుకుంటూ "పైతరగతులకు పోండి పోండి" ని వేధించడమే. ఆరణాల తరగతిలో లాంఛనానికి నల్లులు వేశారు. ఇవి కాలీగా వుండి మూడణాల (పేతుకుల్ని ఆహ్వానించడానికి ఉద్దేశించబడ్డాయి (కొందరు ఆట మొదలెట్టాక దర్జీమని పిట్టగోడ దాటి ఆరణాల ఆసనాలు అలంకరించనక్కర్లే)

పోతే తొమ్మిదణాలూ ముప్పావలా. ఈ తరగతులు కాలాముఖ్యమైనవి. ఈ తరగతుల పట్ల హాలుయజమానులకన్నా చిత్రనిర్మాతలకూ, డిస్ట్రిబ్యూటర్లకూ, పైగా ఎక్కువ. ఈ రెంటింటినిండా మధ్యతరగతి మహారాజులూ యువరాజులూ కిక్కిరిసి కూచుంటారు. వీళ్లు తిన్నగా ఉండరు. సినిమా చూసి నోరుమూసుకుపోరు. కుడీ ఎడమా తెలుపూ నలుపూ, మంచీ చెడ్డా, స్వంతంగా ఆలోచిస్తారు. కథాగమనం "కుంటినడక" చెందినా, కాలగమనానికి "సన్నివేశాలు" అసంబద్ధాలూ, మ్యూజిక్ సన్నివేశాలూ సన్నాహాలూ పనికిమాలిన "రేలంగా" తమాషాలూ ముహూర్తాలూ అసభ్య న్యాత్యాలూ, వీళ్లు కనిపెట్టేసి పత్రికలకు అభిప్రాయాలు రాసేస్తారు. దానివల్ల ఆరునెలలు ఆడే చిత్రం ఒకొక్కసారి మువ్వైన మూడోరోజునే డేరా ఎత్తేస్తుంది. పై కారణంవల్ల ఈ రెండుతరగతులకీ సమయస్ఫూర్తి చురుకుదనం, ధైర్యసాహసాలు, సినిమాపరిశ్రమయెడల ప్రత్యేకాభిమానం కలిగి యావ్వనంలోవున్న నల్లుల్ని వదిలిపెడతారు. ఇవి ఎప్పుడు పడితే అప్పుడు కర్కశంగా పడి రక్తం పీల్చవు. సినిమాలో అవకతవకలూ, చవటవేషాలూ, పాడుగు డ్యాన్సులూ ఉండి విసుగుపుట్టించే ప్రమాదభూయిష్ట సన్నివేశాలు వచ్చినప్పుడు,

వెంటనే సమయస్ఫూర్తిగల ఈ నల్లులు ప్రతి మహారాజునీ, యువరాజునీ నాలుగు ప్రక్కలనుండీ తగులుకుని చురుకు చురుకుమని కుట్టేస్తాయి. వెంటనే వాళ్లు వెనక్కి తిరిగి వాటిని వెతుకుతారు. ఈలోగా సినిమా సాగిపోతుంది. (దీనివల్ల ఇంకో ప్రయోజనంకూడా ఉంది. కొన్ని వివాదాస్పద విషయాలు బయలుదేరుతాయి. నల్లుల మూలంగా చూపబడని సన్నివేశాలలో ఫలానా తార రైల్లోనో జైల్లోనో కూచునిపాడుతున్నప్పుడు చారల జాకెట్టు తొడుక్కున్నదని కొందరు అభిప్రాయపడతారు. కాదు సాదా నల్లరవిక. అది ఏకుపుసీను అని కొందరు వాదిస్తారు. పేచీలు వస్తాయి. పందెం వేస్తారు. దానికోసం మళ్ళీ మళ్ళీ ఆ చిత్రానికి వస్తారు - రా||)

సరే ఇంక మిగిలిందల్లా రూపాయి టిక్కెట్టు. దీనివల్ల సినిమాకి అట్టే ఆదాయం ఉండదు. కొత్తరోజుల్లో కొందరు డబ్బిచ్చి వస్తారు. ఆ తరువాత బావమరదులూ, మేనమామలూ, చైర్మన్ గారి కుటుంబం, ఇన్‌స్పెక్టరుగారి తమ్ముడూ ఇత్యాది శాల్తీలు కాంప్లిమెంటరీగా అంటే ఊరికే వచ్చేస్తారు. ఈ తరగతిలో అట్టే నల్లులు ఉండవు. "అదుగో మోసావా - ధనికుల తరగతిలో నల్లులు లేవు. ఎంత పక్షపాతం" అని ఎవరేనా వేలెత్తి వక్కాణించగలరనే ఉద్దేశంతో, ఉన్నాయంటే ఉన్నాయన్నట్టు [illegible]ంధనానికి మూడేసి కుర్చీలకి రెండేసి ముసలి నల్లుల్ని వదుల్తారు. అయితే ఒక్క మినహాయింపు. ఇందులో కాంప్లిమెంటరీ జనం కూచునే కుర్చీలు కొన్ని గుర్తుగా ఉంటాయి. వాటిలోమాత్రం నల్లులు పుష్కలంగా ఉంటాయి "ఈ హాలుకి మాత్రం ఇంక డబ్బిచ్చినా వద్దు బాబూ" అనిపించేస్తాయి కాంప్లిమెంటరీ వాళ్ళచేత.

రామారావు ఎంతో కష్టపడి పరిశోధన చేసి ఈ థీసిస్ రాశాడు. దీనికోసం చదువు ముఖ్యమైన చిల్లర విషయాలు కొస్త పక్కకి నెట్టేసినందువల్ల ఇంటర్ మీడియేట్ లాగే బియ్యే కూడా అనేక దఫాలు తప్పాడు.

అయితేనేంలే అనుకున్నాడు రామారావు. ఇంత శ్రమా ఇపుడు పనికొచ్చింది. రామారావు సలహా పురస్కరించుకొని వీర్రాజు అగ్గిపుల్ల వెలిగించి ఆ వెలుగులో తన రూపాయి టిక్కెట్టు చూపించాడు. తక్షణమే నల్లులు నాలిక్కరచుకొని 'పొరపాటయింది. క్షమించాలి' అని చెప్పి చెక్కేపోయాయి పెద్దమనుషులకి మల్లే.

వీర్రాజు ఆశ్చర్యంతో గుండెలు బాదుకున్నాడు "ఇంత తెలివి ఉంది; నువ్వు సీతని చేసుకుంటే ఇంకెంత గొప్పవాడివవుతావో" అన్నాడు.


"ఏదీకావుగానీ మావయ్య సంగతీ, సుందరంగాడి సంగతీ కొంచెం ఆలోచించు త్వరగా" అన్నాడు రామారావు. రాజు ఆలోచిస్తున్నాడు.

హఠాత్తుగా రామారావు లేచి నుంచున్నాడు. "ఒరేయ్ ఈ సినిమా ఇక చూడలేనురా. చూసినకొద్దీ సుబ్బులు జ్ఞాపకం వస్తోంది. పోదాంపద" అన్నాడు. రాజు ఘొల్లున ఏడుస్తూ లేచాడు. "అవును పాసులు అమ్మేద్దాం సగం రేటుకి" అన్నాడు బయటికి నడుస్తూ.

ఇది ఇలా ఉండగా ముందర మూడణాల తరగతిలో రామన్న భీమన్న అనే ఇద్దరు తోడుదొంగలు నల్లుల్ని వేటాడుతున్నారు.

"సిటీ అప్పం ఇలాగే ఉంటది గదేన్" అన్నాడు రామన్న.

"ఔనౌన్. నేనూ అదే సూస్తున్నా. యాపరా దీన్ని సూశాం అని. అవును గానీ సిట్టి కీయాల సీర తెత్తానన్నావ్ - ఏం చేశావ్?" అన్నాడు భీమన్న.



నృత్యభంగిమ (బేలూరు శిల్పం)
ఫొటోలు: ఎమ్. టి. చారి—నెల్లూరు.

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

"ఏందో లే ఇయ్యాళ ఒవుడిమొకం చూశానోగాని - ఒక్క జేబు, మచ్చుకు ఒక్క జేబు దొరకలే"

"పోన్లే కొత్త సైకిలు కొట్టకొచ్చాం గందా అది అమ్మేత్తే బాగానే గిడతదిలే" అని ఓదార్చాడు భీముడు

"మెల్లిగా ఊసులాడేస్ "

ఇద్దరూ నోరుమూసుకుని సినిమా చూడ సాగారు హీరోయిన్ ఏడుస్తూనే ఏదో తింటోంది "అవునుగాని అది తినేది ఏటం టావ్ భీవన్నా రొట్టా బిస్కెత్తా?" అన్నాడు రావుడు

"తెల్దేస్ పాటిగిరాపోడు బాగా పిలిం తీశే "

ఇంకో అయిదు నిమిషాలు సాగింది తెర మీద ఓ పోలీసు తెగ ఆడిపోతున్నాడు రావుడికి ఎందుకో దిగులుపట్టుకుంది కొంచెం ధియం తగిలింది "సెగు సెగేస్ - రేపు అంటర్వాలికా టీటీ కొద్దాంగాని ఇయ్యాలకి సెగు" అన్నాడు గబుక్కున

భీముడు ఇష్టంలేకపోయినా బలవంతాన లేచాడు తిట్టుకుంటూ ఇద్దరూ బయట కొచ్చేశారు సాయంత్రం బజారులోంచి కొట్టుకొచ్చిన రాలీ సైకిలు రంగు గోకేసి ఈ సినిమా కొచ్చారు ధీమాగా ఇపుడా సైకిలు తీసుకుని బయలుదేరారు - స్వగ్రామానికి అప్పుడే బయటకొచ్చిన రామారావూ వీర్రాజూ కూడా ఒక సైకిలెక్కి ట్రంకు రోడ్డుమీద బయల్దేరారు - బస్తీకి ఆరుమైళ్ల దూరాన ఉంది వాళ్ల గ్రామం

రామన్నకి వీళ్ళని చూడగానే ముచ్చటేసింది "బీవుడోయ్ చిలుక చొక్కాలూ, లిప్టువాచీలూ రోయ్" అన్నాడు కన్ను మీటుతూ భీమన్నకి సినిమా మధ్యలో లేచి వచ్చినందుకు బాగా కోపంగా ఉంది "సరేలే ఎక్కు పొలిమేర దాటగానే అటకాయిద్దాం" అన్నాడు ఉదాసీనంగా

రామారావూ వీర్రాజూ ఝామ్మని ట్రంకు రోడ్డు మీద వెళ్లిపోతున్నారు జనం ఎవరూ లేరు ఫర్లాంగు దూరం వెనకగా దొంగరాముడూ దొంగ భీముడూ వెంటపడ్డారు దొంగరాముడు ఎండ్ కో పేరెన్నికగల జేబుదొంగల కమ్ దారిదొంగల కంపెనీ భీమన్నది అందులో 'ఎండ్ కో' భాగం

భీమన్న సైకిలు తొక్కుతున్నాడు బుస్సుబుస్సుమని కోపం కక్కుతూ రామన్న ముందు బార్ మీద కూచున్నాడు

"బండి బల్ పోతందే" అన్నాడు రామన్న భాగస్వామి భీమన్న మాట్లాడ లేదు

"జాయ్ గా పోదారేస్ తొందరేటి" అన్నాడు రామన్న మళ్లీ

భీమన్న పలకలేదు ఇలా భాగస్వామికి కోపం వస్తే బిజినెస్ దెబ్బతింటుందని రామన్నకి తెలుసు కోపం ఎలాపోగొట్టాలో కూడా తెలుసు

"అవునుగానీ బీవుడూ నాకు తెల్దనుకో ఇపుడు మనం చూసిన ఎలింలో పాట గంటసాలోడి స్టోనుగాదటేస్" అన్నాడు లేని పోని ఉషారుతో భీమన్నకి పాటలంటే ఇష్టం

కోపం పోతుంది ఇపుడు పోయింది

నవ్వాకు మృదువుగా "పోపో వేస్ గంటసాలోడి స్టో నేరు ఈడి స్టో నేరు ఆడిస్టో నాడిదే ఈడిసో నీడిదే ఇదో రకం అనుకో ఇది ఇంది స్టోను" అన్నాడు

"ఏందోలే మనకి బాగా కూడా తెల్దుగా" అన్నాడు రామన్న

దానికింటేన్ బాస బాసే స్టోను స్టోనే అనుకో "

"అంతేలే అంతే - రేయ్ సైకిలాపరా తూముకాడి కొచ్చేశాం నువ్వు దిగి ఎనకాల లగెత్తురా నే ముందెళ్లి ఆళ్ల నాపుతా" అన్నాడు రామన్న

భీవన్న సైకిలుదిగి రామన్న కిచ్చాడు రామన్న జోరుగా బయల్దేరాడు

వీర్రాజూ రామారావూ పదిగజాల దూరంలో పోతూ 'కుడి ఎడమైతే' పాడుతున్నారు జమిలిగా

"ఓ యబ్బాయిగోర్లు కుసింత ఆగండి" అని కేకెట్టాడు రామన్న పనున్నట్టు

"దొంగలురోయ్!" అన్నాడు రాజు

సైకిలాపకు జోరుగా పోనియ్ "

రామారావు వెనక్కి చూశాడు "ఆపక పోతే వాడందుకో లేడనా! మనం ఇద్దరం వాడొక్కడూ! ఫరవాలేదులే అంటూ సైకిలు దిగాడు రామారావు రాజు బితుకు బితుకుమంటూ నించున్నాడు

ఎకరం ఛాతీకచాతీ, అరఫర్లాంగు ఎత్తు విగ్రహం, జానెడు బుగ్గమీసాలూ, సగటు రైతు మీసాలంత కనుబొమలూ, డబాయించే చూపులూ మొదలైనసరంజామాతో ఉన్న రామన్న సైకిలుదిగి ఎదట నించునే ప్పటికే రాజు కళ్లు మూసేసుకున్నాడు

"నేనేల ఈవేళ సినిమాకు రావలె? వస్తిబో మధ్యలో మాచవటకి లేచిపోవాలని బుద్ధిఏల పుట్టవలె? పుట్టెబో నేనేల లేచి రావలె? వచ్చితిబో యిపుడు సైకిలేల దిగవలె? వేయేల మాలదైవ మీలీలను గాములపాలు చేయనేల"అనుకున్నాడు దబగబా రామారావు ధైర్యవంతుడు హీరోలక్షణాలన్నీ ఉన్నాయి "ఏమయ్యా? ఏం? ఎందుకు పిలిచావు? ఏం? ఆం?" అన్నాడు ధైర్యంగా

ఇంతలో భీమన్న పరుగెత్తుకువచ్చి రామన్న పక్కన నించున్నాడు రామన్న విరగబడి విలాసంగా నవ్వాడు "ఏం ఏం అంతా వున్నాడు పంతులు చూడేస్ - ఏటయ్యా ఏటేటి? నీతో నాకు ఏరేప నేటి ఊసులాడ్డానికి ఎల్నాననుకున్నావా? డబ్బులు కావాలి డబ్బులూ - లిస్టువాచీలు ఇచ్చిపోండి" అన్నాడు

"సైకిలూ, చిలుకు చొక్కా ఒగ్గేసిపో మా సిట్టికి చిలుకు చొక్కా లిష్టం" అన్నాడు భీమన్న చాకు తీస్తూ

రామారావు శాంతికాముకుడు "ఇదేం పనోయ్ మీకు? ఇలా దోపిడీ అదే అదే ఇలా పరులసొమ్ము కోరడం బలవంతాన తీసుకోవడం తప్పు కాదూ మిమ్మల్నె ఇంకోళ్లిలానిలేస్తే అప్పుడు మీరు " అని యింకా నచ్చచెప్పబోయాడు

"ఏటేస్ ఏటో సదుకుతా ఉండావు అయన్నీ కుదరవ్ బేగి ఆసొక్కా అయీ ఒగ్గేసి లగెత్తు నేకపోతే ఇదుగో చూశాగా" అంటూ చాకు చూపించాడు భీమన్న

రామారావు కుటకలు మింగాడు "చూశా నమకో' అని చాకుని చూస్తూ అయితే నేం, చూసినా ఇంకొంచెం ధైర్యం మిగిలి పోయింది ఏదో చెప్పబోయాడు

వీర్రాజుకి మాత్రం భీమన్న వాటం చాకూ చూస్తే ఏమంత నచ్చలేదు రామారావు సణుగుడులు అసలు నచ్చలేదు పూర్తిగా తగ్గిపోవడం మంచింది అందుకని "రావుడూ" అని ఒక్కసారి ఉరిమినట్లు గద్దించాడు రామారావుని

హఠాత్తుగా దొంగలిద్దరూ తుళ్లిపడ్డారు దొంగరావుడు మరినీ రామారావుది చురుకైన బుద్ధి అని ఇంతకుముందే కథకుడు చదువరులకు మనవి చేసుకున్నాడు తపీమని కిటుకు కనిపెట్టేశాడు

"ఏం? ఏం? ఏం? అలా తుళ్లిపడతావేం? నీపేరెలా తెలిసిందనా? హాహ్హాహ్హా" నవ్వు బాగా రాలేదు తమాయించుకుని డబాయింపు సాగించాడు "పహారీదవటా నీపేరేకాదు నీబాబు పేరూ, నీ తాత పేరూ, నీజతగాడిపేరూ నీపేరూ మాకు కంఠతావచ్చు మా బాబాయి పోలీసుతాణా ఇన్‌స్పెక్టరు తెలుసా? నీ పుట్టుపూర్వోత్తరాలన్నీ అక్కడ పుస్తకాల్లో ఉన్నాయి హుం!—కదరా రాజా" అన్నాడు

వీర్రాజుకూడా సంగతి గ్రహించి పుంజుకున్నాడు అవునవును కాదు మరి! అవును హుం! ఏమిటో వీడిలా కొత్త వాళ్లనుకుని మనని డబాయిస్తాడూ అని ఇందాకటి నించీ చూస్తున్నా కానీ ఎంత వరకూ వేషాలేస్తాడో చూద్దాం అని ఊరు

కుంటున్నావు—మన తడాఖా తెలీదు కాబోలు" అన్నాడు

దొంగరాముడూ దొంగభీముడూ గుడ్లు మిటకరించి గబగబా ఆలోచిస్తున్నారు అసలు వీడెవడు? పైగా వీడి బాబాయెవడు? మన పేరెలా తెలిసింది? అని

వీళ్లు దొరికొచ్చారు—కాబట్టి కథ అడ్డం తిరగకుండానే వీళ్లని మంచిచేసుకోవడం ఎలాగా అని రామారావు ఆలోచించాడు ఒక్క నిముషం నిశ్శబ్దం ప్రవర్తిల్లింది

"ఆ సైకిలు ఎందుకు తెచ్చారురా? పాపం ఆయనదెంత ఇబ్బంది పడుతున్నాడో తెలుసా?" అన్నాడు రామారావు హఠాత్తుగా దొంగలు మొహామొహాలు చూసుకున్నారు రైటో అనుకుని విజృంభించాడు రామారావు "పోనీ తేస్తే తెచ్చావులే వాడుకో ఎరగాని రేపు పొద్దున్న ఓ గారికప్పకు రెండు సిలుకు చొక్కాలిస్తా మీ చిటికిషం అని నాకు తెలుసులే నాదగ్గిర సిగ్గెందుకురా అవును గాని ఓ ఉపకారం చేసి పెట్టాలిరా రావుడూ అన్నట్లు నీపేరేమిటన్నావు? ఆ? భీమన్నా? మరే భీమన్న దూ ఓ పని చెప్పాలోయ్ పదిహేబ్బులు గిట్టేగేలెండి జైలుకి పంపే పని కాదు ఏం గారం రోజులు నాతో తిరగండి చెరి పాతిక రూపాయిలిస్తా కావాలంటే రేపు బయానాగా అయిదురూపాయిలిస్తా" అన్నాడు

దొంగరాముడు అండ్ కో వారు కొంచెం అనుమానంగా చూశారు ఇదంతా పోలీసులకి పట్టిచ్చే ఎత్తేమోనని

"ఓయిరా అబ్బ మీ పూరి ముత్యాలమ్మ తోడూ నీతోడు మా బాబాయికి చెప్పను నా సొంతపనికే ఇది ఏమంటావు సరేనా? రైట్ రేపు పొద్దున్న తొమ్మిదింటికి దుర్గా హోటలుదగ్గరకి రండి చొక్కాలూ బయానాకి డబ్బూ తెచ్చిస్తాం సరేనా?" అన్నాడు రామారావు సరే అన్నాడు రామన్న తెగించి

రామారావు ఇంకొంచెం పునాది గట్టి చేశాడు "నామీద నమ్మకం ఎలా? మీరు పారిపోతే ఓపని చెయ్యండి ఆ సైకిలు నాకిచ్చి మీరు మళ్ళీ బస్తీకెళ్లి సత్రంలో పడుకోండి ప్రొద్దున్నే బస్సుకి బయలుదేరి వచ్చెయ్యండి సైకిలుకేం పరవాలేదు" అన్నాడు

దొంగలిద్దరూ తటపటాయించారు "సరే బాబయ్యా" అన్నాడు సైకిలు అప్పగించి

"రైటో రేపుగుళ్ల సంతకిరండి"

దొంగలిద్దరూ దండాలు పెట్టి మరీ వెళ్లారు

రామారావు, రాజూ చెరో సైకిలూ ఎక్కి బయలుదేరారు ఓ ఫర్లాంగుదూరం వెళ్లాక 'హమ్మయ్యా' అన్నాడు రామారావు

"ముప్పావలా కోడిపిల్లకి మూడున్నర చేసే పందిపిల్లని దిష్టితీసినట్లుంది వెధవది సిలుకు చొక్కా, జేబులోఉన్న రెండు రూపాయిలూ పారేసి పోయేదానికి ఈ కామాటం ఏమిట్రా రావుడూ" అని గొణిగాడు రాజు సైకిలూ రిస్టువాచీకూడా దొంగలికి సరదా లిస్తాయని అతనికి తట్టలేదు

రామారావు దూరదృష్టిగల రాజకీయ వేత్తలా నవ్వాడు గంభీరంగా మసక వెన్నెల్లో అది రాజుకి కనపడలేదు పోజంతా దండుగ అనుకున్నాడు రామారావు

"ఇవాళ చిత్తంవచ్చినట్టు బుకాయించామని రేపు వాళ్ళు పసికడితే ఎంత ప్రమాదం రా! దొంగలతో ఆట పాములతో చెలగాటం అన్నారు" అన్నాడు రాజు మళ్ళీ

"ఏమీకావు బోడి—మెతలాను నువ్వాను చెప్తున్న వాళ్లు రాయన హడిలి చచ్చేటట్లుగా నిజం చెప్పెయ్యమా? ఏదో అయినా చేతికిచ్చి, పైగా గాడి సైకిలు తిరిగిచ్చేసి, రెండు సిలుకు చొక్కాలుకూడా ఇస్తే వాళ్లు మన చేతిలో కుక్కలై పోరట్రా" అన్నాడు రామారావు

"ఈ సైకిలు బావుంది" అన్నాడు వీర్రాజు

"వెధవ వ్యాపాలెయ్యకు దొంగలతో ఆట పాములతో చెలగాటం వంటిదన్నారు తెలుసా?" అంటూ ఎత్తి పొడిచాడు రామారావు

"బోడిసన్నర సామెత ఎంగిలిసామెత ఇంతకీ వాళ్లతో నీకుపనేమిట్రా ఉద్యోగాలిస్తానన్నావు?"

"అదే అసలు నాకూ తెలీదు కాని సుందరంగాడి సంగతి మావయ్య ఎన్నికల సంగతీ తాడూ పేడూ తేల్చడానికి వాళ్లు పనికొస్తారులే" అన్నాడు రామారావు మళ్లీ గంభీరంగానే

* * *

చదువరి ఒకపరి ఇటురమ్ము ఈ తెరువరు రఘువురి తెరగుల పరికింతము

ఈకథకు రామారావు నాయకుడు ఇప్పటికిప్పుడు కాకపోయినా, తెల్లవారేకయినా అతడిని చూస్తే అతని వయస్సిరువది రెండేండ్లుండవచ్చని తోపక మానదు అయితే అది తప్పు అతని వయిస్సిరువది దూరేండ్లు విశాలఫాలభాగము, పొడుగైన నాసిక సన్నటి పెదవులు, చురుకైన చూపు చూస్తే ఉన్నత వంశసంజాతుడనీ అందగాడనీ చటుక్కున స్ఫురిస్తుంది ఒకవేళ స్ఫురించకపోయినా, ఎవర్నడిగినా చెప్తారు చీకట్లో కనపడవుగాని, అతని చేతికి మంచిఉంగరం రిష్టువాచీ ఉన్నాయి అవీ, వాళ్లింట్లో ఇనపెట్టెలో డబ్బూ, అతని పెట్టెలో ఉన్న సిలుకు చొక్కాలూ, సూట్లూ చూస్తే ధనవంతుడని అంతా ఒప్పుకుంటారు హొయలు, వాటం, వాలకం చూస్తే విలాసపురుషుడనిపిస్తుంది

ఈ రామారావు విలాసాలలో విద్యాభ్యాసం ఒకటి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పోషకుడు అనేకసంవత్సరాలు ఇంటర్మీడియెట్ పరీక్షలకు వెళ్ళి అనుభవం గడించాడు ఇటీవల కొన్ని సంవత్సరాలుగా బి ఏ పరీక్షకు కట్టుమట్టులన్నీ పరిశోధిస్తున్నాడు చలనచిత్ర పరిశ్రమకు మహారాజపోషకుడన్న విషయం సువిదితమే పోతే, సినిమా పత్రికలకు రామారావు రాజపోషకుడు అతను తన కాపీని ముందుగానే రిజర్వు చేసుకుంటాడు సినిమా పత్రికలకు ప్రశ్నలు పంపడం దైనందినీయ కార్యక్రమం


"ఎడిటర్జీ! ఫలానా తారా తారడూ ఏమౌతారు?" "ఫలానా చిత్రంలో ఫలానేశ్వర్రావూ ఫలానిమతి ఎడబాటుకు గురి అయినప్పుడు శ్రీమతి ఫలానీమతి ఏడుస్తూ ఓపాట పాడుతుంది ఆ సన్నివేశంలో ఆమె చారల జాకెట్టు ధరించిందని నేనూ, కాదు నల్లజాకెట్టని మా మిత్రుడూ వాదించుకుంటున్నాం మీరెవరితో ఏకీభవిస్తారు సంపాదక మహాశయా?" "నాకు ఫలానా తారిణేశ్వరితో హీరోగా నటించాలనిఉంది మీ అభిప్రాయం?" ఇత్యాది ప్రశ్నలు 'ఆయాపత్రికలలోనుండి కత్తిరించిన కూపన్ల'లో మాత్రమే ఇతను వ్రాసిపంపుతాడు అవి ప్రచురించబడే పర్యంతం ఆయాపత్రికలు కొంటూఉంటాడు ఒకొక్కసారి కాలేజీ అమ్మాయిల పేరుతో తనే ప్రశ్నలు పంపడంకద్దు

రామారావు పరేంగితజ్ఞుడు ముఖ్యంగా అమ్మాయిల ఇంగితం ఇట్టే గ్రహించగలడు వాళ్ళ మావయ్య—సూరయ్యగారి ఇంగితం ఇతనికి పదో ఎక్కం అంత బాగా కంఠతావచ్చు తరువాత, నల్లిహృదయం కూలంకషంగా అవగాహన చేసుకున్నాడు దీనిపై బ్రహ్మాండమైన పరిశోధనలు చేశాడు వాటి ఫలితాలను చిన్నగ్రంథంగా రచించాడు వాటిని చక్కని ముద్రైన ముద్దుగొలిపే బైండుపుస్తకరూపంలో ప్రచురించాలని అతని ఆశయం అందుకు డబ్బు కావాలి

"డబ్బైతే ఇంట్లో ఉంటుంది కాని అమ్మ ఇవ్వదు అమ్మకి మావయ్యమాటసుగ్రీవాజ్ఞ మావయ్య లావుగా ఉంటాడు పైగా పెద్దమనిషి అన్నిటికీ "ఎందుకూ?" అని అడుగుతాడు "నాకు తెలుసులే వెధవాయ్" అంటాడు అందుకే నాన్న పోతూ పోతూ మావయ్య మాట వినమని అమ్మకి చెప్పి ఒట్టేయించుకు పోయాడు తనని ఆకతాయని తిట్టి మరీ పోయాడు అందుకని ఇనప్పెట్టె తాళాలు అమ్మచేతులోనే ఉన్నా ఆ తాళాలకు తాళాలు మావయ్య చేతిలో

ఉంటాయి. ఇంకోటి...మావయ్య అచ్చం అసలు సిసలు మావయ్య కాదు. మావయ్య వేలు విడిచిన మావయ్య. అమ్మకి వేలువిడిచిన అన్నయ్య అన్నమాట. ఒంటరిపక్షిలా పెళ్ళిగట్రా లేకుండా ఊళ్లంట తిరుగుతూ ఉంటే నాన్నే దగ్గరకు తీసి ఆశ్రయం ఇచ్చాడు." ఈ విషయాలన్నీ రామారావు సీతారాజుకి, తన ఆప్తస్నేహితులకీ చెప్పుకుని ఇదవుతూ ఉంటాడు.

"మావయ్య మనకి పెద్ద దిక్కు రా నాయనా వాడిమాట తోసిరాజనకు దక్షిత



గలవాడు" అంటుంది రామారావు తల్లి ఎప్పుడూ

రామారావుకి మావయ్యదక్షత ఏమిటో బోధపడలేదు అదంటాడు ఇదంటాడు విదంటాడు పదంటాడు అమ్మని బెల్లించి డబ్బు ఒడేసుకు చెక్కేపోతాడు బస్తీకి పేకాడతాడు డబ్బులపేటి పైగా నల్లమందొకటి అమ్మకి చెప్పితే నమ్మదు "పోనీలే పెద్దముండా వాడు బతికినన్నాళ్లా బతకడు వాడేడుపు వాడు చూసుకుంటాడులే గాని నువు నీతులు చదవకు తప్పు" అని కోప్పడుతుంది అమ్మ ఈలోగా నా ఏడుపు నన్నేడవనీయడే అని విసుక్కుంటాడు రామారావు

ఇంకొక్క ముక్క రామారావుకి పెళ్ళి కాలేదు సుబ్బలక్ష్మి అనే పిల్లను చేసుకోవాలని ఉబలాటం ఇంక వీర్రాజు అంటే రాజా ఈ రాజా రామారావుకి నేస్తం ఇతనూ విద్యాసంస్థలని, కళని పోషిస్తాడు కొంచెం ఆస్తి, ఓ మాదిరీ అందం, బోలెడు తెలివి తేటలూ ఓ అమ్మా, ఓ ముసలిబామ్మా ఉన్నారు.

దొంగరాముడి బారినుండి తప్పించుకున్న హీరో రామారావూ, సైడు హీరో వీర్రాజూ ఇళ్ళకెళ్ళి పడుకున్నారు పొద్దునే హెచ్ రామారావే ఎస్ హెచ్ వీర్రాజుని పరిచయం చేస్తాడు

* * *

తెల్లవారిందనే దురభిప్రాయంతో కోడి కూసింది కాకులు మేలుకున్నాయి ఈగలు డ్యూటీకి బయలుదేరాయి దోమలు విశ్రాంతికి ఉపక్రమించాయి దాలిగుంటల్లో పిల్లులు బద్ధకంగా లేచి ఒళ్లువిరుచుకుని బయటకు నడిచాయి ఆవులు అంబా అన్నాయి పువ్వులు వికసించాయి నవ్వడం అలవాటైన పిల్లలు చక్కగా నవ్వారు ఉత్తి పుణ్యానికి ఏడవడం వృత్తిగా కల పిల్లలు చక్కగా ఏడుపు మొదలెట్టారు కొద్దో గొప్పో పాడిగల ఇళ్లలో అమ్మమ్మలు, బామ్మలూ భూపాలరాగచ్ఛాయలో "అమ్మా గుమ్మడేడే' అని పాడుతూ మజ్జిగ చిలుకుతున్నారు. ముద్దబంతిపూలవలె బొద్దుగా పచ్చగా ఉన్న అమ్మాయిలు పంచకల్యాణి గుర్రాలకు మల్లె శోభిస్తూ, కళ్ళు నులుపుకుని కాటిక మరింత అందంగా పులుముకుంటూ, ముంగురులు సవరించుకుంటూ, విడిపోయిన జడలల్లుకుంటూ, అమ్మలచేతా బామ్మలచేతా సున్నితంగా చివాట్లు తింటూ ఇళ్ళు కలకలలాడేలా తిరుగుతున్నారు కొందరు గుమ్మాలలో పేడనీళ్ళుచల్లి, సంక్రాంతి ముగ్గులుతీర్చి దిద్దుతూ, ముగ్గులంత అందంగా సజీవంగా నవ్వుతున్నారు పదేళ్ళపిల్లలు గొబ్బి తట్టుతున్నా రాడీ తమ్ముళ్లూ, రాలుగాయి కుర్రాళ్లూ లేచి గోటీ బిళ్లలూ, బొంగరాలూ, పిడకలదండలు ఖులాసాగా ఉన్నారో లేదో చూసుకుని, చద్దన్నాలకి సిద్ధం అవుతున్నారు బస్తీ వెళ్లొచ్చిన యువకులు, గడ్డాలు పెరిగినా మాసినా సరేనని రేజరుసెట్టు అద్దం సిద్ధం చేసుకుంటున్నారు చివాట్లు తింటూనే సాతాని జియ్యరు ఒక ట్రిప్పు పూర్తి చేసుకున్నాడు కాలవరేవుదారి అంతా నీటి కడవలు నెత్తినపెట్టుకుని నడచే అప్పలమ్మలతో, బిందెలు చంకనెట్టుకు పోయే బామ్మలతో చూడముచ్చటగా ఉంది బస్తీకి కూరల కావిళ్లూ చాలా పెందరాళే వెళ్లాయి ఆలస్యంగా లేచినవాళ్ళు హడావుడిగా పోతున్నారు ఈశ్వరయ్య హోటలునించి, ఎండుతామరాకుల వేడి వేడి ఇడ్లీలపొట్లాలని ఆఘ్రాణించి ఆనందిస్తూ కొందరు కుర్రవాళ్ళు తిరుగుతున్నారు ఈహడావుడంతా చూసి నిజంగానే తెల్లవారిందనుకుని సూర్యుడు ఉదయించాడు మొత్తంమీద లోకంఅంతా మేలుకుని బిలబిల తిరుగ సాగింది

రామారావుకి మాత్రం ఇంకా తెల్లారినట్టు నమ్మకం కుదరలేదు వాళ్ల మావయ్య బోలెడుసార్లు రామారావుని తిట్టి, గావుకేకలు పెట్టి కండువా వేసుకుని ఊరెగబోయాడు రాత్రి సినిమాలో హీరోయిన్ ఇమ్మా, సుబ్బలక్ష్మి అటూ ఉండగా పండువెన్నెలలో విహరిస్తున్నట్టు కలగంటున్న రామారావుకి లేవడానికి బుద్ధి పుట్టలేదు వెర్రిలోకం మోసపోతోంది అనుకున్నాడు మగతనిద్రలో సూరమ్మగారు వచ్చి తట్టి లేపింది గోడగడియారం తొమ్మిది వేసింది ఠఫీమని లేచి కూర్చున్నాడు రామారావు సీమగడియారాలు అబద్ధం చెప్పవు

వేపపుల్లా చెంబూనీళ్లు పట్టుకుని వీధరుగు మీద మకాం వేసుకుని దంతధావనకి ఉపక్రమించాడు రామారావు సంక్రాంతి ముగ్గులతో వీధిలోని ప్రతి ఇంటివాకిలీ వెలిగిపోతోంది "బాగున్నాయి ముగ్గులు' అనుకున్నాడు రామారావు బద్ధకంగా

వీర్రాజు వచ్చి రివ్వున వాలాడు అరుగు పక్కన "సిగ్గులేకపోతే సరి తొమ్మిదింటికి లేచి పైగా వీధరుగుమీద దుకాణం పెట్టాడు తెములు తెములు దొంగరావుడు వెతుకుతూ ఉంటాడు దుళ్లదగ్గర అనుమానం తగిలితే తరిమి తరిమి తంతాడు" అన్నాడు 'రాజా వెడలె రవితేజము లలరగ' అనతగినంత ఊపులో జోరుగా వచ్చాడు వీర్రాజు సిలుకుచొక్కా వేసుకున్నాడు సిలుకు పైజామా కూడా తొడిగాడు సున్నగా క్రాపుదువ్వాడు రాత్రి దొంగరాముణ్ణి దబాయించి తెచ్చిన రాలీ సైకిల్ మీద కూర్చుని విలాసంగా ఓకాలు రామారావు కూర్చున్న అరుగుమీద ఆనించి హొయలు ఒలకపోశాడు రామారావు బద్ధకంగా తలెత్తాడు ఎగాదిగా చూశాడు వీర్రాజుని

"మెడలో ఒంటిపేట బంగారపు గొలుసు ఒక్కటే తక్కువ దసరా బుల్లోడిమల్లె, తోటపెళ్ళికొడుకల్లె ఉన్నావు" అన్నాడు

"చాల్లేవోయ్ పణుకుడుమాని తెములు"

"అయిపోంది తొందరపడకురా స్నానసంగీనం చెయ్యనులే వచ్చాక చూసుకుందాం" అన్నాడు రామారావు

"ఏం గిరాకీ! స్నానం వాయిదా వేస్తున్నావు మీ పెద్దదిక్కు మీ మగదక్షత ఊళ్లో లేడా"

"లేకేం నిక్షేపంలా ఉన్నాడు అమోఘంగా బోలెడున్నాడు ఆ మాటకొస్తే మా పెద్దదిక్కు ఉన్నంతగా ఇంకెవరూ లేరు ఇప్పటిదాకా కథాకళీ ఆడి ఇప్పుడే ఊరేగాడు కండువా వేసుకు దండోరా వెయ్యడానికి"

"ఎందోరా ఏవిట్రోయ్ పంతులు!" అన్నాడు వీర్రాజు ఉషారుగా

"ఏమిటికాదు రోయ్ అను సేను వాజమ్మననీ చవటననీ, స్నానం చెయ్యననీ దండోరా వేయించి, అందరిచేత సుబ్బలక్ష్మి నాన్నకి చెప్పించాలని"

"ఊ చెప్పించి?"

"సుబ్బుల్ని బంగారయ్య దూరపుచుట్టం సుందరంగాడికి ఇప్పించాలని ఆపైన కరణంగారి కూతురు సీతని నా నెత్తికి కట్టాలని"

"భేషుగ్గా ఉంది మన కొక్కవలసిందదేగా పోయి మీ మావయ్యకాళ్ళమీద పడు "హా పెద్దదిక్కా! మా యింటి మొంగదక్షతా నిన్ను అపార్థం చేసుకున్నానుస్మీ" అను అన్నాడు వీర్రాజు

రామారావు దంతధావనం పూర్తిచేసి లేచి నుంచున్నాడు అరుగుమీద.

"సరేలే అరుగుమీద కూర్చుని ఏడుస్తూ ఉండు బట్టలు మార్చుకుని, అమ్మదగ్గర డబ్బులు సంపాదించుకు అరగంటలో వస్తా చాలా మాట్లాడాలి రాత్రి మా పెద్దదిక్కు అమ్మకి నా పెళ్ళి గురించి బోలెడు హితోపదేశం చేశాడులే" అంటూ లోపలికి వెళ్లాడు రామారావు

* * *

ధనియాలకాఫీ గడగడతాగేసి 'అమ్మా పదిరూపాయిలే' అన్నాడు రామారావు 'అమ్మా కానీయే' అన్నంత ముద్దుటగా, గారాబుగా

"ఎందుకునాన్నా పదిరూపాయలు! నౌకర్లకి చాకర్లకి జీతాలివ్వాలా! చుట్టలు కాల్చడానికా?" అంది సూరమ్మగారు

"కాదులే అమ్మా రాజమండ్రి వెళ్లాలి ఉద్యోగం దొరికేటట్టుందిలే" అన్నాడు రామారావు

"చాల్లే నువ్వేం ఉద్యోగాలు అఘోరించక్కరలేదు అయినా డబ్బూ గిబ్బూ

## కొత్త సీరియల్

# "దావాగ్ని"

## రచయిత : జి. సి. రామకృష్ణ

కొత్త పరిస్థితులను సమన్వయించుకోలేక, రాజకీయాలవల్ల లభించిన నూత్న చైతన్యాన్ని సక్రమమైన మార్గంలో వినియోగించుకోలేక, గాంధి మహాత్ముడు బోధించిన కనీస మానవ ధర్మాలను కార్య రూపంలో సాధించడానికై సతమతమౌతున్న పల్లె ప్రాంతాల నేటి ప్రజల జీవనానికి ప్రతిబింబం ఈ నవల 31-8-1955 తేదీ మొదలు ఆంధ్రవారపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడనున్న ఈ చిన్న నవలను ఆంధ్ర పాఠకలోకం ఆదరిస్తుందని మా విశ్వాసం.

—సంపాదకుడు

## ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

నన్నడక్కు మావయ్య రానీ చూద్దాం అన్నట్టు మర్చిపోయా అలా కూచో ఏవిటలా ఆడిపోతున్నావు? చూడూ మావయ్య కరణంగారితో మాట్లాడాడట ఈ వేసంకల్లో వాళ్ళసీతమ్మనిచ్చి "

"నేను బియే అయేదాకా పెళ్ళిమాట ఎత్తకమ్మా"

"బియే అయితే అవుదుగానిలే ఇప్పుడు మాట చెప్పడానికేవిట్రా"

రామారావు చురుకైన బుర్ర చకచక పనిచేసింది "సరే నేనడిగిన పది హేను రూపాయలూ ఇప్పుడిస్తే కరణంగారి సంబంధం సంగతి ఆలోచించి రేపు చెబుతా"

"ఇపుడేకదురా పదిరూపాయలన్నావు!"

"సమయానుకూలముగా రేట్లు హెచ్చించ వలెను పరా రూల్సు మామా తే" అన్నాడు రామారావు

"తగలెయ్యి నాయనా తగలెయ్యి నీ ఇష్టంచ్చినట్టు తగలెయ్యి చెబ్బు అమా రాజు దబ్బిచెడి ఇచ్చింపంతా ఇరా, నిర్వాకం చెయ్యి పట్టకెళ్ళు మీ మావయ్య వచ్చాక—"

"అయితే నాకసలుడబ్బే అక్కర్లేదమ్మ ప్రతీదీ మావయ్యతో చెప్పాలేవిటి? నా కక్కర్లేదు పాలికేళ్ళొచ్చినా ఇంకా పరీక్ష నే" అంటూ గునిశాడు

"నువ్వు పాలికేళ్ళొచ్చిన కుర్రాడిలాగే నడుచుకుంటున్నావా అంటూ నీకా మాత్రం జ్ఞానముంటే మావయ్య పెద్దరికం ఎందుకుచేస్తాడు నీమీద కాపోయినా వాడేం పరాయివాడుట్రా మనకిమాత్రం వాడికన్న కావలసిన వాళ్ళెవరున్నారు" అంది సూరమ్మగారు

"అంతక్కర్లేని వాళ్ళింకోళ్ళు లేరు నీకేం తెలుసమ్మా ఇంట్లో నాలుగ్గోడల మధ్యా కూచుంటావు మీ వేలువిడిచిన అన్నయ్య, మన ఇంటిపెద్దదిక్కూ అయిన సూరయ్యగారి పేరు రాజమండ్రినుంచి తెనాలి ప్రాపదాకా మోగిపోతోంది—సాటిలేని మేటి కంకాపరాసు ఆటగాడని"

"ఛఫ్ పెద్దంతరం చిన్నంతరం లేకుండా నోటికొచ్చినట్లా ఏవిట్రా ఆ పేలుడు? మిడిసిపడిపోతున్నావు వాసంటే వాడి వాడంటే ఎందుకలాగంయ్ మంటావు ఏం చేసు పిల్లాడా?"

"పిసినారి మామను. నాకు తైలము తోంది అయితే నేను నీకని పెళ్ళాడటం లేదు అంతేగా"

సూరమ్మగారు ఫక్కున నవ్వింది "పొట్ట నిండా పుటక బుద్ధులున్నాయి పొట్టి వాడివి కాకపోయినా. ఇంనపట్టికెళ్ళు. పెందరాళే కొంపచేరుకో" అంటూ పది హేను రూపాయలు చేతిలో పెట్టిందామె

"ఇదేమిటమ్మా! ఇరవై ఇస్తానని పది హేను చేతులో పెట్టావు? నేను అడిగింది పాతికా నువ్వు ఇస్తానన్నది ఇరవై తీరా చేతికిచ్చింది పది హేనూనా! బావుంది పందపాండవు లెందరంటే మంచపుకోళ్ళలా ముగ్గురంటూ రెండువేళ్ళు చూపించాడట వెనకటికెవడో" అంటూ తూనీగలా ఎగిరి పోయాడు రామారావు

"హారా! ఎంత నేర్చుక పోయావురా మామా!" అంటూను గుర్రుమీద వేలేసు కుని విస్తుపోయింది యమ్మగారు

"మరే అన్నం ముక్కుప్పుడూ వాళ్ళ తండ్రి తీరే పోలిక లెక్కడికి పోతాయి వదినా అన్నగారంత చకుడే వీడూను. బాను గాని వదినా మీ తమ్ముడో డబ్బాను కాక పాడితంటే ఇస్తుమా మరునిగారు" అంది పెరటిపక్కుంగో నిం మన్న పాకుగింటి బామ్మగారు

(ఇంకా వుంది)



# ఇద్దరమ్మాయిలూ — ముగ్గురబ్బాయిలూ

రామారావు, వీర్రాజూ, చెరో సైకిలూ ఎక్కి హుషారుగా బయలుదేరారు, గుళ్ళ సంతదగ్గర దొంగరాముణ్ణి కలుసుకోడానికి.

రామారావు పట్టపగ్గాలు లేకుండా ఉన్నాడు. "రాజా! ఈసరయ్య దుకాణానికి పదరా ముందర. పెసరట్లు లగాయించి, మా సుబ్బుల్ని చూసి మరీ వెళ్దాం దుళ్లిసంతకి. అయిన ఆలస్యం ఎలాగా అయింది" అన్నాడు.

ఈసరయ్య హోటేలులో వేడి వేడి ఇడ్డెన్లూ, చెరో పెసరట్టూ ఆరగించి కర్తవ్యం ఆలోచించారు. ఈసరయ్య ఇచ్చే ఇండియా కాఫీ ఏడుస్తూ తాగారు. కిళ్ళీబిగించి సిగరెట్టు ముట్టించి శివాలయం వీధంట బయల్దేరారు.

సుబ్బలక్ష్మి ఇల్లు ఆ వీధిలోనే వుంది.

"అదుగోరా సుందరంగాడు. దొంగ వెధవ" అన్నాడు రామారావు.

అరుగుమీద సుబ్బులు తండ్రితో సుందరం మాట్లాడేస్తున్నాడు— తలా చేతులూ ఊపూః తిప్పుకుంటూ. ఆయన ఎంతో ఆదరంతో సుందరం మాటలు విని తలవూపుతున్నాడు.

"వీడా నీపాలిటి విలన్?" అన్నాడు రాజా సాలోచనగా. రామారావు మాట్లాడలేదు. ఎదురుగా కాలవనుంచి మంచినీళ్ల బిందె దంక నేసుకుని, ఎడంచేత్తో ఎనిమిదేళ్ళపిల్ల చెయ్యిపట్టుకుని కబుర్లు చెబుతూ వయ్యారంగా వస్తోంది సుబ్బులు. పమిట పరికిణీకుచ్చెళ్లు పనిమంతురాలైన ఇల్లాలి చీరెకుమల్లె ఒకపక్కకి ఎత్తి కట్టింది. పసుపు పచ్చగా ఉన్న ఆమె కోలముఖంలో సన్నటి, కళ్ళవలుపు, కొంచెం చెదిరిన కాటుకవల్ల కొట్టొచ్చినట్లు కనబడింది. పక్కన నడుస్తున్న చిన్నపిల్ల మూలంగా, ఆమెవిగ్రహం నిండుతనం ప్రస్ఫుటంగా కనబడింది. ఒంటిరాయి ముక్కుపుడకవల్ల పొడుగైన నాసిక మెరసిపోతోంది. ఎర్రటి మెత్తటిపాదాలు, వాటిని చుట్టుకుని ఉన్న సన్నని వెండి పట్టాలు, వాటికి మూడంగుళాలపైగా అడవిగుర్రం మెడమీద జూలులాగ ఎగిరెగిరి పడుతున్న తెల్లపరికిణీ తాలూకు నల్లంచు చూస్తే రామారావుకి దేవతలూ వాళ్లూ జ్ఞాపకం వచ్చారు. శ్రావణలక్ష్మి ఆకారం కొద్దిగా స్ఫురించింది. పక్కనున్న పిల్లతో ఏవో మాట్లాడుతూ మందహాసం చేస్తున్న సుబ్బలక్ష్మి పది అడుగులదూరంలోకి రాగానే దేవుడు బొమ్మల్లో తలకాయచుట్టూ ఉండే పచ్చటిచక్రం వుంటుందేమోనని వెతకబుద్ధేసింది రామారావుకి. అమ్మాయిల్ని చూసీ చూడగానే నవ్వేసి ఈలవేసే రామారావుకి ఈసుబ్బులు ఎదటపడగానే అలాటి వెకిలి ఆలోచనలు ఆమడదూరానికి పోతాయి. కళ్లు, ఎడంవేపు గుండెకాయమినహా మిగతాశరీరం యావత్తూ మరణిస్తుంది. మెదడు గడ్డకట్టుకుపోతుంది.

అందుకనే సుబ్బులు నాన్నా సుందర్రావూ అరుగుమీద వున్నా లెక్కచెయ్యకుండా, ఆయింటి ఎదట నడిరోడ్డు మీద నిలబడి పోయాడు రామారావు. సుబ్బులు తలఎత్తి చూసింది. నవ్వింది. క్షణంలో సగం సేపులో రామారావునిండా దీపాలు వెలిగిపోయాయి. సుబ్బులు నీళ్లబిందెతో సహా ఇంట్లోకి వెళ్లిపోయింది.

"నిన్నేనోయ్ రామం! ఎక్కడికి బయల్దేరావ్?" అని మూడోసారి అడిగాడు సుబ్బులు తండ్రి జగన్నాథంగారు.

"ఆయ - అయ్..." అన్నాడు రామారావు.

"ఆ యేమిటోయ్. ఆ యా ఓయాను. మీ మావయ్య ఏం చేస్తున్నాడు?"

రామారావు అప్పటికి బాగా తేరుకున్నాడు. "మావయ్యాండి....ఉన్నాడు.. ఉన్నాడండి - షికారెళ్లాడు......అదే... ఆకరణం గారింటికి—వస్తానండి- గుళ్లిదాకా వెళ్లాలి" అంటూ సైకిలెక్కాడు రామారావు.

★ ముళ్లపూడి వెంకటరమణ ★



సుబ్బులు తండ్రితో సుందరం మాట్లాడేస్తున్నాడు—తలా చేతులూ ఊహుఁ తిప్పుకుంటూ.
ఆయన ఎంతో ఆదరంతో సుందరం మాటలు విని తలఊపుతున్నాడు.

జగన్నాథంగారు మళ్ళీ సుందరంతో మాటలకు దిగారు.

వీరుదాటాక రామారావన్నాడు "అబ్బీ! వాడేరా, సుందరం. వాడికే ఈ సంబంధం చెయ్యాలని మావయ్య ప్రయత్నం"

"వాడికేం. విశ్వేశ్వరంలా ఉన్నాడు. దీపంవంటి కుర్రాడు."

"నేను కాదన్నానురా! ఘనంగా ఉన్నాడు. చదువుంది. డబ్బు అట్టేలేదు. బుద్ధిమంతుడు. పైగా పాటలు రాస్తాడు. ఇంచుమించు నాఅంత అందంగా వుంటాడు. ఎటొచ్చేలోటు ఒక్కటే - పూర్తిగా నాఅంత అందంగా ఉండకపోవడం."

"అందుకనే నువ్వు సీతని పెళ్లాడు"

"సరేయ్! సైకిలు దిగరా"

"ఏం? కొడతావా?"

"దిగు చెప్తా - అదక్కడ పడేసి ఇలా కూర్చో—"

దోవ పక్కన మామిడిచెట్టు నీడని కూచుని ఇద్దరూ సిగరెట్లు ముట్టించారు.

"రాజా! ఇంక వేళాకోళం ఆడకురా - నాకు ఏడుపొస్తోంది" అన్నాడు రామారావు.

"ఏడవడం మాత్రం వద్దు. సంగతి చెప్పి మరీ ఏడు"

"సుబ్బుల్ని నేను సీరియస్‌గా ప్రేమించానురా. నిజంగా పెళ్లి చేసుకుంటా"

"నీ తలకాయి. నీకు లవ్వేమిట్రా నా బొంద. ఊరికో లవ్వు, వీధికో లవ్వు, రోజుకో లవ్వూనూ"

"రాజా. హాస్యం కాదురా. నీ మీద ఒట్టు ఈ సిగరెట్టుమీద ఒట్టు. ఈ సారి సెలవలకొచ్చాక సుబ్బుల్ని చూశాక గట్టిగా తెలిసొచ్చింది...ఇంత చిత్రమైన తియ్యటి బాధ ఎప్పుడూ లేదురా—ఇదే ప్రేమనుకుంటా!"

"రావుడూ! నాకు తెలుసురా—సుబ్బులిక్కూడా నువ్వంటే ఇష్టమే. కానీ—వీలుపాలూ కూడా కొంచెం ఆలోచించు. నీస్థితికీ, నీహోదాకూ తగినదాన్ని మీ మావ కుదిర్చాడు. పెద్ద వాళ్లు మాటలిచ్చుకున్నారు. సుందరాన్ని కూడా సుబ్బులికి స్థిరపరచారట. నేను వాణ్ణెపుడూ చూళ్లేదనుకో..."

"నేనుమాత్రం చూసేడిశానురా. వాల్తేరులో అపుడపుడు లాంగ్‌పాటులో చూసీ వాణ్ణి. పూర్తిగా ఇంత క్లోజప్‌లో చూడ్డం ఈ వూళ్లోనే. మావయ్యతో పోటీ చేస్తున్నాడే— బంగారయ్యగారు - ఆయనకి ఎక్కడో అమడదూరపు చుట్టంట తల్లి లేదు. మొన్న నేతండ్రి పోయాట్ట. అందుకని చదువు మానేశాడు. ఆస్తికూడా ఏమంతలేదు. ఆ మాటకొస్తే ఏం లేదు. బంగారయ్యగారు ఎన్నికలకోసం అని వాణ్ణి లాక్కొచ్చాడు. పనిలో పని, పెళ్లికి ఏర్పాటు చేస్తున్నాడు ఆయనకి కొడుకూ గిడుకూ లేరుగా."

"బాగుంది" అన్నాడు వీర్రాజునిట్టూర్చి.

"ఏం బాగుంది? నీ తలకాయా నా తలకాయానూ"

"కథ ఇంతవరకొచ్చాక ఇంక ఎవరేం చెయ్యగల్రా—బాగుందనక"

"నోరు మూసుకోగలరు. నన్ను హేళన చెయ్యడం మానగలరు. స్నేహితులయితే సాయం చెయ్యగలరు."

"సరేలేరా. నోరుమూసుకుంటా. నువ్వు మాత్రం ఏం చేస్తావు చెప్పు"


"ఎలాగేనా కరణం గారికూతుర్ని తప్పించుకుని సుబ్బుల్ని చేసుకోవడమే, నా కిష్టం—సుబ్బులిష్టం. మాఅమ్మను ఒప్పించగలను. చిక్కంతా ఇంటి మొగదతుతగాదే"

"అదే ఎలాగంట! అయినా మీ మావకి ఇంత పట్టుదలెందుకురా!"

"అదే తెలీదురా. ఆరా తీద్దాంలే. ఇం కోటిరోయ్. కరణంగారి కూతుర్ని నాకు కట్టడం కోసం ఎంత తిప్పలు పడుతున్నా

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

జో, సుబ్బిన్ని సుందరాన్ని తప్పించడానికి ఎక్కడా అంత తిప్పలు పడుతున్నాడురా. దానికోసం జగన్నాథం గార్ని మాలీసు చేస్తున్నాడు. సుందరం - ఇంతవాడు అంతవాడంటున్నాడు. కరణంగారిచేత బంగారంగయ్యకి చెప్పిస్తున్నాడు. ఏమిటోమరి."





అందరు కెమిస్టుల వద్దను లభించును

ఏ.టెహా లిమిటెడ్, షాన్ లిచ్టెన్‌స్టెయిన్, స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెరిటరీ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము, యిండియాలో

ఇన్‌ఫా లిమిటెడ్, పోష్టు ఆఫీసు పెట్టె నెం. 1041, బొంబాయి-1

వారిచే తయారయినది.


"ఈ రామాయణంలో దొంగరాముడి పిడకల వేటేమిట్రా—వీళ్ళకి ఉద్యోగం ఇస్తానంటావ్— ఈగోలేమిట్రా—" అన్నాడు వీర్రాజు లేస్తూ.

ఇద్దరూ సైకిళ్ళెక్కారు.

"నేను కలగన్నా నేమిటి దొంగలసంగతి. నిన్నరాత్రి తప్పించుకోడానికి ఏదో ఎత్తు వేశాను.—దరిమిలాను ఓ ఊహతట్టింది. వీళ్ళని మన పనిలో ఎక్కడో వాడుకో వచ్చని..."

"అందాకా పోషిస్తావా?"

"పోషణేముంది? ఇప్పుడు వాళ్ళ సైకిలు వాళ్ళకిచ్చేస్తాం. ఆపైన చెరో ఐదూ బయానా ఇస్తాం ఎల్లుండి కనబడమందాం. ఎన్నికలు ఆదివారం నాడే గా?"

—అరుగో రామన్నా భీమన్నా "ఔను—ఏమోయ్. కులాసా వా? ఆలస్యం అయింది ఏమనుకోకండి" అన్నాడు క్షమాపణ చెపుతున్నట్టు.

* * * *

చదువరీ—ఈ కథకు రంగస్థలం ఒక చిన్నగ్రామం. జనాభా పిల్లామేకా కలిసి ఏడువందలు పైచిలుకు. మేకల్ని తీసేస్తే దాదాపు ఏడొందలు. ఇందులో పిల్లలు రెండొందల పాతిక. పెద్దలు నాలుగువందల అరవైఅయిదుమంది. మిగతా పది మందిలో కథాకాలం నాటికి పెళ్ళీడు ఆడపిల్లలు ఇద్దరు. పెళ్లీడు హీరో అతని చెలికాడూ కాక మిగతా ఆరుగురూ పెద్దమనుషులు. వీళ్లు కాక కొత్తగా కాపరంవచ్చిన కుర్రవాడు సుందరంతో కలిసి మొత్తం జనాభా 701. అయినా శ్రీ ప్రభుత్వంవారు ఈ గ్రామస్థులు ఎన్ని మహాజర్లు పెట్టుకున్నా పంచాయితీ ఏర్పాటు చేయించలేదు. శ్రీ ప్రభుత్వంవారు, త్వరలోనే ఏర్పాటు చేయిస్తామన్నారు—పంచాయితీయేకాదు-శాసనసభ—ఆ మాటకొస్తే పార్లమెంటు, ఇంకా చెప్పాలంటే ఐక్యరాజ్యసమితికూడా ఇక్కడే స్థాపించవచ్చు. ఆ గ్రామంలో పార్టీలూ, కక్షలూ పుష్కలంగా ఉన్నాయి. అపుడపుడు ఒకటీ అరాతలలు బద్దలుకొట్టుకోనడంకద్దు. నాగరికత లేదనకుండా ఈసరయ్య ఊరిచివర కాఫీ హోటేలు పెట్టాడు. ఊరిమధ్యలోనే పెట్టునుగాని మునసబుగారిల్లు దగ్గిరవున్నందువల్ల కూడదు పొమ్మన్నాడు. కరణంగారే పట్టుబట్టి ఊరి-చివరేనా పెట్టవయ్యా అని ప్రోత్సహించి ఈసరయ్య ప్రశంసలకు పాత్రుడయ్యాడు.

ఒక ఏకోపాధ్యాయ పాఠశాలఅంటే—పంతులుబడి ఉంది. లేహాలూ, చూర్ణాలూ ఇచ్చే దేవరగారు కాకుండా, పోస్టుద్వారా ఉమాపతీ నేర్చుకున్న వైద్యుడు పోటీ వున్నాడు. మూడురోజులకొకసారి టపా వస్తుంది. కొలవరేవుకి నెలకోసారి ఉప్పు దోనె వస్తుంది. రావినాయుడి గుర్రబ్బండి

రోజూ పట్నం వెళ్లొస్తూంటుంది. ఊళ్ళో ఐదుసైకిళ్లున్నాయి. శివాలయం వుంది. పూజారిగారికో పార్టీవుంది. మాటా మాటా వచ్చి జనం రెండుపార్టీలయితే బలాబలాలు తేల్చేది పూజారిగారే.

ఇటీవలగా ఊరు రాజకీయాలతో కుతకుతలాడడానికి ఒక అపూర్వసంఘటన జరిగింది. రామనాథంగారని, ఒక వయోవృద్ధు ఉండేవాడు. ఆయన రామభక్తుడు. రెండెకరాల పొలం వినా చుట్టపక్కాలెవరూ లేరు. కృష్ణారామాఅని కాలక్షేపంచేస్తూ, అప్పుడప్పుడు తీర్థయాత్రలకి వెళ్లొస్తూఉండేవాడు. ఒకసారి తిరుపతి వెళ్లొచ్చాడు. మర్నాడు కరణం మునసబులతో మాటామంతీఆడాడు. వారంరోజుల నాటికి ఉన్న రెండెకరాలూ పూరికొంపా అయినకాడికి తెగనమ్మేశాడు. మాగాణీ కాబట్టి నాలుగువేల పై చిలుకు పలికింది. అవటా ఓనాడు రచ్చబండదగ్గర పెద్దలు నలుగురినీ సమావేశపరచి తాను సన్యాసం పుచ్చుకుంటున్నట్టు చెప్పాడు. అంతా ముక్కుమీద వేలేసుకుని ఔరా! అన్నారు.

మీ రిప్పుడు పడుతున్న సంసార తాపత్రయం ఏముందండీ ఇది సన్యాసంకాదా! పెద్దలు మా మధ్యనే కాలం వెళ్లబుచ్చెయ్యండి అవటాఅని బ్రతిమాలారు. రామనాథంగారు మందహాసంచేసి తల అడ్డంగా తాటిస్తూ ససేమిరా అన్నారు.

"ఊళ్ళో నా పేర ఒక రామాలయం కట్టించండి అందుకయే డబ్బు ఇదిగో" అంటూ నాలుగువేలు పెద్దలసమక్షాన మునసబు కరణాలకి ఒప్పగించి ఆ పైచిలుకు చేత్తో పుచ్చుకుని రామేశ్వరం వెళ్లిపోయాడు పోతూపోతూ ఒక్కపని చేశాడు. రామాలయం కట్టించడానికి కార్యకర్తలుగా మున్సబు కరణాలతోపాటు, మరొక పెద్దమనిషినికూడా నియోగించాలనీ ఆ మూడో ఆయన చేతిమీదుగా ఆ సత్కార్యం చెయ్యాలనీ చెప్పి మరీ వెళ్లాడు.

అదే పేచీలకి నాందిఅయింది. ఆ మూడో పెద్దమనిషి ఎవరో తేలలేదు. కత్తులదాకా వెళ్లి ఎంతకీ తేలలేదు. దాదాపు అర్నెల్లయిపోయింది. చివరకి—ఏదిశాశ్వతం—ఎన్నికలు జరుపుదామన్నారు. సైఁ అంటే సైఁ అన్నారు. తలలూ తలలూ పట్టుకుని తలకిందులైన మీదట ఊళ్లోజనం అలవాటు ప్రకారం ముందర రెండుపార్టీలయిపోయి బంగారయ్య అనే ఒక పెద్దమనిషికీ సూరయ్య అనే ఇంకో పెద్దమనిషికీ. మీసాలు దువ్వి ముందరకి నెట్టారు. వీరో వారో నెగ్గాలి. బంగారయ్యకి నోరు మంచితనం వల్ల ఊరు మంచిదైంది. ఆయనకి మునసబుగారి అభిమానంఉంది. ప్రతిష్టకోసం పాకులాడే మనిషి. ఇక సూరయ్యగారు. ఈయనే రామారావు మావయ్య. ఆస్తికల కుర్రవాడి వేలువిడిచిన మేనమామ అవడం సూరయ్య అర్హత. అదే కరణంగారు అతనికి మద్దతు ఇవ్వడానికి కారణంకూడా. ఇందులో బోలెడు రాజకీయాలున్నాయి. ఎన్నో సమస్యలు ఇమిడి ఉన్నాయి.

ఎన్నికలు మూడురోజులున్నాయనగా ప్రచారం విజృంభించింది.

సూరయ్యగారు బస్తీనుండి నికార్సయిన, రాటుదేరిన రాజకీయవాదుల్ని పిలిపించడానికి సన్నాహాలు చేస్తున్నాడు. డబ్బు కావాలి. ఓరోజుపొద్దున్నే వంటింట్లోచేరి సూరమ్మగారిని బ్రతిమాలాడు.

"చెల్లీ - నీకు పుణ్యం ఉంటుంది. ఒక పాతికరూపాయలు నీవి కావనుకుని ఇద్దూ. నీధర్మవాఁ అని ఇందులో గెలిస్తే కాస్త పేరు మోగుతుంది. నలుగురూ తెలిసొస్తారు. బస్తీలో ఉద్యోగం సంపాదించుకొంటా. లేపోతే ఏశాసనసభకో, బస్తీ మునిసిపాలిటికో మళ్ళీ పోటీచేసి గెలుస్తా. నీకు తెలీదు చెల్లీ - ఎంతకాలం ఇలా ఉండిపోను చెప్పు డబ్బూ దస్కం లేకుండా - జన్మలో నీకో రవికలగుడ్డ ఇచ్చి ఎరగను. నీయింటి మీదపడి తింటున్నాను - ఆడకూతురు వనేనా లేకండా - నాకు ఇదే చింతఅనుకో - రాత్రింబవళ్లు నిద్రపట్టదు" అన్నాడు.

సూరమ్మగారు జాలిగా నవ్వింది "పోదులే అన్నయ్యా! నువ్వు మరీని - అలాటిదానికి నిద్ర పాడుచేసుకుంటారా! నువు తినే పిడికెడు మెతుకులకే మాకు బరువవుతావురా! - ఆ మారాజు మరీ అధ్వాన్నం చేసిపోలేదుగా - పైగా కుర్రాడున్నాడు. పొలం సంగతులు వాడికి తెలీవుగదా. నువ్వేనా ఆపనిమాని పెడుతున్నావా లేదా చెప్పు ఉద్యోగం సద్యోగంవద్దులే. ఇంటిపట్టున పడిఉండు." అందావిడ.

"అదేంముక్క చెల్లీ! రావుఁడి కీడొచ్చిందా - వాడూ కుడీ ఎడమా తెలుసుకుంటున్నాడా - రేపు పెళ్లీగ్రటా చేసుకు పిల్లామేకా కంటాడా వాడిల్లు వాడుచూసుకుంటే నాపనే వుంటుందమ్మా - పైగా నీకు అభిమానం ఉంటుంది కాని కోడలమ్మకి ఇష్టం ఉండద్దుటమ్మా - అబ్బె - అలా. తీసిపారెయ్యకు. నువ్వంటే తల్లివి కాబట్టి తప్పదనుకో - నే నెవణ్ణి?—"

"అదేమిటన్నయ్యా - అంతరాలుగాయని తెచ్చుకుంటామా ఇంటికి? కరణంగారిపిల్ల మంచిదే. పనీపాటావచ్చు. చదువుకుంటే నేం - ఒద్దికావందనం ఉంది!

"మరేనమ్మా - కరణంగారింట్లో కూడా అంతా ఈసంగతే చెప్పుకుని ఇదైపోతారు. మనపిల్లని సూరమ్మగారు కడుపులో పెట్టుకోడంకన్నా కావలసినదేవుంది - ఆవిడే ఊఁ అనాలిగాని. పిల్లా పిల్లాడూ చిలకాగోరింకలల్లే ఉంటారు, అవటా అని - ఎప్పుడూ ఇదై పోతారమ్మా ... ఇంకోటి చెల్లీ - మనలో మనమాటేస్మీ. ఆయన సీతమ్మ ఒక్కగాని ఒక్కకూతురాయె. రేపు ఆయన కాస్తా హరీ అంటే ఆఆస్తి కూడా రాముడే ఏలుకోవచ్చు. ఏమంటావ్ ...అహఁ — మాట వరసకి చెబుతున్నా"

"పోదూ అన్నయ్యా. అవేం మాటలు. మన కెందుకులే. ఆయన ఓకొడుకుని కంటూకో కూడదా ఏం — రేపు నీళ్ళొదిలేవాడు వద్దూ వాళ్ళకి."

"అదికాదమ్మా—సందర్భం వచ్చినప్పుడు అనుకోవద్దూ మరి—ఇదిలాఉండా — ఈ రామిగాడు చూస్తే ఆ తైరీ అని అంటున్నాడు. నేను మెల్లిగాకదిపించి చూశాలే- తెలీదమ్మా—వీర్రాజా. మన వాడి చెలికాడు—మరేఁ-వాడు మెల్లిగా కదలేశాట్ట. అవటనా—నాన్సెన్స్ - నేను దాన్ని చేసుకోను. సుబ్బుల్ని తప్ప ఛస్తే ఇంకోత్తిని చూడను అన్నాట్ట!"

"అయ్యొయ్యో! అదేం బుద్ధమ్మా వీడికి! సుర్రమంత పిల్ల అది. లేత వెధవాయ వీడూనూ - వరహీనం కూడానూ" అంది సూరమ్మగారు సందేహంగా.

"నాన్సెన్స్—అదేం కాదు" అంటూ సుడిగాలిలా వచ్చి వంటింటి గుమ్మంలో వాలాడు రామారావు. "వరహీనం ఏమిటమ్మా—వరహీనం గిరహీనం. నాకుపాతికేళ్ళు—సుబ్బులికి పద్దెనిమిది. నే నారడుగుల పొడుగు—లావు లేకపోయినా. పైగా నాకు కళ్ళజోడుంది. ఆఁ! ... ఇంకా వరహీనం ఏమిటి? నేను ఆసీతని చచ్చినా చేసుకోను, చేసుకోను చేసుకోను" అన్నాడు.




డిస్ట్రిబ్యూటర్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్),
విజయవాడ-1.

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

సూరమ్మగారు కొయ్యబారి పోయింది. ఉవ్వెత్తున కోపం వచ్చింది. "ఏమిట్రా — వెధవా — అలా మిడిసిపడి పోతున్నావ్ - సిగ్గూ శరం లేకుండా ఏమిటా మాటలు - ఏమిట్రా ఆ గావు కేకలు - మంచి మర్యాదా పెద్దంతరం చిన్నంతరం లేదు? ఎందుకులే వాడి వయస్సు వాడి కొచ్చిందని ఊరుకుంటున్న కొద్దీ పెచ్చురేగి పోతున్నావే - కూనా! - నాన్నతోపాటు అమ్మకూడా వచ్చిందనుకున్నావా ఏం! - పొగరు - పొగరా అని" అంటూ ఆయాస పడ సాగిందావిడ.

"నువ్వూరుకో చెల్లీ - నువ్వలా హైరాన పడద్దు. నే చెబుతాగా - ఒరేయ్ రాముడూ - చూడమ్మా - నీ గోలేమిటో నాకు తెలిసింది - కానీ మనకి ప్రేమేమిట్రా! - పుస్తకాల్లో రాసుకేడిచేదిగానీ - అల్లరి పెట్టక అమ్మ మాట విను. మీ నాన్నే బతికుంటే ఇలా చేసేవాడివిరా?"

"మా నాన్నే బతికుంటే నామాటకూడా కొంచెం కనుక్కుని ఏ పనైనా చేసేవాడు. మా నాన్న కొట్టినా, నేనంటే ప్రేమ."

"అయితే అమ్మ నీకు చేదటైంది. కదూ - అను నాయనా అను - నేనే పోయి ఆయన ఉంటేపోతే ఎంత బావుండును. ఈ ఇడుములన్నీ తప్పేవి." అంటూ కంటనీరెట్టుకుంది సూరమ్మగారు.

రాముం తల వంచుకున్నాడు.

జ్ఞానం వచ్చాక ఇంత రభస ఎన్నడూ జరగలేదు. అమ్మ వేదిపించలేదు. ఇంతకీ కారణం —....

మావయ్య వీపు తట్టాడు. "అంతలోకే అలా మొహం వాలిస్తే ఎలాగరా? ఆడ కూతురు కష్టాలు సహించలేక కోప్పడింది. — దాన్ని సంతోష పెట్టరా నాయనా తల్లి ఋణం ఏమనుకున్నావో - ఏం? సరేనా - సీతని చేసుకుంటావుగా - నేను మాట ఇచ్చేసి వచ్చా కూడా" అన్నాడు.

"దానికేం - ఇచ్చినమాట మళ్ళీ అడిగి పట్టుకు చక్కా ఒచ్చేయ్" అంటూ లేచి పోయాడు రాము.

రామూనికి ఒళ్లు మండిపోతోంది - మావయ్య సంగనాచి వేషాలకి. మావయ్యగారి కథ అతనికి అప్పుడే తెలిసింది. మొహంమీద అనెయ్యడానికి గుండెలు చాల్లేదు. అమ్మకి చెప్పినా నమ్మదాయె. పైగా మొగదక్షత - పెద్ద దిక్కు అంటుంది. మావయ్యమాటలు చూస్తే తేనెమాటలు. చేష్టలు చూస్తే దౌర్భాగ్యపు చేష్టలు. సరాసరి శివాలయానికి వెళ్ళి కూచున్నాడు రామూరావు విచారంగా.

"సోదరా రామూ! ఊళ్లోకి పెద్దమనుషులు దిగార్రోయ్! కథ ముదిరి క్లైమాక్స్ కొస్తోంది. కాస్కో సారంగా!" అన్నాడు శివాలయంగోడమీద వీర్రాజు.

"ఛప్ — ఏవిట్రా కోతి చేష్టలు? నిక్షేపం వంటి సింహద్వారం ఉండగా గోడలు దూకడం ఏవిట్రా"

"దొంగరాముడి సావాస ఫలంలే. వీదో ప్రాక్టీసు —" అంటూ గోడ దూకాడు వీర్రాజు.

"కథ క్లైమాక్స్ అన్నావేమిట్రా? అసలు కథ మొదలే కాలేదుగా"

"కాకేం! బోలెడయింది. అదీ కాక పురిట్లో సంధికొట్టినట్టు కొందరు విలన్ల ఎత్తులు మొదట్లోనే క్లైమాక్స్ కెళ్ళిపోతాయిలే — అసలే మనవూరిలో బోలెడుమంది పెద్దమనుషులు — వాళ్లు చాలక ఇస్త్రీ పెద్దమనుషులు దిగారు. క్లయిమాక్స్ కాక మరేంవిట్రా!"

"పెద్దమనుషులు రావడమేమిట్రా సంగతి చెప్పు"

"రావుడూ! మీ మావయ్య అగ్గిరాముడ్రా. లాకాయిలూకాయి రకం కాదు, పెద్ద బుర్రే! రాజకీయ బుర్ర!"

"రాజకీయ బుర్రేమిట్రా! నీ బొంద. తప్పు సమాసాలూ నువ్వూనూ — అదేం తెలుగురా చెవలాయా!"

"పోరా పో — ఇదేం తప్పు సమాసంలే కానీ, యమ సమాసాలు వినొచ్చావు ఇందాక — హృదయపాట, వృద్ధతల్లి పువ్వచెట్లు లాటివి. పైగా సినిమాపాటలు రాస్తాట్ట — హుఁ!"

"ఏవిట్రా నీగోలకి?"

"వీరుంది! ఆ తప్పు సమాసంగానే మావయ్య లీనమవ్వడానికి మీ మొగదిక్కు పెద్దదక్షత తాంబూలా లిప్పించేస్తున్నాడు — ఇవాళ ......"

రామూరావు కొయ్యబారి పోయాడు.

"ఎవ్వడ్రా వాడు?"

"ఇంకెవడు — సుందర్రావు - కవిగాడు గావాలో వింటాఅనుకో. పెద్దమనుష్యులు ఊరినిండా తిరిగేస్తున్నారు కాళ్లకద్దం పడుతూ"

"రాజా — సరిగ్గా చెప్పరా — కొంపంటుకు పోతూంటే గోవిందనామాలు పాడతావంటే ఎలాగరా"

"అయితే టూకీగా చెబుతా విను కథా సంగ్రహం. ఇందులో చాలాభాగం స్వకల్పితం. మిగతాది మా ప్రత్యేక విలేఖరి దొంగరాముడు అందుకో సంపాదించింది. మీ మావయ్య ఉద్దండుడు. అయితేనేం అప్పులు పీకలమీదకి తెచ్చుకున్నాడు"

"పేకాట సంగతేనా?"

"నల్లమందు కూడా"

"మొత్తం ఎంత?"

"అసలు ఫాయిదాలు కలిసి రెండొందల పాతిక పైచిలికింది."

"సుబ్బలి సంబంధం కుదిర్చినందుకు సుందరంగాడు ఎంతిస్తున్నాడు? — పైగా వాడు బంగారయ్య మనిషికద్రా — బంగారయ్యకీ మా వాడికీ ఎన్నికలపోటీ విసుస్తోందిగా - మధ్య ఈ ప్రేమేమిటి?"

"అడ్డదిడ్డ ప్రశ్నలెయ్యకు. చెబుతా విను. మావయ్య బస్తీలో నల్లమందు బ్లాకు దుకాణం వాడికి 85 రూ॥లున్నా మూడు ముక్కలాటలో పాల్గొన్న కంట్రాక్టరు మావకి రెండువందలూ, సుబ్బిశెట్టి అనే శ్రేష్ఠికులశ్రేష్ఠుడికి పాతికా బాకీపడి నోటు రాసిచ్చాడనీ విశ్వసనీయంగా అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది."

"హారినీ!"

"మధ్య పోరి 'నా' ఎందుకు? 'ఊరి మొగదక్షతా' అనుకో - ఏం - కిందటివారం పేకాటలో తొండలు ఊసరవెల్లులై జుట్టూ జుట్టూ పట్టుకు నేదాకా వెళ్లిందట. మీ మావేది నికార్సయిన బోడిగుండు కాబట్టి పీకమీదకెళ్లాయి చేతులు. వాళ్లిద్దరూ రవ్వ రట్టూ చేస్తామన్నారు ఈ ఊరొచ్చి. మీ మొగదిక్కుకి, ఈ ఆపదలో అడ్డుకునే దిక్కు కనబడలేదు. మీ అమ్మ నెలా అడుగుతాడు చెప్పు -! దగుల్బాజీల దారి వేడీజే అన్నట్టు ఆ కంట్రాక్టరుకీ సెట్టికీ బుర్రలు జమిలిగా పనిచేశాయి. 'పంతులు మా పంతులే - మాన్నూ మాన్నూ పంతులి పరువుతియ్యడం ఎందుకు' అని కంట్రాక్టరు అన్నాడట. 'మరేమరే - కడుపుచించుకుంటె కాళ్లమీద పడుతది. పంతులు గుట్టుబయటపెడితే పెద్ద


## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టరు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి దగ్గిరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0; 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగా నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar H Bagh).

మనకులం మతం మాత్రం నలుగురినోళ్ళలో పడిపోవాలా?' అని సెట్టి అన్నాట్ట. చివరికి మామావ, కంట్రాక్టరు, సెట్టీ కలిసి పెద్దఎత్తు వేశారు. యమఎత్తులే! - అలాటిలాటి ఎత్తు గాదు."

"రాజా - ఎందుకురా ఇలా విసిగిస్తావు కథలూ కవిత్వం రాసుకు బతక్కూడదూ నాకు టూకీగా చెప్పేసి—"

"వినవోయ్ చవటా - రసగంధాయంలోకి వస్తున్నాం. రామనాథంగారు సన్యాసం పుచ్చుకుంటూ రామాలయం కట్టించమన్నాడుగా. అది వాళ్ళబుర్రలకి ఏక కాలంలో తట్టింది. కరణం మున్నబుల చేతికి డబ్బు అప్పగించినా, మందిరం కట్టించే వ్యవహారంలో మంచీ చెడ్డా చూసి తేల్చడానికి ఊళ్లో నలుగురిచేతా తగుననిపించుకున్న పెద్దమనిషిని నియోగించాలని గదటోయ్ ఆయన ఆవాళ చెప్పాడు. అర్నెల్లయినా ఇంకా ఆ పెద్దమనిషి ఎవడో తేల్చలేదు. ప్రతివాడూ కందువా సవరించుకుని మీసాలు మెలేసివాదేసారు. రేపు ఆదివారం ఎన్నికలాయె. ఎన్నికలు పెట్టాలన్న అయిడియా అదిలో మీ మావబుర్రలోంచే బయటేరిందట - కిందటివారం. ఈఎన్నికలకి మీమావ నిలబడుతున్నాడుగదా. ఈనకి పోటీగా బంగారయ్యగారొచ్చాడు - మునసబుపార్టీ మనిషి. రేపు మీ మావయ్య ఎన్నికయితే రామమందిరం కటడానికి కంట్రాక్టు బస్తీ కంట్రాక్టరుకి ఇస్తాట్ట. వెయ్యా రెండువేలా! నాలుగువేలాయె. ఇదీ మీ మావకీ కంట్రాక్టరుకీ ఒప్పందం. ఈకంట్రాక్టు తనకిస్తే మీ మావ బాకీవున్న రొండొందలూ చెల్లకొట్టడం కాకండా పైనో వెయ్యి రూపాయలు పారేస్తానని కంట్రాక్టరు మాటిచ్చాడు. అందుకని మీ మావ గెలవాలి."

"గెలవక పోతే?"

"ఆపైనభాగోతం వెండితెరమీద చూడాల్సిందే. మావ ఇంకోలా అప్పు తీర్చగలడా? కంట్రాక్టరూ, సెట్టీ ఏం చేస్తారు? మందరం సుబ్బలక్ష్మిని చేసుకోగలడా? కథానాయకుడు రామారావు ఏమవుతాడు? వాడి చెలికాడు వీర్రాజుగానీ కొంపతీసి సీతని పెళ్ళాడేస్తాడా? మిగతా కథ వెండితెరపై చూడుడు. అంతే లెక్క—"

"ఇదెప్పట్నించిరోయ్?"

"ఏది?"

"అదేరా - నువ్వు కొంపతీసి సీతని పెళ్ళాడడం"

"అబ్బే - అకేం వాంఛూల్లంగా తీసుకుని రేపు నలుగురిలోను పరువు తీయగలవు జాగర్త. ఊరికె అయిడియా - అంతే—"

"వీర్రాజూ - మానవ హృదయం ఎంత అగాధంరా - ఎంత చిత్రంరా - లోకంలో నీ అంతటి చవట చవటత్వంగల చవట అంటారని కలలోగూడా కలగనలేదురా-"

"ఏడిశావు - పోకిళ్లుపోబోకు - సీతంటే దేవత".

"మరే మరే - మొత్తానికి నన్ను రక్షించావురే - అవును గానీ తెలీకా - అజ్ఞానం కొద్దీ - కుతూహలం వల్లా అడుగుతా గానీ చూస్తూ చూస్తూ సీతమీద ఎలా ఇష్టం పుట్టిందిరా నీకూ?"

"నీ కర్థం కాదులేరా - నేను మొన్నటిదాకా వెర్రిదనుకున్నా..."

"అలాగేలేగానీ అసలు సంగతి చెప్పరా"

వీర్రాజు సిగ్గు పడ్డాడు. "నిన్న మా బామ్మకి నోరు బాగుండక చింతకాయ పచ్చడి తెమ్మంటే వాళ్లింటి కెళ్లి అడిగా. సీత లోపలికెళ్లి చిన్న రాచిప్పలో వేసి తెచ్చింది. సావిట్లో ఎవ్వరూ లేరు. సరే- చేతికిస్తూ—నా కళ్ళల్లోకి చూసింది. ఎంత బావుందనీ! బలేగా చూసిందిలే. అలా కళ్లు పరస్పరం చూసేసుకుంటున్నాయి. ఈ చేతులు ఆ చేతులోని రాచ్చిప్ప నందుకుంటున్నాయి. కళ్ళు బిజీగా వున్నందువల్ల కంగారులో చేతులు తగిలాయి ... ఒరేయ్ సిగరెట్టియ్యరా"

"ఇదీ దేవుడి గుడి - దంపాలేసి చావగొడతారు. ఇక్కడ రామాయణాలే తప్ప అసలు ప్రేమాయణాలే మాట్లాడగూడదు. పైగా సిగరెట్టోటా... సరిలే ఏమయింది?"

"ఏమవడానికేముంది? చూపూ చూపూ కలిసింది. చేయీ చేయీ కలిసింది. మాటా మాటా కలిసింది. దరిమిలా మనసులు కలిశాయి."

"కనులు కనులు కలిసే - చిరు మనసులు వెన్నెలలు కురిసే - సరే పచ్చడి రాచ్చిప్ప ఏం చేశారు?"

"ఇంతలోకి వాళ్ల నాన్నొచ్చేశాడు. అయినా యిదేమన్నా సినిమాట్రా! మాటాడిన మరుక్షణంలో పోనాథా అని మీద వాలిపోడానికి... జీవితం!"

"కాదుమరీ అవును గానీ సీత నీకెన్నో నంబరురా?" అన్నాడు రామారావు.

వీర్రాజు మళ్ళీ సిగ్గుపడ్డాడు "లెక్కడితే ఇది పదమూడో దనుకో. అయినా మిగతా వాళ్లంతా ఓ ఎత్తూ — సీత ఒక్కర్తీ ఒక ఎత్తూ - మన వూళ్లో నే మా వీధులో నే ఇంత మాణిక్యం వుండగా దాన్ని చూసుకోకండా ఇన్నాళ్లూ మసిబొగ్గులకోసం తారట్లాడాను. కానీ వాళ్లంతా సీత కాలిగోరికి సాటిరారని నిన్న తెలుసుకున్నా."

"కాలిగోళ్లక్కూడా రంగేస్తుందాఏం?"

"ఆ! ఎంతబావుంటాయని! నే నెక్కువ సేపు కాలిగోళ్ళేచూశా. మొదట్లో నే కళ్ళలోకి చూస్తే బావుండదని."

"భేష్ భేష్! కానీ మీరేం మాటాడుకున్నార్రా?"

"ముందరేమో - పచ్చడిలేగానే-




అబ్బా! ఓ కేజలుబు...భారము..



అమృతాంజనం వాడితే...



తగ్గిపోయింది !

అమృతాంజనము



# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

పొచ్చింత కారేమిటండీ? - అన్నా. వెంటనే చిరునవ్వుతో తలవంచుకుని - అవును రాజ్! పాతపచ్చడే-నువ్వు 'దీదార్' చూశావా - అందిమాతా చూశానన్నా. ఆ కాస్సేపూ మా అభిమానతారల్ని గురించి మాటామంతీ ఆడుకున్నాం. లిటరేచర్ కూడా చదివిందిరా - శ్రీశ్రీ కారం అయితే నేం - 'ప్రేమవాహిని'- 'హృదయజ్వాల' 'భగ్నహృదయాలు' - 'గతుకుల బ్రతుకులు' అవన్నీ చక్కగా చదివి ఎనలైజ్ చేసింది ......ఒరేయ్ సుందరంగాడు లేడూ— వాడుమొన్న ఘాటుగా మాసి నిన్న పొద్దున్న పాటలపుస్తకం ఇచ్చి దాంట్లో ప్రేమలేఖ పెట్టాడుటరా! తప్పుకాదూ! సంసారులను కున్నాడా సానులనుకున్నాడా? వాన్నిండా కవిత్వం ఉందట! 'ఓప్రియా- నువ్వు ఇది అనే అదివంటిదానివి నీ ఇదనే ఇది ప్రకృతి సౌందర్యంలోని అదనే అదిలా వెలిగిపోతోంది' అంటూ సేని రాశాట్ట పైగా పాటలు సాంఘికవిత్వంట! బోడికవిత్వం. అవన్నీ పుస్తకంలో ఎక్కించాడు దాని పేరు 'హృదయపాటలు'"

"ఒరేయ్ రాజా-ఆగరా- అయిడియా-"

"ఏమొచ్చి పడింది!"

"నీ తలకాయి. ఎవ్వడావాడు పూర్వం అయిడియా లిచ్చేసేవాడు-నిమిషాలమీద?"

"నేనే"

"నువ్వే కాబోలు...ఛా నీ బొంద. నీ కయిడియా లెక్కడివిరా నేనే కాబోలు. సరేలే. ఆ సుందరం వెధవరాసిన ఉత్తరం ఎలాగైనా తెచ్చావా నేను సుబ్బలక్ష్మిని పెళ్లాడేశానే."

"అది కుదర్దురా. అలాటివడక్కు. 'నీ కవడో రాసిన లవ్ ఇలా లెటరు ఇయ్యమని సీతనడగనా? ఛా! నాకు విడాకులిచ్చేస్తుంది' రాజ్! నీదింత సంకుచిత మనస్తత్వం అనుకోలేదు; అనేస్తుంది."

"వీర్రాజే! ఈ మాటలనేది? ఇంత దుర్మార్గుడ వనుకోలేదురా. మనస్నేహం చిన్ననాటి పాతకాల చెట్లనడుమ ఆటలలో......"

"నాన్సెన్స్. ఈ వేషాలన్నీ కుదరవ్"

"రాజా. మొన్న మొన్నటిదాకా నీకు ప్రేమలేఖలు రాసిపెట్టిందెవ్వరా? నాటికి ఫెయిర్ కాపీ పోషుకి డబ్బులిచ్చిందెవ్వరా? నువ్వు నిరాశతో ఏ గుస్తా భగ్నహృదయంతో బావ్పకణాలతో వచ్చినపుడు నీ గోడువిని నిన్నూరుకోపెట్టి నీబదులు ఏడ్చిందెవ్వరా? ఇవన్నీ మర్చిపోయావా?"

"ఇవన్నీ ఏమిటి. గతజీవితం అంతా మర్చిపోయాను. అంతా కడిగేసి ముగ్గులు పెట్టాను. నిన్ననే పునర్జన్మమెత్తా." అన్నాడు వీర్రాజు.

రామారావు ఆలోచనలో పడిపోయాడు. కాస్త ఆగి బహ్మాస్త్రం వేశాడు "రాజా! విను. మా మావయ్య సీతని నాకు ఇప్పించ డానికి ఏర్పాట్లు చేశాడు. తెలుసుగా. కరణంగారు మాట ఇచ్చాడు. అమాంతంగా నేను ఇంటికెళ్లి మాఅమ్మదగ్గిర మారంపెట్టి రేపే తాంబూలాలు ఇప్పించేసుకుని ఎల్లుండే సీతని పెళ్లాడిపారేస్తా...అనక నువ్వు 'వేదనపాలై నా మనసంతా వేసారెనే - యె 'అంటూ ఉనూరున ఏడవాలి. జాగర్త. మర్యాదగా సీతనడిగి సుందరం రాసిన ఉత్తరం పట్రా" అన్నాడు.

రాజు నిర్లక్ష్యంగా నవ్వాడు. "నీ మాటకాదు. ఆయనమాట, వాళ్ళ వేలు విడిచిన మావాకలిసి, దిలీప్ కుమార్ ని తీసుకొచ్చి నిలబెటినా, సీత కన్నెత్తి చూడదు. పన్నెత్తిపలకదు. తెలుసా?—డీప్ లవ్. హృదయం అంకితం ఇచ్చింది నాకు. వాళ్ళ నాన్నతో చెప్పి ఒప్పిస్తానంది ... పైగా నిన్ను గురించి ఏమందో తెలుసా?"

రామారావుకి కుతూహలం కలిగింది. అయినా ఒక రకంగా "ఏముంటుంది. దిలీప్ కుమార్ అంతటి అందగాడు. నన్ను నిర్లక్ష్యంచేశాడు అని ఉంటుంది అంతేగా" అన్నధోరణిలో చూశాడు.

రాజు నవ్వాడు. "ఏడిశావు. వెధవ చూపూ నువ్వూను. తగ్గిపో.. సీత నిన్ను వతిమఫ్ అంది చవటఅంది దిద్దమ్మఅంది... ఆ...ఇలాటి కే ఇంకోమాటఉంటేనిట్టా..."

"వాజమ్మ" అన్నాడు రామారావు గంభీరంగా.

"ఆ. మరే వాజమ్మ అంది. ఎందుకూ పనికిరాడు; చురుకుతనం లేదు, కళ్ళలో జీవంలేదు, ఏడుపుగొట్టు మొహం, జిడ్డు మొహం అంది.


'వటప' అన్నాడు రామారావు కర్కశంగా.


"ఆ....ఇంగ్లీషు రాదనికూడా అంది కళ్లజోడు లేకపోతే కళ్లు కనపడవంది"

"అందేం! అలాగేం...ఎంత పొగరు! ఎంతపొగరు! ఒళ్లుబలిసి పట్నవాసం..."

"తగ్గరా తగ్గు.దాన్ని ఇంకొక్కమాటంటే నేను ఊరుకోను. అంతే అంది...ఏది ఆ కళ్లజోడుతీసేసి ఇవెన్ని వేళ్లో అనిమని చెప్పు. కాకపోతే లేచి తిన్నగావెళ్లి ఆ మూడో స్థంభంమీద పడివేవు బొమ్మ ఎడంకాలు ముట్టుకుని వెళ్ళిన దారి వచ్చి కూర్చో. చూద్దాం"అన్నాడు వీర్రాజునవ్వుతూ.

రామారావుకి ఏడుపూ చిరాకూ కలిగాయి. మాట్లాడలేదు రాజు నవ్వుతుంటూ, జేబులోంచి సీతరాసిన ఉత్తరం తీసి చదువుకోడం మొదలుపెట్టాడు.



# రౌన్‌ట్రీస్

గ్లూకోజు, మంచిపాలు, చక్కెర వీటితో తయారై, చేతితో తాకబడక, యంత్రంతో ప్యాకింగ్ కాబడినవి. 'రౌన్‌ట్రీస్' మిఠాయిలూ, టాఫీలూ గత పది సంవత్సరములుగా ప్రసిద్ధి చెందినవి.

ఉచిత నమూనాల కొరకు నేడే వ్రాయండి.

## నెమిచంద్ పారస్మల్ & కో.,

128-ఏ, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3.

"రాజా"

"ఏం?"

రామారావు గొంతు వణికింది. చిన్న ఏడుపుచారకూడా రాజుకి వినపడింది.

"ఛీ - ఆడదానిలా ఏడు పేమిట్రా... మొగాడివి నువ్వు పబ్లిగ్గా ఏడవమ్మా...ఛీ ఊరుకో"

"రాజా సుబ్బులుర్రా"అన్నాడు రామారావు దీనంగా "ఏం సుబ్బులికేమొచ్చింది?"

"సుబ్బులు జ్ఞాపకంవస్తోందిరా...ఒరేయ్ రాజా నాకు భయంగా ఉందిరా. నువ్వేలాగేనా ఈ వుత్తరం పట్రావాలిరా"అన్నాడు రామారావు.

"బావుండదు బ్రదర్....సరే ఎందుకు చెప్పు"

"ఏంలేదు సుబ్బులంటే నాకు చాలా ఇష్టమని మామావయ్యకి తెలుసు. నాకు సీతని కట్టబెట్టడానికి ఇది ఓ పెద్ద ఆంటంకం అనీ తెలుసు. అందుకని సుబ్బుల్ని ఇంకొకరికిచ్చి పెళ్లిచేయిస్తే నేను కొన్నేళ్ళు ఏడిచి సీతని చేసుకుంటానని మావాడి ఊహ. అందుకనే సుందరంగాడు అంతవాడు ఇంతవాడని జగన్నాథం గారికి సిఫార్సు చేస్తున్నాడు. ఇప్పుడు నువ్వుకనక సుందరం సీతకిరాసిన ఉత్తరం తెచ్చి పెడితే దాన్ని నేను తిన్నగా జగన్నాథం గారిచేతికిస్తే, ఆయన దాన్ని చదివితే, తక్షణం సుందరానికి సుబ్బుల్ని చచ్చినా ఇవ్వనని కుండబద్దలు కొట్టినట్టు చెప్పేస్తాడు అక్కడితో మా మావయ్య పన్నాగంలో ప్రథమ భాగం ధ్వంసం చేసిన వాడినవుతాను"అన్నాడు రామారావు.

వీర్రాజుకి ఉషారు పుట్టింది "రెండవ భాగం నేను నాశనం చేస్తాలే. రాజుకి నన్నిచ్చి పెళ్లి చెయ్యకపోతే నూతులో దూకుతానని సీతా, సీతని నాకు చెయ్యకపోతే సన్యాసం పుచ్చుకుంటానని నేను ఎడాపెడా బెదిరిస్తాం."

రైతో భేషుగ్గా ఉంది ... ఇదే జరిగితే కరణం గారికి మామయ్య అవసరం ఉండదు. అందుకని ఆయన రేపు ఎన్నికలకి మా మావయ్యకి ఓట్లు ఇప్పించడు. మావాడు అగ్గిరాముడై పోయి, పంతానికి నాకు ఇంకో పిల్లనిచ్చి పెళ్ళి చేస్తాడు. ఆ కోపంలో సుబ్బలక్ష్మి సంబంధము కుదిర్చేస్తాడు:...మనం అంతా హాయిగా ఉంటాం."

"శభాష్ ! కీడెంచి మేలెంచమన్నారు. మనం ముందర మేలెంచుకున్నాం. ఇపుడు కీడెంచుదాం" అన్నాడు వీర్రాజు.

"కీడేముందిరా ఏం లేదే"

"సుందరంగా డున్నాడు చాలదూ".

"వీడికాడు - వాణ్ణింక ఖాతరు చెయ్యక్కర్లేదుగా"

"పిచ్చు రూపాయల్లే ఖంగుమని మోగి పోతూ ఊరంతా ధడామడా తిరిగేసి తలకాయలు మార్చేస్తూంటే వాణ్ణి ఖాతరుచెయ్యక పోతే ఎలాగరా!" అన్నాడు వీర్రాజు.

"సరే ఉన్నాడురా సుందరం. ఇంతకీ వీడెందు కొచ్చినట్లు ఈ ఊరు?"

"సినిమా తియ్యడానికి"

"అకేవిటది! కొత్తకథ. ఇదెక్కడ సంపాదించావు"

"చెపుతున్నాగా. ఊళ్లోకి పెద్దమనుష్యులొచ్చారని. వాళ్లతో పాటే ఇందాక ఒక సినీభాయ్ గా డొచ్చాడు చెన్నాపట్నం నుంచి.

"వాడెవడు ?"

"వాడు సినిమా పరిశ్రమకి లైజాను ఆఫీసరు అనుసంధాన కర్త. ముందు వాడికీ వీడికీ పోట్లాట తెచ్చి,ఆపైన తను ఓ వేపు చేరి రెండో వాణ్ణి తిప్పలు పెట్టి మొదటి వాడి దగ్గర డబ్బు వడేస్తాడు - శాశ్వత ఋణం పద్ధతిలో - ఆపైనా మళ్ళీ వాళ్ళిద్దర్నీ నేస్తాలు చేసిపారేసి రెండో వాడి దగ్గర గుంజుతాడు. ఇప్పుడు పేపరు పెడతాట్ట".

"ఈ ట్రేడు సీక్రెట్లు నీ కెలా చెప్పాడు ?"

"ఆc! పనుండి ఊళ్లోకి వస్తూనే నన్ను సుందరం ఇల్లెక్కడని అడిగాడు. వాడి వాటం, ఆ న్యూస్ పేపరు బుష్ కోటూ, మూతి మీద ఈగ వాలినట్లు మూడువెంట్రుకల మీసం, గిరజాల వ్యవహారం చూసి సినిమా వాడని గుర్తు పట్టేను. వసపిట్టలా వాగుతాడులే. ఒక విధంగా వెర్రిబాగులాడు. నేను బొంబాయిలో అసిస్టెంట్ కెమేరామాన్ అని చెప్పేసరికి తారునమ్మేసి తన పురాణం చెప్పాడు. నాకు తోచిన ట్రేడు సీక్రెట్సు, సినిమా పత్రికల్లో చదివినవి నాలుగూ చెప్పేసరికి గుట్టూ మట్టూ లేకండా అన్నీ చెప్పాడు. తనకి బొంబాయిలో ఛాన్సు ఇప్పించమన్నాడు. నేను వచ్చేనెల, హాలివుడ్ వెళ్ళుతున్నానని వెళ్ళొచ్చాక తప్పక చూస్తాననీ చెప్పా. గుమ్మెత్తి పోయాడనుకోరా మన్నినమ్మేసి!"

"తిప్పకొాదురా - నీకివేం బుద్ధులు. ఆ తరువాత తరువాత?"

"తరూ లేదూ వాతా లేదూ. వీడి రాక సుందరం వీపున వాతయి కూర్చుంది.'

"ఏం? ఏం? సుందరం మంచివాడు కాడా ?"

"కాకేం? బోలెడుమంచి. బంగారయ్య దగ్గర వెయ్యి రూపాయలు వడేస్తే, సినిమా తీసి, మళ్ళీ వచ్చి బంగారయ్య ఇంటిని బంగారంతో నింపి పారేద్దామని ఉద్దేశంట. హృదయం, ఆశయం మంచివే పాపం."

"నీ వెధవ సెటైరు చిరిగిపోయిన టైరులా వుంది. సంగతి చెప్పు"


"చెప్పడాని కేముంది! ఇదే సుందరం ఆశయం. బంగారయ్యకి ఎన్నికల్లో సాయపడి ఎలాగేనా ఓ వెయ్యి రూపాయలు పుచ్చుకు మెడ్రాసు మెయిలెక్కాలని వచ్చాడు. వీడికోసం అక్కడ సినీభాయ్ కాసుకూర్చున్నాట్ట. వీడు రాగానే సినిమా తియ్యడానికి"

"వెయ్యి రూపాయలతో సినిమా ఏమిట్రా! - నువ్వు మరీని"

"వెయ్యేం కర్మం. ఇపుడు ఇంకోమూడు వేలు కలిసొస్తున్నాయిగా."

"ఎక్కడనించి"

"మీ మావయ్య నీ మీద ప్రేమకొద్దీ, సుబ్బలక్ష్మిని వాడికట్టబెట్టబోతున్నాడు కదూ! సుబ్బలక్ష్మి తండ్రి ఉన్న మూడెకరాలలోనూ ఎకరన్నర తెగనమ్మి వీడికి ఆ మూడు వేలూ కట్నం పోస్తాట్ట. వాడి మొహం చూసి కాదనకో - బంగారయ్య చుట్టంకదా - మంచివాడేననే ఉద్దేశంతో.



ప్రణయముగ్ధ

బంగారయ్యకి, ఈ సుందరం చిన్నప్పటించీ అదే స్నేహితం తెలీసు. నాడేది చెబితే అదే. బంగారయ్యా అనుకోడం - వీడు మందుల కంపెనీలో మేనేజరని"

"బాగుంది. మూడు వేలి స్నేమాత్రం ఏదేం చేస్తాడు మద్రాసులో!"

"సినీభాయ్ గారు ఎక్కడా తోసపడే వాడు కాదు. నెయ్యి సూపాయిలు చాలట. అంతకన్నా ఎక్కువైనా అవతల పారేస్తాట్ట. ఏం లేదు— ఈ నెయ్యి పెట్టి ఓ సినిమా తీసుకు న్నాడట. ఆకొత్తించి ప్రైవేట్ టెక్నిక్ ప్రకారం నిర్మాణం చేసి, ఓ హాలీవుడ్ ఎక్స్‌ట్రా, ఓ తారకేశ్వరినీ, ఓ తారకానురుడ్నీ మంచి చేసుకుంటాట్ట. ఈలోగా సుందరం గాడేమో దాంట్లో, 'వెండి తెరకో నిమానగాక - వెలుగునివ్వ' అని హెడ్డింగులు పెట్టి ఏక టాకీని కథలు గుప్పించేసి, వీనెలో రేడియో లు రాసేస్తుంటాడుట. పాటలూ అవి ఇప్పటికి మూడు వేలు రాసిపడేశాట్ట - ఎక్కడ, ఏది చేవి, గుర్రబండిలో కూడ పాడేవి. ఎవడో వచ్చి సినిమాతీస్తానంటాడు- అనూంతరం దానికి మాటలూ పాటలూ సుందరం రాస్తాడు

సినీభాయ్‌గారు కిరైతే పేరు మార్చుకుని హీరోగానీ లేక పైకు హీరోగానీ వేస్తాడట."

"పెద్ద ప్లానే"

"ఇదేం పెద్ద! ఇంకొకటుంది. ఇలా కొద్ది మొత్తంతో పెట్టిన సినిమాపత్రికని మెల్లిగా ఇంగ్లీషులోకి మార్చేసి అక్కడినించి "అవర్ ఆంధ్ర' 'అవర్ సౌతిండియా', అవరిండియా' అవరేషియా', అవర్ యూరేషియా' అంటూ మెట్టుమెట్టూ ఎక్కించేసి 'అవర్ వరల్డ్'' చివరికి 'అవర్ యూనివర్స్' అనే పేరుతో పెద్ద పేపరుగా వేసేస్తాడు. అప్పటికి చంద్ర అంగారక, కుజ - నాకు తెల్లరావు - మొదలైన అన్నిగోళాలలో అమెరికాయ్ వాళ్లు ఇస్త్రాబ్రా కట్టి విమాన సర్వీసు వేస్తారట.

వీడు అప్పటినించీ ప్లానెట్ కో ఎడిషన్ చొప్పున వేస్తాట్ట. బావులే అయిడియా?"

"ఫస్టుగా వుంది. సర్విప్రుడే చేస్తు కొనుక్కో"

"ఇందాకే కొన్నాను. పాపం అర్ధణా పేరు. ఈ నరయ్య హోటల్లో కాఫీ తాగాంలే. అమాంతం వాడి పర్సు పోయిందన్నాడు. పర్సు పోయినా బాధలేదు కాని —సిగరెట్ పెట్టి—మహా శ్రద్ధం పొదిగిన వెండిపెట్టు ఇరవై సిగరెట్లతో పోయిందన్నాడు. బాధపడిపోయాడు. ఒక నేనే పావలా చెల్లించి పక్కన పెట్టి కొనిచ్చా. 'మా వెంచర్‌లో ఇది మీ పేరుతో ఒక మెంబర్' అనేశాడు. కొత్తకొత్తగా నవ్వి నా బుజం బద్దలు కొట్టేసి."

రామారావు విరగబడి నవ్వేడు.

"ఇంకో తమాషాయ్. ఏని ఈ నరయ్య హోటలు గోడమీద చావాలున్న పికెటిం కొడుతూంటే చూసి పెదవి విరిచి 'పూర్ ఇండియా!' అని జాలిపడ్డాడురా"

"ఏం పాపం?"

"అసలు వాడికి ఇండియా అంటే చిన్నప్పటినించీ నచ్చదుట"

"ఏం?"

"ఇక్కడ నైట్ క్లబ్బులు లేవుట. టెలివిజన్లు లేవట. బాల్ డాన్సులు లేనేలేవు రకంట"

"ఈ సినీభాయ్‌గారు అమెరికా గాని వెళ్లొచ్చాం మిత్రా?"

"వీడు వెళ్లలేదు కాని వాడి మావయ్య డియర్ఇస్టు ఫ్రెండు వెళ్లొచ్చాట్ట. వాళ్ళ మావయ్యది స్వగ్రామం ఈ జిల్లాట. అంతే చాలా రోజుల్నించీ ఈ జిల్లాలో ఉంటున్నాట్ట. అక్కడి ఆయనకి ఫ్రెండు. ఆ ఫ్రెండు అమెరికా అవీ చూసొచ్చాడు. ఆ గోరోజనం యావత్తూ వీడికి అంటుకుంది. అందుకని— 'ఇండియా నిద్రిస్తే' కాదు. ఇండియాలో ఏం లేదు. వాడి బొంద

ఘుంటట. వాడే అన్నాడు. 'ఇక్కడ కేముం డండీ నా బొంద' అని"

"ఇంతకీ వాడిలా అమాంతం ఊడిపడ్డా డెందుకూ?"

"సుందరం వాడికి ఒక్కేసి వచ్చాట్ట. మూడు రోజుల్లో వెయ్యి రూపాయలు పట్టుకు వెళ్ళొస్తానని. అక్కడ అప్పుల వాళ్ళు పీక్కు తిన్నారు. మూడు కాదుగదా నాలుగు రోజులయినా వీడు రాలేదుట. ఇలాగయితే ప్రోగ్రాంలు దెబ్బ తినవా? ఇకేం ఇంకోటా ఇంకోటా! సినిమా పరిశ్రమ! అందుకని దగ్గిరుండి తీసుకెళ్దామని ఈయనగారు సామానేదో తాకట్టు పెట్టి కట్టాకట్టెగా డబ్బులుచ్చుకుని ఇక్కడ దిగాడు. ఇంక ఇద్దరూ కలిసి నిర్వాకం చేస్తారు."

"జగన్నాథం గారి కిదంతా తెలిస్తే!"

"కొంప లంటుకున్నాయే! అటు సూర్యో డిటు తిరిగినా ఆయన పిల్ల నివ్వడు. ఒరేయ్ అన్నట్టు అటు సూర్యో డిటు తిరిగాడు రోయ్. చీకటి పడొస్తోంది. వెళ్ళాలి"

"ఏవిట్రా ఆ రాచకార్యం?"

"ఊళ్ళోకి పెద్దమనుషు లొచ్చారని చెప్ప లేదూ. వాళ్ళని సత్కరించద్దూ మరి" అన్నాడు పిల్రాజు.

"అవును పెద్దమనుషు లన్నావు — ఏమీ చెప్పనే లేదూ! మళ్ళీ నీ పెళ్ళి సొళ్ళుకబుర్లు చెప్పావు."

రాజు కోపం వచ్చింది. "నీ పెళ్ళీ నా పెళ్ళిగురించి మాట్లాడితే వెధవ గోలంటావా!"

"సారీ సారీ — సరే కానీ చెప్పు ఎవరొచ్చారు?"

"ఎవరేమిటి! సుబ్బిశెట్టి, కంట్రాక్టరు నాగా, ఇంకో ఇద్ద రాజా దిగారు. వీళ్ళకి మా మామ, మరియు మొగనక్షత్ర డబ్బు బాకీ — మాకు మరిక్కడాలా మజా"

"ఎందు కొచ్చారు?"

"ఎల్లుండే కదరా రామాలయం కట్టించే పెద్దమనిషి ఎన్నికలు. మీ మామయ్యకే ఓట్లెయ్యమని వీళ్ళు ప్రోపగాండా చేస్తారు"

"నాలుగు వేలు రూపాయలు రామమందిరం కట్టడానికింత గోలెవడ్రా!" అన్నాడు రామారావు ఆశ్చర్యంగా.

"ఏం చేదా ఏమిటి! ఒకటా రెండా మూడా! నాలుగు వేలు! మీ మామ గెలిస్తే కట్టించే కాంట్రాక్టు తను బాకీ ఉన్న బస్తీ కాంట్రాక్టరికిస్తాడు. వాడు బాకీ చెల్లగట్టేస్తాడు."

"ఇక ఓటరే దేవిటి?"

"నీ తలకాయ. నీకు ఇంజనీరింగు సంగతి తెలీదు. అందుకని నిన్ను వట్టి పెద్దమ్మ, మఫ్ మరియు వాజమ్మ అంది. కంట్రాక్టరు బాబు రామమందిరాన్ని వెయ్యి రూపాయల్లో కట్టి పారేస్తాడు. వాడిదగ్గరున్న



విరహావస్థ

నఖచిత్రకారుడు: సి. సంపత్కుమార్ — మద్రాస్.

డొక్కు సరుకూ మనవ్రాతి మట్టి పెళ్ళలూ కలిపేసి. రెండు వేలు పైచిలుకు మిగులు చేరాయేం!"

"అయ్యా బాబోయ్! — అది సరే — నీ మామ గెలిస్తే కంట్రాక్టరు బాగుపడ్డం ప్రజలు మోసపోడం అటుంచు. నా సంగతేవిట్రా? ఆ కరణంగారు మామయ్యకు ఓట్లు వేయిస్తే గెలిచిన మర్నాడే పెళ్ళి చేయించమంటాడు కాబోలు — ఆ కూతురికి నాకూ! ఓ భగవాన్! అలా చూస్తా వేమిట్రయ్యా! నీకళ్ళెదురుగా ఇంత అన్యాయం జరుగుతుంటే!"

"ఏం చేస్తాంరా. కొత్త పాప పుణ్యం దేవుడూ దెయ్యం ఆలోచించి భయపడే వాళ్ళని దేవుడెయినా మందలించి బాగు చేస్తాడు. మొహం ఎదురే ఘోరాలు చేసి ఒరి తెగిస్తుంటే నిర్వాకపోయి చూస్తున్నాడు. ముందితాల్తే రాజేం చేస్తాడు!"

"బావుంది. మతం, జపం, మంత్రం, పుణ్యం, పాపం వదిలేసి మా మామయ్య సంగతి చూడ్దాం... ఒరేయ్ రాజా ఒక్కటి తోస్తోందిరా. గోవిందరాముడికి జీతం ఇచ్చి ఎందుకి ఇక్కడ నాను పనికి రావమ్మ. ఈ పెద్దమనుషుల్ని మత్తుగా తన్ని తగిలెయ్యమందాం"

"ఛా! — ఎవటలా ఆలోచించావు రా.

వాళ్ళని పబ్లికున అవమానిస్తే ఊరుకోరు. చూడు ఇది కార్తీకమాసం. పైనెలలో పంటలు కోస్తారు. తిండి గింజలు అమ్ముకోవాలి. సుబ్బిశెట్టి ఈ మాటు చాలా ధాన్యం కొంటాడు మన ఊళ్లో. ఎక్కడో టెండర్లు తెప్పిస్తున్నాడు శెట్టి. మనం కనక తన్నించినట్లు తెలిస్తే కసి కొద్దీ ఇక్కడ మానేసి ఇంకోచోట కొంటాడు. ఉత్తపుణ్యానికి మనం పాడుపనులు చెయ్యొద్దు. నేచెప్పేది విను. పెద్దమనుషులు ముగ్గురూ ఇందాక పొరుగూరెళ్లారు. వాళ్లు ఇంకాసేపటికి తిరిగొస్తారు కాలవొడ్డున దొంగరాముణ్ణి భీముడినీ, అక్కడెక్కడో అటకాయించి డబాయించి బస్తీకి తరవమని చెప్పి పంపాలే. నీకన్న తెలివైనవాణ్ణే."

"బొత్తిగా ఇంత పెద్ద బుర్రుందనుకోలేదురా రాజా. ఏదో నాటురకం అనుకున్నాసుమా."

"సంతోషించాం కానీ చీకటిపడుతున్నది. పోదాం లే. కరణంగారింటికెళ్లాలి."

"ఏం గిరాకీ?"

"మా బొమ్మకి ఉసిరికాయపచ్చడి కావాలి"

"ఒరేయ్. రోజూ ఓ పచ్చడి కావాలంటూ వెడితే కరణంగారు అనుమానపడి తంతాడు రోయ్"

"తంతేసేం రా! సీత మనపిల్లాయె—పైగా అమరప్రేమ ఇలాటివి ఖాతరు చెయ్యదు. పోతే ఇవ్వాళ కాపోతే రేపేనా నేను ఆయనింటికి..."

"మెల్లిగా మాట్లాడరా. చెవులకిగోడలు మొలుస్తాయి."

"గోడలు కాదు - కొండలు మొలచినా ఐ డోంట్ కేర్! నాకు ఖాతరులేదు బ్రదర్. ......" రాజు గబుక్కున ఆగిపోయాడు - రామారావు నివ్వెరపాటు చూసి. మెల్లిగా వెనక్కి తిరిగాడు సుందర్రావు నించున్నాడు వెనకాల - మాటామంతీ ఆడుకుంటున్న లైలా మజ్నూలమధ్య దిగిన లైలాతండ్రిలా మళ్లే.

వీర్రాజు ఎందుకయినా మంచిదని ముందుకు జరిగి గిర్రున తిరిగి సుందరంవంక చూశాడు.

సుందరం ఆజానుబాహుడు. పాల్ రాబ్సన్ గొంతుక

"గోడలికి చెవులేకాదు. మనుషులు కూడా మొలుస్తారు తెలుసా?" అన్నాడు గంభీరంగా నడ్డిమీద చేతులు వేసుకుని అపరాధ పరిశోధకుడు అజయ్‌బాబు పోజులో-

(ఇంకావుంది)


## తెలుగు ఆంగ్లభాషా బోధిని




తెలుగు చదువతెలిసినవారెల్లరు ఈపుస్తకంతో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషుభాష సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను, వుత్తరప్రత్యుత్తరాలు జరపను నేర్చుకోవచ్చును. ఒకపెద్దక్యాలికో బైండు పుస్తకం రు. 5/- వి. పి. రు. 1-2-0.

**కొక్కోకము:** ఇది అసలైన కొక్కోక గ్రంథము. ఫోటోలతో నున్నది— రు. 1/- వి. పి. రు. 0 12-0.


Vani Book Depot. P. B. No. 239, Madras-1.



మీ నిత్యావసరములకు కావలసిన ఆముదము, తేనె, పండ్లపొడి, ఫినాయిలు, యూకలిప్టస్ ఆయిలు సప్లయిలకు:

**శ్రీ వత్స, మద్రాసు-30.**








**56** Persons are awarded prizes in our Competition No. 45 —1st prize 12, 3rd prize 27 and 4th prize 17 persons. Full particulars are sent against 0—4—0 annas stamps

## గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628.

పోటీ నెం. 47

RAISING COMPETITIONS

SET B NO 45 1/23 TO 1/38-522

| | | | |
|---|---|---|---|
| 130 | 133 | 132 | 127 |
| 123 | 136 | 137 | 126 |
| 135 | 124 | 125 | 138 |
| 134 | 129 | 128 | 131 |

We hereby certify that the above is the solution to original deposited with us by Raising Competitions No 45 on 21/7/55 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd

V. Ramanadhan


Agent / Manager

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును. ప్రథమ బహుమతి అల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500 మూడవ బహుమతి మొదటి ఒక. లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబరు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

**ఆఖరు తేది 12-9-55**  **ఫలితములు 27-9-55**

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు. 10/-.

490



సాల్వ చేయవలసిన విధానము:—ఈ చదరములో 115 నుండి 130 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలూ అడ్డముగా ఎటు కూడినా 490 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారమునకు జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తనపేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు, చట్టబద్ధమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోస్టులో ఫలితములలిస్టు పంపబడును. మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

**THE RAISING COMPETITIONS No. 47, 28, (3) Thandavaraya Gramani St., MADRAS-21.**



# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

(గత సంచిక తరువాయి)

రామారావూ వీర్రాజూ మాట్లాడలేదు. లేచినిలుచున్నారు. ఇంటికెళ్ళిపోతూన్నట్టు.

"ఆగండి"

ఆగారు. సుందరం వీర్రాజు దగ్గర కొచ్చాడు. స్కూల్లో దువ్వెన తీసుకున్న పద్ధతిగా వీర్రాజు జేబులోవున్న ప్రేమలేఖ తీసుకున్నాడు హుందాగా.

"ఏయ్!" అన్నాడు వీర్రాజు.

రామారావు కొంచెం ధైర్యం తెచ్చుకుని "ఇదేం సినిమాలో వేషం వేసినట్టుకాదు. ఆ ఉత్తరం ఇచ్చెయ్యి. లేపోతే మావీధికిరా తన్నిస్తా." అన్నాడు.

సుందరం గంభీరంగా నవ్వాడు. సినిమా వేషంలాగ కనుబొమ్మలు పైకెత్తాడు. పెదిమలు వంకరతిప్పాడు. "ఏడిశారు. మీ సంగతంతా విన్నా. దొంగరాముడిచేత సుబ్బిశెట్టి వాళ్లని తన్నించింది మీరేనని అందరికీ చెప్పేసి - శెట్టి వాళ్ళకి చెప్తా. శెట్టి ఇక్కడ ధాన్యం కొనడు. రైతులంతా మిమ్మల్ని చితక్కొట్టేస్తారు" అన్నాడు పావకాళంగా.

వీర్రాజు తలగోక్కొని తిప్పలు పడుతున్నాడు ఏదో జ్ఞాపకం చేసుకోడానికి.

రామారావు తల వంచుకున్నాడు.

సుందర్రావు ధైర్యం ద్విగుణీకృతమైంది. "పైగా సీత రాసిన ఉత్తరం నలుగురికీ చూపిస్తా. కరణంగారూ, ఆయన మనుషులూ నిన్ను తంతారు వేరె - రైతులు కాకుండా"

రామారావు కొంచెం ఆలోచించాడు. "సుందరంగారూ. మీరు విధవ్వేషాలేస్తే, మా ఫ్రెండు సినీభాయ్‌గారు చెప్పిందంతా అందరికీ చెప్పేస్తా. మీకు కుదిరినసంబంధం చెడకొడతా" అన్నాడు మర్యాదగా.

"ఏడిశారులెండి రామారావుగారూ. మీ ఆశ అదే అని నాకు తెలుసుగాని. తాంబూలాలు ఇచ్చుకున్నాం. ఇక మీరు చేసేది ఏంలేదు. సినీభాయ్‌ని నేను ఊరిచివరే కలుసుకుని పంపేశా. మీ మాటలు ఎవరూ నమ్మరు" అన్నాడు సుందరం సాదాగా.

రామారావుకి బిక్కమొహం పడింది.

"రైలుఛార్జీ లెక్కడివి?" అన్నాడు వీర్రాజు కుతూహలంకొద్దీ.

"వీర్రాజుగారూ. మీరు పరమరౌడీలు. ఊళ్లోకి పెద్దమనిషి వస్తే వాడిని వెళ్లించి రహస్యాలు చెప్పించడం పెద్దమనుషుల పని కాదు. నాకుకల్చర్ ఉంది కాబట్టి ఊరుకున్నాగానీ - ఈపాటికి మిమ్మల్ని చావకొట్టేవాణ్ణి."

రామారావుకి ఒళ్లు మండిపోయింది.

"అండీ ఎందుకండీ అండీ. బండీసి. ఓపక్క తిట్టిపోస్తూ మళ్ళీ అండీ ఎందుకూ, కొట్టండి. ఏమాత్రం కొడతారో - ఊ బెదిరిస్తున్నారు" అన్నాడు ఉరుముతూ.

"రామారావుగారూ - మీరు నాతో ఓడిపోయారు. మీమీద కోపంలేదు నాకు. మీరేమన్నా ఊరుకుంటా. అట్టే ఎక్కువగా మాటాడితే నిజంగా తంతా. నాకు చాలా బలం ఉంది. చెన్నపట్టణంలో పలుకుబడి వుంది. అందుకని పూర్తిగా తగ్గిపోండి. నేను మాట్లాడేది వీర్రాజుగారితోనే. ఆయన నాకథదండోరా వేస్తానంటున్నాడు. ఏమయ్యా. వేస్తావా - నీ ఉత్తరం బయట పెట్టేస్తా. జాగ్రత్త. నోరు మెదిపావంటే జాగ్రత్త. అవతలనించీ మీరు మాట్లాడిందంతా విన్నా. జాగర్త."

"ఏవయ్యోయ్ సుంద్రాప్. మిడిసిపడిపోతున్నావ్. తెల్లారేసరికి నిన్నేంచేయి

★ ముళ్ళపూడి వెంకటరమణ ★

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

స్తానో చూడు" అన్నాడు రామారావు కర్కశంగా.

వీర్రాజు ఇంకా బుర్ర గోక్కుంటున్నాడు సుందరంవంక చూస్తూ.

సుందరం గసిరాడు "ఎందుకోయ్. నా వంక అలా మిటకరించి చూస్తావ్. తెగులు తగిలిన కోడిలా?" అన్నాడు.

"ఆఁ! యురేకా! కోడి! కోడి!" అని ఒక్క గెంతువేశాడు వీర్రాజు. దీపం వెలిగించిన గదిలాగా ధైర్యసాహసాలతో, ఉత్సాహంతో వీర్రాజు భౌతికశరీరం ఆపాదమస్తకం నిండిపోయింది. దాంతో రక్తానికి చోటులేక తన్నుకుంది. అందుకని వీర్రాజు తాగిన కోతిలా ఆడిపోయాడు. సుందరం నివ్వెరబోయి నోరుతెరిచాడు—వీర్రాజు అమాంతం అంజనేయుడవడంచూసి. అయినా ధైర్యం చిక్కబట్టుకుని కొంచెం దబాయించాడు.

"ఈ వెధవ్వేషాలు నాదగ్గర కుదరవు నేను సినీభాయ్‌లాగ మోసపోయేవాడిని గాను. ఈ ఉత్తరం అందరికీ చూపించేసి, దొంగరాముడిచేత పెద్దమనుషుల్ని తన్నించారని దండోరావేసి కనిష్టీబుని తీసుకురావడం చేసితీరతాతప్పదు" అంటూ.

వీర్రాజు కొంచెం కుదుటపడి శత్రుసంహారాని కుపక్రమించాడు. "రాముడూ! ఏదెంత ఖలుడురా! పల్లెటూరి వారిని మోసంచేసి సినిమావెలిగిస్తాట పట్నంలో... హుఁ!" అన్నాడు.

"సినిమాకాదు. టెలివిజన్ తీయమను మన కొండుగానీ సుబ్బలక్ష్మి నాన్నకి టోకరా ఇచ్చాడురా! తప్పుకాదూ" అని కూడా అన్నాడు. ఇంకా ఇలా అన్నాడు "ఆఁ! తప్పుకాదూ పైగా ఇటు సీతకి ఉత్తరాలు రాస్తాడూ! అన్నా! గోపాలకృష్ణుడనుకొన్నాడు కాబోసు"

రామారావుకి వీర్రాజు ధోరణిచూస్తే కొంచెం ధైర్యంచిక్కింది "మరే! వీళ్లంతా గోపికలనుకొన్నాడు కావును" అన్నాడు.

"మరే! మనమంతా లేమనుకున్నాడు కాబోలు!"

"ఔనౌను. ఉన్నా చవటలం అనుకున్నాడు కామోసు!"

సుందర్రావు కిదేమీ అంతుబట్టలేదు. అనుమానంతో మెడ టకాటకా ఎడాపెడా తిప్పేసి ఇద్దర్నీ చూస్తూ ఇద్దరి మాటలూ వింటున్నాడు.

"వెధవ" అన్నాడు వీర్రాజు.

"దవట" అన్నాడు రామారావు పుంజుకుని—సుందరంవంక చూస్తూ.

"రాడీ"

"రాస్కెల్"

"గూస్"

"గాండర్"

"హార్స్"

"షేర్"

"మూన్"

"ఉమన్"

"బోయ్"

"గరల్"

"ఒరేయ్! రాజా. అరు. మనం గ్రామర్ చదివేస్తున్నాం"

"ఏమిటిదంతా. మిమ్మల్ని గుడిగోపురం మీదకి విసిరేస్తా" అన్నాడు సుందరం.

"దుర్మార్గుడు" అన్నాడు వీర్రాజు.

"దుర్జనుడు" అన్నాడు రామారావు.

"దుష్టుడు"

"దుర్మతి"

తరవాత ఇద్దరికీ తెలుగు మాటలు జ్ఞాపకం రాలేదు.

"ఆఁ!...ఖలుడు" అన్నాడు వీర్రాజు.

"మరే—ఖలుడు" అన్నాడు రామారావు.

"ఒరేయ్ రాముడూ—నీకు ఖలుడు పద్యం వచ్చురా"

"ఏ ఖలుడురా?"

"అదే—ఖలునకు నిలువెల్ల విషము..."

"అదా—మొదలు జ్ఞాపకం లేదు. 'సుమతీ' అని చివర్నొస్తుంది."

సుందరానికి జ్ఞాపకం ఉంది. కానీ చెప్పలేదు.

వీర్రాజుకి కొంచెం జ్ఞాపకం వచ్చింది: "తలనుండు విషము ఫణికిని వెలయంగా డడ్డడ నవన డడడా నానా చివరని ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ—గదరా రావుడూ?" అన్నాడు.

"మరే! నిలువెల్ల విషము"

"ఖలు డెంత పవర్‌ఫుల్ తెలుసా. అమధ్య ఓ ఖలుడ్ని ఓ తేలు, ఖలుడన్న సంగతి తెలీక కుట్టిందట—అంతే—ఖలునకు నిలువెల్ల విషముగదూ చారువచ్చింది. అలాగే ఓ పాము. ఇంకా అలాగే నల్లులు, దోమలు..."

"వీర్రాజూ! జ్ఞాపకం ఉంచుకోరోయ్! సినిమాహాలులో నల్లులు సమృద్ధిగా ఉండడం లేదు ఈమధ్య. మ్యాటనీకి వదలిన నల్లులు ఆరుగంట్లాటకల్లా ఛస్తున్నాయట. ఎందుకో తెలీక ఇన్నాళ్ళూ గిలగిల్లాడా. ఈ పన్ను చేసేవాళ్ళూ కొంపలు తీసేవాళ్ళూ బ్లాక్‌మార్కెట్ చేసేవాళ్లూ, మతిస్థిమితం కోసం అని అస్తమానూ సినిమాల కెళుతున్నారు. ఆ నల్లులు తెలీక వాళ్ళని కుట్టి అమాంతం ఛస్తున్నాయి - విల్లేనా రాయకుండా"

"అలాగే - రిసెర్చి బుక్కులో రాసుకుందు గానిలే. ఒరేయ్ రాముడూ దోమల గురించికూడా ఓ పుస్తకం రాయరా. బంగారయ్యగారింటిదగ్గర ఇపుడు కొంగడా వేసి వెతికినా దోమల్లేవుట. నీలాటి రేవులోనూ రచ్చబండదగ్గరా ఇదే చెప్పుకు విస్తు




చర్మపు బాధలన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు


దిసౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.



పోతున్నారు అబాలగోపాలం. దోమలు ఎందుకు లేవు తెలుసా? వీడు—ఈ ఖలుడు అయిన సుందరంగాడు అక్కడ పడుకుంటున్నాడుగా. అమాయకపు దోమలు ముందూ వెనకా చూసుకోకుండా గొర్రెల మంద గోతిలో దూకినట్లు, వీడిమీదపడి కుట్టేశాయి. తారున మరణించాయి"—

"హయ్యబాబోయ్!" అన్నాడు రామారావు.

తరవాత ఇద్దరికీ ఏం మాట్లాడాలో—తోచలేదు. సుందరం ఉగ్రనరసింహంలా వున్నాడు. మాటలన్నీ పూర్తవగానే తన్నేవాడిలా కనబడ్డాడు. పళ్లు పటపట కొరుకుతున్నాడు.

మాటలవగానే అమాంతం వీర్రాజు కాలరు పట్టుకున్నాడు. "ఎందుకు నన్నిలా అన్నావ్? నిన్నిప్పుడు—చావ బాది డొక్క చీల్చి డోలు కట్టేసినా పాపం వుందా?"

రామారావుకి జ్ఞానోదయం అయింది. నిజమే! ఎందుకు వీణ్ణిలా చెడ తిట్టినట్టు. ఏ ఆసరా చూసుకుని? వీర్రాజు పేలుతుంటే తనూ పుంజుకున్నాడు. ఇపుడు గ్రంథం ముదిరింది.

వీర్రాజుకి మాత్రం ఒక ఆసరా వుంది. అది చూసుకునే ఇంత స్వేచ్ఛగా తిట్టాడు. తీరా సుందరం కాలరట్టుకునేటప్పటికి అది కాస్తా మర్చిపోయాడు.

వీర్రాజు బిక్కమొహం పెట్టి బాధగా చూశాడు సుందరంవంక.

రామారావు కొంచెం ఆలోచించాడు.

"ఏవండోయ్ సుందర్రావుగారూ. మనం గుడి వెనక్కెళ్ళి పోట్లాడుకుందాం రండి. జనం వచ్చే వేళయింది" అన్నాడు అణుకువగా.

సుందరం వినిపించుకోలేదు. వీర్రాజు కాలరు పట్టు బిగించాడు.

"చెప్పు! ఎందుకలా చూస్తావు తెగులు తగిలిన కోడిలాగు?" అన్నాడు.

వీర్రాజుకి మళ్ళీ ఆంజనేయుడంత బలం వచ్చింది. "కోడీ! పకోడీ!" అన్నాడు. ఒక్కసారి గింజుకుని సుందరం పట్టు వదిలించుకున్నాడు. రెండడుగులు వెనక్కి వేశాడు కాలరుమడత సర్దుకున్నాడు. ఆతరువాత చేతులు కట్టుకుని గంభీరంగా నోటి చివర నించీ చిన్న నవ్వు నవ్వుతూ నించున్నాడు.

సుందరం ఓ అడుగు ముందరకేశాడు.

వీర్రాజు చలించలేదు. "ఆగరా! పకోడీ! ఆగాగు!" అన్నాడు.

అంతే - సుందరం బాలనాగమ్మకథలో బాలవర్ధిరాజు తండ్రిలా రాతిబొమ్మ అయిపోయాడు.

వీర్రాజు సగర్వంగా నవ్వాడు.

రామారావు విస్తుపోయాడు ముక్కుమీద వేలు వేసుకుని.

"హుఁ!" అన్నాడు వీర్రాజు తన కాలరుని బొటనవేలూ చూపుడువేలు మధ్యా ఇస్త్రీ చేస్తూ—జూలు సవరించుకుంటూ. "పకోడీ కథంతా నాకు తెలుసులేవోయ్! పకోడీల ముసిలీ దాని తమ్ముడూ మాయింటి కొచ్చారు—హుఁ" అన్నాడు.

"పకోడీ ఏమిటి? పకోడీ గికోడీనీ?" అన్నాడు సుందరం. అప్పటికే అతను గాలి తీసిన బుడగలా, పాడుపడిన కొంపలాగా, పిల్లలు లేని ఇల్లులా, గుడిలేని ఊరులా కళావిహీనవదనుడయిపోయాడు. జబ్బుపడి పథ్యం పుచ్చుకోబోతున్నవాడిలా మొహం పెట్టాడు.

వీర్రాజు గాంభీర్యం వహించాడు. "నాకు నీ పకోడీవ్యవహారమంతా తెలుసు. కంతతొవచ్చు. ముసలమ్మని తెచ్చా. వెధవ్వేషాలేస్తావో - మాన్తావో చెప్పు."

పశ్చాత్తప్తుడయిన ఖూనీకోరులా తలవంచుకొని "వెయ్యను" అన్నాడు సుందరం.

"ఏవిటి వెయ్యవు?"

"వెధవ్వేషాలు"

"వెధవ్వేషాలు ఏం చెయ్యవ్?"

"వెధవ్వేషాలు వెయ్యను.

"ఎప్పుడు?"

"ఇంకెప్పుడూనూ"

"మరేం చేస్తావు?"

"మీరు చెప్పండి"

"అయితే ఆవుత్తరం ఇలా ఇచ్చెయ్యి" సుందరం బహు మర్యాదగా ఇచ్చేశాడు.

"కూర్చో" అన్నాడు వీర్రాజు.

సుందరం కూర్చున్నాడు.

వీర్రాజుకూడా కూచున్నాడు.

"సుందరం - నువ్వు మంచివాడివని నాకు తెలుసు. నువు చెడిపోతే నాకు పోయేదేం లేదు. కాని హఠాత్తుగా ఊడిపడి ఇక్కడ నీ పని కానిచ్చుకోడానికి రాజకీయాలు తయారుచేసి మాకు ఆటంకం వచ్చావు. అందుకని ఇంత గొడవ జరిగింది"

"నిజమే. తప్పే"

"తప్పూ ఒప్పూ మనం కాదు చెప్పేది"

"అవును. మనం కాదు చెప్పేది"

"నిజం దేవుడు చూస్తాడు. నే చెప్పే దొకటుంది. మనం శత్రుత్వం వదులుకుందాం. నువ్వు సుబ్బలక్ష్మిమీద ఆశ వదులుకో. మనం స్నేహితులవుదాం. నీకు శక్తి వుంటే మా బంగారయ్యదగ్గ వెయ్యికాదు. పదివేలు తీసుకో. ఒకటి కాదు పదిసినిమాలు తియ్యి. అది నీయిష్టం. నీవి గాలిమేడలో గట్టి మేడలో నీకే తెలియాలి. నీఇష్టం. ఎటొచ్చీ కల్లబొల్లి కబుర్లాడి వెధవ్వేషాలెయ్యకు."

"కాదులెండి" అన్నాడు సుందరం తలవంచుకుని.

"ఏమిటికాదు?"

"అదే - నేను సినిమాలు తియ్యదలచుకోలేదు.

"ఏం - నాటకాలాడిస్తావా?"

"చచ్చిన పాముని ఇంకా బాదకురా రాజూ" అన్నాడు రామారావు కలగజేసుకుని. అంతలోకే నాలుకకరచుకొన్నాడు తేలిగ్గా - తప్పు గ్రహించుకుని. మసక చీకట్లో సుందరానికది కనబడలేదు.

వీర్రాజుకిమాత్రం వినయంగా జవాబిచ్చాడు సుందరం. "అది కాదండి - సినీభాయ్ నాకు టోకరా ఇచ్చాడండి" అన్నాడు.

"బ్రదర్! - ఇంక నువ్వు నన్ను అండీ గిండీ అనక్కర్లేదు. ఏమోయ్అను - చాలు మనం ఫ్రెండ్సయిపోయాం"

సుందరం సంతోషపడిపోయాడు. "ఇందాకా మీరు ఖలుడన్నారే. అది సరిగ్గా వాడికి సరిగ్గా సరిపోతుంది - ఆ సినీభాయ్‌కి"

"ఏంచేశా డేమిటి?"

"మీరు నాసంగతి సూచనగా చెప్పారటగా డబ్బు చులాగ్గా రాదని. దాంతోటి వాడు నాకనుమరుగ ఈ ఊళ్లో దీపంవంటి కుర్రాడికి టోపీవేసి మద్రాసు ప్రయాణం కట్టించాడండి. పైగా యీసంగతేం చెప్పకుండా నాదగ్గర రైలుచార్జీలు వదేసి పుచ్చుకున్నాడండి. ఊరిపొలిమేరలో చూద్దునుకదా అబ్బాయి నాయుడు


## గడియారం, వెలగలవస్తువులు రు 4/-లకే!!!



మనోహరమైన సువాసనగల మా పుష్పరాజ్ హేర్ఆయిల్ 4 సీసాలు రు. 4/-లకు కొన్నవారికి నూనెతో కూడా యీ క్రింది వస్తువులు పంపబడును. ఒక 200 అడుగుల ఫోకస్‌గల నికిల్ కేసు టార్చిలైట్, ఒక గోల్డుక్లిప్పు అమెరికన్ ఫౌన్‌టెన్ కలము, ఒక సిగరెట్ లైటర్, ఒక సన్‌గాగిల్సు కంటిఅద్దాలు, ఒక చేతిగుడ్డ, ఒక అందమైన చిన్న డోలి రిస్టువాచి, లేక ఒక నికల్ కేసు దిట్టమైన మిషనుగలిగి సరియైన గంటచూపే పాకెట్ వాచి. పోస్టేజి రు. 1-12-0. ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయాలి. వెంటనే ఆర్డరు చేయండి.

**Britania Store (D. 3) 103. Hari Ghosh Street, CALCUTTA.**

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

నారబ్బాయి బ్రంచి పెట్టితో సహా అక్కడున్నాడు. నిర్ధిని అడిగితే నిజం బయటపడింది. అక్కడి పెదవాళ్ళతో చేరాలాడి ఆ పైన మళ్ళీ ఇంటికొచ్చి నాయుడుగారిచేత సినిమాకి పెట్టుబడి పెట్టిస్తానంటే అక్కరాడు. చాలా శ్రీమాగా చెప్పాడు సరే కథవిని — వీరా సినీభాయ్-అయితే నేనూవస్తా. ఇక్కడ డబ్బు సాధ్యపడేట్టు లేదు. నాయుడిగా రబ్బాయి ఎలాగా పేపరు పెడతాడుగదా. ఎలాగా ఫిలింతీస్తాడుగదా, నేను ఆ పేపరులోనూ, ఆ సినిమాకీ కథా అదీ రాస్తానన్నా ఆపళాన, వాడు నన్ను పురుగుని చూసినట్టు చూసి, పురుగు నవ్వినట్టు నవ్వి— చిన్నపట్నంలో మాకు కవులే తక్కువనూరా పైగా నేను లేనా నీకన్నా బాగారాస్తా అంటూ నీ మొహం—నువ్వేం రాస్తావ్ అన్నాడండి. కాకే, ఆనాటితో నే కిందటివారం వన్నా నా కవిత్వాన్ని తెగటాగిడా ఉండి......"

"భావుంది" అన్నాడు వీర్రాజు నిట్టూర్చి.

"నేను మళ్లా మద్రాసెళ్ళి నా వుద్యోగంలో నేను చేరదలచుకొన్నానండి"

"అక్కడ ఉద్యోగంవుందా మీకు?" అన్నాడు రామారావు.

"ఆఁ! మందులకంపెనీలో సేల్సుమెన్ని. ఉందా యాభైఇస్తారు.

"బ్రదర్ — ఇవి కాళ్లుకావు—చేతు లనుకో" అని సుందరం భుజాలు పట్టుకున్నాడు వీర్రాజు" నిన్నుగురించి నేనింకా జోత్తిగా భండాలంగా మాట్లాడా అంతా వినేవుంటావు. దయచేసి అవన్నీ చెరిపెయ్యి నీకసలు ఉద్యోగంకూడా లేదనుకున్నా" అన్నాడు.

"దానికేంలెండి మూణ్ణెల్లు సెలవపెట్టి సినిమాల్లో తిరుగుతున్నా. ఇంతకన్నా హీనంగా 'మాట్లాడతా రక్కడివాళ్లు. మాటలు దులిపేసుకుని మర్చిపోవడం అలవాటయిపోయిందండి" అన్నాడు సుందరం తల వంచుకుని.

రామారావుకీ వీర్రాజుకీ మాట్లాడ బుద్ధెయ్యలే-బాధవల్ల.

"మద్రాసు ఎప్పుడెళతారు?"

"నాకంతా అయోమయంగా వుంది. చేతిలో గవ్వలేదు. ఈసినీభాయ్ నిమాశాక బాబయ్య (బంగారయ్య)కి నామీద అనుమానం తగిలింది. రైలుచార్జీలుకూడా ఇచ్చేట్టు కనబడ్డంలేదు"

వీర్రాజుకో చిన్న అనుమానం తగిలింది. "మరి ఇవాళ సినీభాయ్ ఛార్జి లెలా ఇచ్చావ్?"

సుందరం సిగ్గుపడ్డాడు. తలవంచుకుని రాతిసేల మీద బొమ్మలు గీశాడు చూపుడు వేలితో.

"ఫరవాలేదు. ఇష్టంలేకపోతే చెప్పొద్దు. మేమేం అనుకోం."

"అబ్బే! అదేం కాదండి. నాకు సిగ్గేస్తోంది వాడే-ఉన్నపళంగా వెళ్లాలి. రైలు ఛార్జీలు లేఅని పీకలమీద కూర్చున్నాడు. నాదగ్గర లేదు. ఎవరూ అప్పివ్వరు. అన్నా. వాడే అయిడియా ఇచ్చాడండి. -నాకలాటి ఊహేలేదు. జగన్నాథంగారిని అప్పుకింద అడిగి తెమ్మన్నాడండి."

"ఎవరూ? సుబ్బలితండ్రినే! మీ కాబోయే మావగారినే?" అన్నాడు రామారావు ఆశ్చర్యంతో.

"కాబోయే మావగారు కాదులెండి. ఇంక కాదు. ఇందాకలే పరువు కాస్తా పోయింది. నాకూ అంతకన్నా ఇష్టంలేదు."

"ఎలా అడిగావయ్యా - ఆయన దగ్గర ఆట్టే డబ్బుండదుకూడా!" అన్నాడు వీర్రాజు.

"ఏం చెయ్యనండి! ఈ సినీభాయ్ తందనాలాడి పోతున్నాడు. వచ్చీరాగానే మీతో నాపురాణం అంతా చెప్పేశాడు. ఇంకెవరితో చెప్తాడో అని భయం. పైగా మాబాబాయి ఓమూల తిసుకున్నాడు - వీడెవడ్రా అని. అందుకని - వాడే చెప్పాడు. రేపు పిల్లనిచ్చేవాడు వదటోయ్. ఆయన్నే ఓపాతిక రూపాయలిమ్మను. ఎల్లుండిచ్చేస్తానని చెప్పు. లేపోతే పెళ్ళికిచ్చే కట్నంలో అడ్వాన్సుగా జమ కట్టుకోమను - అన్నాడండి"


"సుబ్బల్ని అడగను నేను-వయసు!"

"అన్నాడండీ - ఆమాటా అన్నాడు - స్త్రీహృదయం. నీకు తెలీదు. డబ్బుకాదు - ప్రాణంకూడా ఇస్తుంది - అన్నాడు. నేనే తిట్టాను. సరే చివరికి చేసేది లేక పాతిక అడిగితే లోకువ అని మర్యాదకోసం ఓఏభై ఇవ్వండి - రేపు మావాడు పట్నం వెళ్ళగానే టెలిగ్రాం మనియార్డరు చేస్తాడు. ఎల్లుండిస్తా అని చెప్పానండి - సగం చచ్చి. పాపం ఆయన ముందు నివ్వెరబోయి, తమాయించుకుని - ఓ అరగంట తరవాత రావోయ్. అన్నారండి. నేను మాయింటికెళ్ళి లోపల కూచున్నా - ఆయనొచ్చాడండి మాయింటికి! ప్రాణాలెగిరిపోయాయి చెప్పేస్తాడేమోనని ఆయన పుణ్యమా అని అలాటివేం చెయ్యకండా 'బంగారయ్యగారూ. ఓ ఏభై వుంటే యివ్వండి ఎల్లుండిచ్చేస్తా' అని మాబాబాయిని అడిగాడు. మాబాబాయి నన్నే పిలిచి 'పిన్ని నడిగి ఓ ఏభైపట్రా సుందరం' అన్నాడండి. వీర్రాజుగారూ నాస్థితి ఆలోచించండి. పాడు మొహం వేసుకుని ఆడబ్బు లోపల్నించి తెచ్చి బాబాయికిచ్చా. బాబాయి జగన్నాథంగారికిచ్చాడు. పావుగంట తరువాత, పూర్తిగా చచ్చిపోయి, ఆయాభై ఆయనింటికెళ్ళి తీసుకున్నానండి. నేనేం అనుకుంటానో అని ఆయన ఎంతో నొచ్చుకుని 'ఏమోయ్ సమయానికి లేక మీబాబాయినే అడగాల్సి వచ్చిందోయ్. మరోలా అనుకోకు' అని ఎంతో ఇదైపోయాడండి. నాకు నిజంగా ఏపొచ్చింది. ఎలాగో బయటబడి సినీభాయ్ గాడికి పాతిక రూపాయలు చేతిలో పెట్టాను. ఉత్తరక్షణంలో వాడు నన్ను కొలదన్ని నాయుడుగా రబ్బాయిని లేవదీసుకుపోయాడు."

ఎవరూ మాట్లాడలేదు. అయిదు నిమిషాలు గడచిపోయాయి.

వీర్రాజే మెల్లిగా అన్నాడు—"నిజం చెపుతా. సుందరంగారూ — ఇందాకా మీరు శుద్ధ వెధవలూ, రౌడీలూ అనుకున్నా. ఇంత అమాయకులనుకో లేదండి. నిజంగా మీ స్థితి చూస్తే గుండె కరిగిపోతోంది. ఏం చెయ్యాలో తోచటం లేదు."

రామారావు తెగించి త్యాగం చేశాడు. "సుందరం బాబూ. మీరు నాఅంత అందంగాను ఉంటారు...ఆ. నేనీ మాట గట్టిగా చెప్పగలను. మీరు సుబ్బలక్ష్మిని వివాహం


లల్లూరాం అండ్ కో

(స్థాపితము 1928.)

ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కు బీరువాలు

* క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1

"శాంతి షోరూమ్ - మారుతి సినిమా ఎదురుగా..

చేసుకోండి. నేను సంతోషంగా వచ్చి శుభాక్షతలు వేస్తాను. ఆ. నేను ఇవాళ చెప్పే ఈ మాటలు హృదయంలోంచి వచ్చాయి సుందరంబాబూ." అన్నాడు.

"వీసు శరత్ బాబు కథ ఏదో తెలుగులో చదివొచ్చాడు. లేపోతే ఇలాటి వాక్యాలు రావు" అనుకున్నాడు వీర్రాజు మనసులో.

తపోభంగం చేయవచ్చిన అప్సరసని చూసి. సర్వజ్ఞుడూ సాధుమనస్కుడూ అయిన ఋషిపుంగవుడు నవ్వినట్లు సానుభూతీ, వైరాగ్యం సమంగా మేళవించి మెత్తగా జాలిగా బాధగా నవ్వాడు సుందరం.

వారధి కట్టిన సందర్భంలో ఉడత సాయపడ్డపుడు రాముడి ముఖం జ్ఞాపకం వచ్చింది వీర్రాజుకి.

"రామారావుగారూ— మీ ఔదార్యానికి నిజంగా కృతజ్ఞుణ్ణి. మీ హృదయం ఎంతగా ద్రవించిపోతోందో నాకు తెలుసు —కానీ ఇంకొక్క నిజం చెప్పేస్తే నా మనసు ప్రక్షాళితమవుతుంది."

"రామ రామ! వీళ్ళిద్దరూ నవలల్లోంచి ఊడిపడి సినిమాలో దూకబోతున్నారు" అని విసుక్కున్నాడు వీర్రాజు జనాంతికంగా.

ఇలాటిది పైకి గాని అంటే సుందర జాలిగా చూసి ఇద్దరూ ఒక్కమాటు తన్ని చితకొట్టి, మళ్ళీ ఎందుకొట్టామా అని సిగరెట్టు కాలుస్తూ వాపోతారని వీర్రాజుకి బాగా తెలుసు.

"అదికూడా చెప్పెయ్ - పెళ్ళయిపోయిందా ఇదివరకే?"

"ఇంకా లేదు. మా కంపెనీ మానేజరుగారమ్మాయి శాంతా నేనూ, ప్రేమించుకున్నాం. ఆయనా సరేనన్నాడు. ఇంతలో నేను సినిమాల గోలలోపడి సెలవు పెట్టి వాళ్ళకక్కనబడకుండా తిరుగుతూ ఇలా వచ్చా. ఈ సుబ్బులు సంబంధం యాదృచ్ఛికంగా తటస్థపడింది. సినిమా గోలకొద్దీ కట్నం గిడుతుందనే సాడు ఊహతో ఏదైతేనేంలే ఈ పిల్లనే చేసుకుందామని నచ్చేసుకుని సిద్ధపడ్డాను. కాని శాంతకు చేస్తున్న ద్రోహం మానవాధమునిలా ప్రవర్తించిన నాయొక్క మనస్సుని పీకుతూనే వుంది."

"రైకో! ముందు మీరు మద్రాసెళ్ళి ఉద్యోగంలో చేరి హాయిగా పెళ్లాడెయ్యండి. మావాడు సుబ్బులుకోసం తపస్సు చేస్తున్నాడు. ఏదయితేనేంలే - మీ మావ చెప్పినట్టు కరణంగారమ్మాయి సీతని చేసుకోరా బడుద్ధాయీ అంటే చచ్చినా కుదరదంటున్నాడు సరే కదా అని దరిమిలాను సీతా నేనూ పరస్పరం హృదయాలు అంకితం ఇచ్చుకున్నాం. - అన్నట్టు నువ్వు సీత కెందుకు ఉత్తరం రాశావ్?" అన్నాడు వీర్రాజు.

"మీరు మన్నించాలి. రెండు మూడు సార్లు వాళ్ళింటికెడితే ఆ పిల్ల అదోలా చూసింది. కుడీ ఎడమా ఆలోచించకుండా లెటర్ రాశా. తరవాత సంగతి మీకు తెలిసినదే."

వీర్రాజు ముసిముసినవ్వు లొలకబోశాడు. "సీత చాలా తెలివయినదండీ. ఇంకొకత్తె అవుతే వడికుప్పెక్కి ఆడిపోయి మీపరువూ తనపరువూ నట్టేటకలిపేదే — అచ్ఛా - ఇపుడు మనం ఫ్రెండ్స్ అన్నమాటేగా. మీరు రేపేనా మద్రాసెళ్లటం - ఎన్నికలెల్లుండిగాబట్టి ఆగుతారా?"

"చెప్పాకదండీ - మా బాబాయ్ డబ్బులు విడిశ్చేట్టు లేడు. పైగా జగన్నాధంగారికి నేను బాకీ" అంటూ నసిగాడు సుందరం.

"సుందరంగారూ" అని గొంతు సవరించుకున్నాడు రామారావు.

"ఏం లేదు. ఒకటి చెబుతా వినండి మీకు లేప్పొద్దున్న నేనో డబ్భైఅయిదురూపాయ లిస్తా. మీదగ్గర పాతిక వుందిగా! మొత్తం వంద అవుతుంది. ఏభై జగన్నాధంగారికిచ్చెయ్యండి. ఏభై చేతులో వుంచుకోండి. ఎల్లుండి ఎన్నికలదాకా వుండి బంగారయ్యగారు గెలవడానికి ప్రచారం చెయ్యండి బాగా. ఆయన్ని గెలిపించి మరీ రైలెక్కండి" అన్నాడు రామారావు.

సుందరం సంతోషం పట్టలేకపోయాడు. "నేను మొహమాటం లేకండా మీరిచ్చే అప్పు పుచ్చుకుంటున్నానని ఏం అనుకోకండి. అయితే ప్రచారంఅంటారా - మీరు స్నేహితులు కాబట్టి మీ మావయ్యగారు ఓడటం నాకిష్టంలేదు. ఉత్తమమార్గం ఏమిటంటే లేపే రైలెక్కేయటం"

వీర్రాజు విరగబడినవ్వాడు. "వాళ్ల మావ సంగతి నీకు తెలీదు సుందరం. ఆయన వాళ్లింటికి మొగదిక్కు. ఉద్దండుడు. ఆయనగాని గెలిచాడా కరణంగారమాంతం జలగలాపట్టుకుంటాడు-రామారావుకి తన కూతుర్నివ్వడానికి ప్పించమని. ఆ ఒప్పందమీ కేం ఆయన వీళ్ళమావకి ఓట్లేయిస్తున్నాడు. అదే జరిగితే సీత నాకు దొరకలేదని నేనూ, తన నెత్తిన పడిందని వీడూ ఏడిచి చచ్చిపోతాం. మీకు ఈవూరి రాజకీయాలు తెలీవు. వీళ్ళ మావయ్య ఓడడమే మాపవిత్రాశయం. జీవితాదర్శం" అని స్పష్టపరిచాడు.

సుందరం కొంచెం ఆశ్చర్యపడ్డాడు. "సరేలెండి అదయితే సులభమే. ఇప్పటికే చాలామందిని మంచిచేసుకున్నా. వాళ్లంతా నేను సినిమాలో పెద్దవాడినని భ్రమిస్తున్నారు. అంజలి, భానుమతి, నాగేశ్వర్రావు, సావిత్రి వాళ్లందరి యిళ్లూ మావీధిలోనే ఉన్నాయనీ, ఇక్కడ వీళ్ళతో మాటాడేసినట్టే అక్కడ వాళ్లతో మాటాడేస్తాననీ, యన్. టి. రామారావుని



# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

స్వయంగా సొంతచేత్తో మట్టుకున్నానని చెప్పా. బస్తీవాళ్లలా వేపాలిప్పించమని వాళ్ళడగలేదు కానీ నేనంటే గౌరవం ఉంచారు లెండి" అన్నాడు.

"అచ్ఛా! రైట్! నువ్వింక వెళ్లు సుందరం రేప్పొద్దున ఈసరయ్య హోటలుకిరా. డబ్బు సిద్ధం చేస్తాం." అన్నాడు రామారావు. సుందరం వెళ్లిపోయాడు.

రామారావూ వీర్రాజూకూడా ఇళ్ళకి బయల్దేరారు. చీకట్లో సిగరెట్లు కాల్చుకుంటూ.

"భలే రోజురా!" అన్నాడు వీర్రాజు విలాసంగా.

"ఔనుగాని ఇంత పొగరుమోతునిపిల్లిలా చేశావుగదా-ఏమిట్రా ఆపకోడీమంత్రం?"

"చెప్తే మజాలేదు"

"ఏడిశావు చెప్పు చెప్పు"

"ఇందాకా పెద్దమనుషు లొచ్చారన్నానే - అందులో సుబ్బిశెట్టి లేడూ - సుబ్బిశెట్టి - ఈసరయ్య హోటల్లో కూచుని ఈ సుందరాన్ని సినీభాయ్‌నీ చూసి కంట్రాక్టరుతో చెప్పుతున్నాడు. నే విన్నా. ఈ సుందరం నాలుగేళ్ల క్రితం బాబ్జీ హాలులో పకోడీ లమ్మేవాడట! పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని - వీడికి చిన్నప్పటినుంచీ పాఠశాలకన్నా సినిమాశాల లంటే అభిమానం మెండు. నాడియావారి వాడియా నాటినుండి ఎడతెరిపి లేకుండా సినిమాలు చూసేవాడట. రోజూ వెళ్ళడానికి డబ్బు లెవరిస్తారు? అందుకని ఓ పకోడీల మామ్మ తాలూకు మనవడితో నేస్తం కట్టాడట. వాడు మామూలుగా హాలులో పకోడీ లమ్మే వాడన్న మాట. వీడి సినిమా ఉబలాటం కోసం ఓ చిన్న జంగిడిలో పది జంతికలూ పదమూడు పకోడీలూ వేసి సుందరానికిస్తే ఆ జంగిడి చూపించి వీడు హాల్లో దూరేవాడట. గేటు కీపరు చూస్తున్నపుడూ, సినిమా మధ్యలో హాలు సాంప్రదాయం ఆనవాయితీ ప్రకారం కట్ అయిపోయి దీపాలు వెలిగినపుడూ ఇంటర్వెల్‌లోనూ అమాంతం లేచి నుంచుని 'పకోడీ' అని ఓ గావు కేకేసి చటుక్కున కూచునేవాట్ట. సరే వాడిదగ్గర కొన్నవాళ్లు కొనేవారు. వీడు సినిమా చూసేసేవాడు."

"కుర్రాడు గాబోలు అప్పుడు!"

"కుర్రాడేం తెగులు. పదిహేడేళ్లుట అప్పుడు - సుబ్బిసెట్టి చెప్పాడు. అక్కడిలో అయితే బాగానే వుండేది. అమ్మగా వచ్చిన అణా బేడా, ముసలమ్మ ఇచ్చిన పకోడీలూ జంతికలూ చాలా భాగం, వీడే తినేసేవాడట. అదంతా ముసలమ్మ లెక్క కట్టింది. అప్పు బాగా నాలుగైదు రూపాయలదాకా పెరిగిందట. ఇంతలోకే ఓ నాడు వీడు ఇంకో కుర్రవాడితో లాలూచీ అయి, ముసలమ్మ ఇంట్లోంచి పాతిక రూపాయలు కొట్టేసి మద్రాసు చెక్కేశాడు. నాటికీ నేటికీ పత్తాలేడట. ముసిల్దీ దాని మనవడూ ఇంకా బతికేవున్నారు - వాడు కనబడితే తందామన్న. అభిలాషతో అందికే వాడికి నే నిందాక పకోడీల ముసల్ది వచ్చిందనగానే హడలెత్తి పిల్లికూనయి పోయాడు పాపం."

రామారావు చప్పగా నవ్వాడు.

"అనవసరంగా చాలా హింస పెట్టావు పాపం....సరేలే అంతా మన మేలు కోరకేనన్నారు. ఈ పకోడీలగోలలేపోతే కథ అడ్డం తిరిగేది."




"మర్చిపోయాం - అవునుగానీ ఓరి రామం దవటా - సుందరానికి తెల్లారేసరికి డబ్భై అయిదురూపాయలిస్తానన్నావు. ఎలా తెస్తావురా" అన్నాడు వీర్రాజు హఠాత్తుగాఆగి.

రామారావు నిశ్చలంగా జవాబిచ్చాడు. "వాడు నా కోసం సిడ్నీ కార్టనంత త్యాగంచేసి సుబ్బల్ని వదిలేస్తున్నపుడు, నేనీమాత్రం సాయం చెయ్యద్దురా? వాడలా చెయ్యకపోతే నేను సీతని చేసుకుంటును సీనోట్లో కరక్కాయపడి ఉండును. మన తల తాకట్టుపెట్టైనా వాడికి డబ్బివ్వాలి"

"నాతల తాకట్టు పెట్టక్కర్లే - కావలిస్తే నీతలే పెట్టుకో" అన్నాడు రాజు.

"లాభంలే. నాది పనికిరాదు. ఇపుడు నీతలే తాకట్టుపెడుతున్నా. ఆట్టే గోల చెయ్యకు. సుందరం మళ్లా నెల్లాళ్ళలో డబ్బు పంపెయ్యగానే విడిపించేద్దాం"

"నన్నా?"

"నీతలకాయని - నీ క్కావాలని మా అమ్మని అడగబోతున్నా. నోరు మూసుకు చూడు" అన్నాడు రామారావు నవ్వుతూ.

వీర్రాజేదో అనబోయాడుగానీ ఇల్లుదగ్గర కొచ్చేశారు.

రామారావు తల్లి గుమ్మందగ్గర కూచుంది.

"ఎక్కడికెళ్లావురా నాయనా. అర్ధరాత్రయినా పత్తాలేవా? ఎలాచావనురా-" అంటూ లేచిందావిడ.

"లోపలకి పదమ్మా. అర్జెంటుగా మాటాడాలి" అన్నాడు రామారావు గంభీరంగా.

పట్టెంట కూచున్నాక సంగతి చెప్పాడు "వీర్రాజుకి తలతీసే ప్రమాదం వచ్చింది. అందుకని అర్జాంతరంగా వంద రూపాయలు కావాలి. మళ్ళా నెలాఖరునాటికి ఇచ్చేస్తాడు." అన్నాడు టూకీగా వ్యవహారదక్షుడల్లే.

"అయ్యో! దానికేం. ఆమాత్రం సాయానికేం బాబూ. మీ అమ్మ నాకు తెలీదా ఏం. ఇబ్బందొచ్చినపుడు..."

"అది కాదమ్మా. వాళ్లమ్మకి తెలీదు. పట్నంలో పని ఇది. వీడి పరీక్షకి మార్కులు తక్కువొచ్చాయి. వంద రూపాయిలిస్తే పాసైపోతాడు. తరవాత వాళ్ళమ్మకి మెల్లిగా చెప్పి నీకు బాకీ తీరుస్తాడులే. ఇపుడు నీకూ నాకూ తప్పితే మూడో చెవిని పడరాదు."

రామారావు తల్లి రెండు నిమిషాలసేపు తలవంచుకుని ఆలోచించింది. "సరే అలాగే నాయనా—" అంటూ లేచి ఇనప్పెట్టె తెరచింది. పది పదులు లెక్కపెట్టి రామారావుకిచ్చింది. రామారావు మళ్ళీ లెక్కెట్టి రాజుకిచ్చాడు. అంతవరకు కొయ్యబొమ్మల్లే ఈ నాటకం చూస్తున్న రాజా

డబ్బు చేత్తో పుచ్చుకుని "మీ మేలు మర్చి పోనండి పిన్నిగారూ. సంకురాత్రిలోగా తిరిగిచ్చేస్తా" అంటూ లేచాడు. రామారావు సుమ్మందాకా దిగబెట్టే నెపంతో వెళ్ళి వీర్రాజుదగ్గర డబ్బు తీసుకుని జేబులో పెట్టుకున్నాడు. "పొద్దున్నే రా—ఎన్నికల ప్రచారం చేద్దాం. ఇంక వెళ్లు" అని సాగనంపి అన్నానికొచ్చాడు.

"చాలా సంతోషపడ్డాడమ్మా వెర్రిబాగు లాడు" అన్నాడు రామారావు అన్నం తింటూ.

"ఏం బాగో నాయనా. నాకు నీ పద్ధతీ, మీ మావయ్య గోలా చూస్తే మతిపోతోంది. ఇద్దరూ కలిసి కొంప గుండం చేసేట్టున్నారు ...అదేం తిండిరా కోడి కెక్కిరించినట్టు అవున్నే. ఇంకా సింగరెట్లు కాల్చు. తిండి బాగా వంటపడుతుంది."

"మావయ్యేం చేశాడే?" అన్నాడు రామారావు.

"ఏం చేస్తాడు. వాడికి చేతనైంది వాడు చేస్తున్నాడు ఎన్నికలన్నాడు. ఏదోగోల న్నాడు. పొద్దున్న పాతికరూపాయలు తీసుకున్నాడు. మధ్యాన్నం పెద్దమనుషు లొచ్చారన్నాడు. వాళ్లను తెచ్చి ఊహూ మంతనాలాడేడు. మళ్లా వాళ్లంతా వెళ్లారు. ఇందాకొవచ్చి తైతక్కలాడాడు. ఆకాణ్ణించీ మీనాన్న పంచెలు మూడూ, నల్ల కోటూ, కండువా, రెండుచొక్కాలూ పట్టుకపోయాడు"

"ఎందుకూ?" అన్నాడు రామారావుకళ్లు పెద్దవి చేసి.

"ఎందుకేమిటినాయనా. అంతా నాఖర్మకి. ఒక్కటి సవ్యంగా ఏడిచిందా. మధ్యాన్నం వచ్చిన పెద్దమనుషులు ముగ్గుర్నీ ఇందాకా కాలవొడ్డున ఎవరోదొంగలు అటకాయించి దోచుకున్నారట. గోచిపాతకూడా లేకండా గుడ్డాగుడుసూ ఊడ్చుకు చక్కా పోయారట"

రామారావు కర్థం అయింది. విరగబడి నవ్వేసాగాడు. "మావయ్యకూడానా?"

"కాదు ఈనగారు ఎక్కడో వూరేగి కాలవ గట్టుకెళ్ళేసరికి పెద్దమనుషులు ముగ్గురూ కాలవలోనించుని ఏడుస్తున్నారట. దొంగలుదోచుకున్నారు. పంచెలు తెమ్మన్నారట. మీమావయ్య ఇంటికొచ్చి పెద్దమనుషులు పెద్దమనుషులంటూ మీనాన్న బట్టలు తీసుకుపోయాడు. ఆయనే ఉంటే..."అని కంటనీరెట్టుకుంది నూరమ్మగారు.

రామారావు మాట్లాడలేదు. భోజనం కానిచ్చి సావిట్లో కొచ్చేసరికి పెద్దమనుషులూ మావయ్యా బిలబిల్లాడుతూ లోపలి కొచ్చేశారు.

మావయ్యా వంటింట్లోకెళ్ళి "ఒక్కశేరు బియ్యం ఉడకేసిపెట్టు చెల్లీ పెద్దమనుషు లొచ్చారు" అని పురమాయించి చెల్లెమ్మ మాట వినకండా సావిట్లోకొచ్చేశాడు.

"అంతేనయ్యా. బంగారయ్యే చేయించి ఉంటాడీపని. అంచేత మీరు తప్పకండా రేపుఉండి నన్ను గెలిపించాలి" అన్నాడు మావయ్య నూరయ్యగారు.

"చాల్చాల్లేవయ్యా - చేశావ్-మర్యాద" అన్నాడు కంట్రాక్టరు.

సుబ్బిశెట్టిమాత్రం మెత్తబడ్డాడు. "ఎర్రిబ్యామ్మ దాయనమీద ఎగిరితే లాబ మేటయ్యా. ఆ దొంగదవల్ని ఈన పిల్చు కొచ్చాడాయేం!" అన్నాడు.

"నూరయ్యగారూ" అని బయటకేక వినబడింది.

రామారావెళ్ళి తలుపు తీశాడు. "ఈసరయ్య ఒచ్చాడు మావయ్యా" అన్నాడు.

ఈసరయ్య లోనికొచ్చాడు "నూరయ్యగారూ మీరు గెలవకపోతే లాభంలేదు. గెల్చి తీరాల్సిందే" అన్నాడు వస్తూనే.

నూరయ్య విస్తుపోయాడు హఠాత్తుగా వచ్చిన ఈసరయ్య ప్రేమకి.

"ఏవిఁటోయ్ కథ?" అన్నాడు విలాసంగా.

ఈసరయ్యకథ ఏమిటో చెప్పాడు. ప్రత్యర్థి బంగారయ్య తనకి ఓటిస్తే రామాలయం ఊరినడిమధ్యని కట్టిస్తానని అప్పుడే అందరికీ చెప్పి ఓట్లు కూడబెడుతున్నాడట. పైగా ఆయన బంధువు సుందరం ఓడు సిల్కు చొక్కా వేసుకు మరీ ప్రచారం చేస్తున్నాట్ట.

నూరయ్య ఒక్కసారిగా గంయ్ మన్నాడు. "చూశారయ్యా పెద్దమనుషులూ - నేను మాటవరసకి నిన్ననే కరణం గారి అరుగుమీదకూచుని ఈముక్క అన్నా- రామాలయం ఊరుమధ్యగా శివాలయం దగ్గిరలో కట్టిస్తే బావుంటుందని. ఆమాట ఆనోటాఆనోటా విని ఇపుడు అది తన ఊహ అయినట్టు చాటిస్తున్నాడు బంగారయ్య. చూడండయ్యా-హుఁ!" అన్నాడు. పెద్ద మనుషు లెవరూ మాటాడలేదు. ఈసరయ్యే కొంచెం మూలిగి మొదలెట్టాడు. ఊరి చివర తన కాఫీ హోటలుంది కొబట్టి రామాలయం కూడా అక్కడే కట్టించడం మంచిదని ఈసరయ్య గట్టిగా అభిప్రాయపడ్డాడు. హోటలి కొచ్చే జనం రామమందిరంలోకీ రావచ్చు. మందిరాని కొచ్చే జనం తన హోటలుకీ రావచ్చు.

కంట్రాక్టరు కిది సబబుగానే తోచింది. 'మంచిదే' అన్నాడు. సెట్టికి యింకా పెద్ద ఊహ పోయింది. "ఈసరయ్యా, మాటవరసకి అడుగుతాగానీ - నువ్వు ఓ కిరాణా దుకాణం కూడా అక్కడెట్ట రాదూ?" అన్నాడు.

నూరయ్యగారు కలగచేసుకున్నాడు. "మీకు తెలీదు లెండి. ఊరిమధ్య మా సరమ్మ దుకాణం ఉంది. ఉప్పూ పప్పూ అంతా అక్కడే కొంటారు. ఇక విడు ఊరి చివర పెడితే ఎవడొస్తాడు" అన్నాడు.

"దానికే ముందయ్యా బ్యామ్మడా! ఊరి చివరాళ్లే వత్తారు. నువు చెప్పిన దుకాణం కన్నా ఓ దమ్మిడీ తగ్గించిస్తే ఊరి మద్దోళ్లు కూడా వత్తారు. దానికేటి: ఊరే ఉండాలి కాని. ఏఁవంటావు ఈసరయ్యా - నువ్వు ఊఁ అను. నేను బస్తీనుంచి నీకు వారం వారం సరకు పంపిత్తా అమ్ముకో వచ్చే పావలా డబ్బుల్లో చేడ నీకూ చేడ నాకూ. నాయంగా యిద్దరం తిందాం" అన్నాడు సెట్టి.

ఈసరయ్య ఎగిరి గంతేశాడు. "అంత కన్నానా" అన్నాడు.

కంట్రాక్టరుకి కొత్త ఊహ తోచింది. "ఊరు పెరుగుతుంది. నలుగురూ ఇళ్లు కట్టు కొంటారు. ఆనక అదే నడిమధ్యవుతుంది. ఈసరయ్య ఆనందం పెల్లుబికింది" "నూరయ్యగారూ దల్లకొచ్చి ముంత దాచడమెందుగ్గానీ ఓ జేమాట చెప్తా. మీరు గనుక రామ్మందిరం ఊరిచివర కట్టిత్తానని మాటిస్తే రైతు కుర్రాళ్లోట్లు, పాలేరాళ్ల





· చేపలవాడు

ఫోటో : సి. సీతాపతి [illegible]

## ఇద్దరమ్మాయిలా - ముగ్గురబ్బాయిలా

ఓట్లు మీాకే. అర్జెంటా నాకు అరా [illegible] కాఫీ డబ్బులు బాకీఉంటాయండి. మన మాట కాదనరు" అన్నాడు.

నారయ్య బుర్ర వేడిగా పనిచేస్తోంది.

"ఏమిటోయ్. [illegible] - [illegible] [illegible] అ [illegible] [illegible] ఇటికలతో [illegible] [illegible]" అన్నాడు కంట్రాక్టరు.

"[illegible]! ఇటికలగోడ కేసులాడ్డే! మనం తూగలేమండి" అన్నాడు నారయ్య.

"వెయ్యిరూపాయిల్లో కట్టించి పెడతా"

"ఏటిబాబూ - మీా మాటలు [illegible] ఎకోంపలు జనం ఉన్న ఊరికి వెయ్యిరూపాయిల కొట్టేటిబాబూ?" అన్నాడు నారయ్య నాయుడు.

"[illegible] కాదోయ్. [illegible] తుంది. [illegible] బజారు తేస్తుంది. అప్పుడు [illegible] కెరిగితే నీ వంత ఖర్చు పెట్టగలవా. పోని అందాకా మట్టిగోడలమీాద కేసు వేయించు." అన్నాడు కంట్రాక్టరు.

[illegible] కొంటిగా [illegible] కంట్రా [illegible] ఉన్నాయి. నాటికి [illegible] అందుకే [illegible] [illegible] కట్టిస్తాడు. [illegible] కూలీలతో [illegible] [illegible] చేస్తున్నాడు. [illegible] వందరూపాయలకి బేరం కుదిరింది. కంట్రాక్టరుకి ఉసాహొచ్చింది—[illegible] లకి వంద రూపాయలు [illegible]. "ఇంకేం పంతులూ—[illegible] చి వర్కి కట్టిస్తానని చెప్ప [illegible]" అన్నాడు.

పూజారి గవరయ్యకూడా [illegible] వేశాడు.

వాలయం పూజారి కూతుర్ని గవరయ్య తన కొడుక్కి చేసుకుందా మనుకుంటున్నాడు. అందుకని ఈ ఊళ్లో పూజారి పార్టీ ఓట్లు సూరయ్యగారికే ఇప్పిస్తా నన్నాడు.

"రాముడూ. కాళ్లు కడుక్కో వచ్చని చెప్పరా" అంది సూరమ్మగారు వంటింట్లోంచి.

భోజనాలయాక సూరయ్య, సెట్టి, ఈశ్వరయ్య, కంట్రాక్టరూ, గవరయ్య కరణం గారింటికి వెళ్లి సంగతి చెప్పారు. రామ మందిరం ఊరిచివర కట్టించడానికి నిశ్చయం అయిందని, కరణంగారేమంత ఉత్సాహం చూపించలేదు. తనతో మాటా మంతీ లేకండా సూరయ్య తక్కినవాళ్లతో లాలూచీ అయి నిర్ణయాలు చేయడం ఆయనకి నచ్చలేదు. "సరే కానియ్యండి" అన్నాడు చివ్వగా.

"మీరు అండగా ఉంటే గెలుపు సందేహం ఏముందండీ" అన్నాడు వెకిలిగా సూరయ్య.

"ఆ! నాదేవుందిలెండి. ఏదో చిన్నవాళ్ళం." వెక్కిరింపుగా గొణిగాడు కరణంగారు.

సూరయ్య, వినపడ్డా వినిపించుకోలే.

"ఎంతమాట! సెలవు — వస్తా"— అన్నాడు.

తెల్లవారింది. సూరయ్యగారూ, ఆయన బృందం ఓ పక్కా, బంగారయ్య సుందరం ఓ పక్కా బయల్దేరి మనిషి మనిషినీ మాలీసు చేసి మంచి చేసుకోసాగారు.

మెడమీద తలవున్న పెద్దలు నలుగురూ చప్పరించారు. ఏదో దీనికి ఎన్నికలేమిటి - ఎందుకు పార్టీలూ ప్రచారాలూ అని.

రామారావూ, వీర్రాజూ విడిగా ఓ పార్టీ అయ్యారు. "సూరయ్యగారికి మీరు ఓటివ్వకండి. ఊరు చివర రామాలయం ఏమిటి— నా తలకాయ! మా మావయ్యయితే నేం, నేను సబబు మాట్లాడుతున్నా" అని కనబడ్డ వాళ్లతో అన్నారు.

కరణంగారికీ సూరయ్యగారికీ ఈ సంగతి తెలిసి మండిపడ్డారు. "బుద్ధి లేపోతే సరి పెద్దవాళ్ళం ఓపక్క నలుగుర్ని ఆకట్టుకో లేక ఛస్తాంటే మధ్య పుల్లవిరుపుడుమాటలివేమిటి' ని.

బంగారయ్యగారు మధ్యాహ్నానికి కొత్త రకం ప్రచారం లేవదీశాడు— రామమందిరం ఊరి మధ్యన కట్టించడమే కాకండా దానికి వెనకాలవేపు వేరే ఓ పాక వేయించి అక్కడ చదరంగం అదీ ఆడుకోడానికీ, నవల్సూ నాటకాలూ చదువుకోడానికీ, లోకాభిరామాయణానికీ ఏర్పాటు చేయిస్తానని, హరికథలూ, పురాణాలూ జరపడానికి చిన్న చెక్కబల్లల స్టేజీ కట్టిస్తానన్నాడు.

సుందరం సిల్కుచొక్కాలు ఆ ప్రచారానికి కొంత తోడ్పడుతున్నాయని సూరయ్యగారి మనాకి హఠాత్తుగా తట్టింది.

తిరిగి తిరిగి మధ్యాహ్నం ఇంటికొచ్చేసరికి రామారావూ వీర్రాజూ పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వుకుంటున్నారు. "నీకూ బెబెబ్బే నీ తాతకూ బెబ్బెబ్బే అన్నట్టు గొంగళాముడూ అందుకో వారు బస్తీ పెద్దమనుషుల్ని దోచుకుని పత్తా లేకండా పారిపోయారు. వాళ్లకి పదిరూపాయలు బజానాయిచ్చి ఆస్థాన చోగులుగా ఉండమనుకోబోయిన వీర్రాజుకీ రామారావుకీ కూడా ఎగనామం పెట్టారు.

సూరయ్యగారు సావిట్లో అడుగు పెడుతూనే మండిపడ్డాడు "ఏరా రాముడూ. నాకు వోటివ్వద్దని ఊళ్ళో అందరికీ చెబుతున్నావుట గా? బుద్ధి లేదూ? సుందరంగాణ్ని చూడు. వాళ్లకోసం ఒక్కలా తిరుగుతూ నోరు పడిపోయేట్టు ప్రచారం చేస్తున్నాడు, సిల్కు చొక్కా లేసుకుని. వాణ్ణి చూసేనా సిగ్గుతెచ్చుకో" అని గసిరాడు రామారావుకి కోపం వచ్చింది. "మావయ్యా నువ్వు నెయ్యి చెప్పు లక్ష చెప్పు. నేను నీ తరపున ఒక్క మంచి ముక్క అనను. ఇంకదేనికేనా అయితే ఏమోగానీ ఈ విషయంలో మాత్రం నాకు తోచిందే నేను వాగుతాను. నా యిష్టం. నీకోక్రోషం వచ్చినా, అమ్మకి కోపంవచ్చినా సరే" అన్నాడు.

"ఏవిట్రా అవాగరు ఏం చూసుకుని అంత మిడిసిపాటు?...విశ్వాసం లేకపోతే సరి...అయ్యో తండ్రిలేని బిడ్డగదా అని సాకినందుకు బాగానే బుద్ధి చెప్పావులే... అసలు నాదే తప్పు. గంగలో కలపండని నాదారి నేను చూసుకోవలసింది. ఛీ." అన్నాడు సూరయ్యగారు.

రామారావు ఉద్రేకంతో లేచి జవాబివ్వబోయాడు. కాని వీర్రాజు పట్టుకుని వారించాడు. ఈగోలకి వంటింట్లోంచి సూరమ్మగారు రావడంతో సూరయ్యగారు పని ఉన్నట్టు బయటికి జారుకున్నాడు.

"పిన్నిగారూ - వీడికేం తప్పులేదండీ. ఆయనే అనవసరంగా కోప్పడ్డారు" అన్నాడు రాజు.

"ఏగోలే నాయనా. ఇదంతా నా ఖర్మ. వీడినాలకం ఇది. వాడివాలకం అది. కడుపు చించుకుంటే కాళ్లమీద పడేను. ఎవరితో చెప్పుకుని ఏడిచేది బాబూ. అమ్మా రాజే ఉంటే నాకీగతి పట్టేదా..." అంటూ.

"అబ్బెబ్బే. మీరలా కంటనీరెట్టుకోకండి పిన్నిగారూ. అన్నిటికీ దేవుడే ఉన్నాడు" అన్నాడు రాజు.

రామారావు సందు చూసి చిటుక్కేశాడు "ఏందేవుడురా. దేవుడూ దెయ్యమూను. దేవుడేఉంటే నాకిష్టంలేనిపిల్లని ఒద్దు మొర్రో అంటే ఇలా సెత్తిన కట్టేస్తాడా మా మావయ్యచేత"

సూరమ్మగారికి కోపంవచ్చింది. "ఏవిట్రా నీయిష్టం? ఇష్టానికి నీకొచ్చిపడ్డకష్టంఏవిటి?. వంశంలో నేలేవమ్మా ఇలాటి బుద్ధులు. ఆయనవెళ్లినా ఇంకా ఈఘటం మిగిలింది... ఏం?కరణంగారిపిల్ల కేంతక్కువొచ్చిందిరా. అన్నీ కుదిరాయి. నేనూ మావయ్య అనుకున్నాం. తీరా రేపు తాంబూలాలు ఇచ్చుకోబోతూ ఉంటే ఏవిటీభాగోతం? శాస్త్రం చెప్పినట్లుంది"

వీర్రాజుకి ఒళ్లంతా తేళ్లూ జెర్రులూ పాకినట్టయింది ఈ మాటలు వినగానే. బుర్రలో రక్తం పరిగెత్తాయి. అమాంతం సీత తనకిరాసిన ఉత్తరం చూపించేద్దామనుకున్నాడు నిజం చెప్పేసి. కాని పూర్తిగా తగ్గిపోయి తల వంచేసుకున్నాడు, రామారావూ తల వంచుకున్నాడు. ఇంకా వాదిస్తే అమ్మ మళ్లీ నూతిలో దూకుతానంటుంది. ఇలాటిగోల నాలుగుసార్లు జరిగింది.

"లేరా వీర్రాజూ. అలా వెళ్లొద్దాం" అన్నాడు.


ఇద్దరూ గోడుపెంట పోతూఉంటే తెలుకుల వీరయ్య సావిడిలో పెద్ద దీపం వెలుగుతున్నట్లు ఇద్దరికీ కనపడింది. రామారావుకి కనపడిన దీపం పేరు సుబ్బలక్ష్మి. వీర్రాజుకి గోచరించిన దీపం పేరు సీతాలక్ష్మి.

రామారావు వీర్రాజు ఆగిపోయి యమవేగంతో ఆలోచించారు. గబగబా చెవులు కొరికేసుకున్నారు పరస్పరం.

"నీకు ఫరవాలేదురా. నేను క్షణంలో తేల్చేస్తా సంగతి. మన బంగారం, అనగా నా హృదయేశ్వరి ఉండగా భయమెందుకురా" అన్నాడు వీర్రాజు. తెలుకులవీరయ్య సావిట్లోకి ప్రవేశించారు ఇద్దరూ. సుబ్బులూ సీతా గానుకమీద కూర్చొని తిరుగుతో కబుర్లు చెప్పుకుంటున్నారు. తెలుకుల వీరయ్య గానుగ ఆడుతున్నాడు కునుకుతూ.

"ఏం వీరయ్యా! కులాసావా?"


## తెలుగు అంగ్లభాషా బోధిని





తెలుగు చదువతెలిసినవారెల్లరు ఈపుస్తకంతో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషుభాష సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను, పుత్తర ప్రత్యుత్తరాలు జరపడం నేర్చుకోవచ్చును. ఒక పెద్దక్యాలికో బైండు పుస్తకం రు. 5/- వి. పి. రు. 1-2-0.

**కొక్కోకము:** ఇది అసలైన కొక్కోక గ్రంథము. ఫోటోలతో నున్నది— రు 1/- వి. పి. రు. 0 12-0.

Vani Book Depot. P. B. No. 239, Madras-1.

అన్నాడు వీర్రాజు. గానుగమీది అమ్మాయి లిద్దరూ ఉలికిపడి, గానుగ దిగిపోయారు. 'ఏదో తమ దయవల్ల ఇలా ఉన్నాం' అన్నాడు వీరయ్య. సీత పకపక నవ్వింది. "మీరా. ఎవరో పెద్దమనుషు లనుకున్నా" అంది. రామారావు ముఖం రంగు కొంచెం మారింది సుబ్బుల్ని చూడగానే. సుబ్బులు తలవంచుకుని అవతల మూలకి వెళ్ళి నించుంది. రామారావు ఇవతల మూల చిన్న అరుగుమీద చతికిలబడ్డాడు - కాళ్ళు వణుకుతున్నట్లు కనపడకుండా ఉండాలని. వీర్రాజు మాత్రం గుండె నిబ్బరంగల మనిషి. ఒళ్లు పులకరించడం, కాళ్లు వణకడం, మాట తడబడడం అతనికి రావు. లేవు. "సీతా పోస్యాల కేంగాని ఇలారా మాట" అన్నాడు తొణుకూ బెణుకూ లేకుండా. సీత కొంచెం నివ్వెరపోయింది వీర్రాజు ధీమా చూసి. ఆపైన రామారావు వంక రెప్ప వెయ్యకుండా చూసింది. సాలోచనగా ముందుకు వచ్చింది. "నీకేమేనా మతి పోయిందా రాజూ. ఎవరేనా మనని చూస్తే ఇంకేమైనా ఉందా!" అంది.



మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ
పార్కుటౌన్ మద్రాసు-3.

"కాదు సీతా. వెంటనే వెళ్ళిపోతాం. కాని ఒక ముఖ్యమైన సంగతి అడగాలి." అన్నాడు వీర్రాజు ప్రాధేయపూర్వకంగా.

సీత రామారావు వంక బాధగా జాలిగా చూసింది "రాజూ! నాకు తెలుసు నువ్వు చెప్పబోయేది" అని తలవంచుకుంది. "మనసులు కలవనప్పుడు మనుషులు కలవడం అసంభవం. పెళ్లి అనేది అయితే వరం, కాకపోతే శాపం. అంతే. రాజ్! నీ హృదయం ఇంత గొప్పదనుకోలేదు రాజ్! నాకు తెలుసు. రామారావు నన్ను ప్రేమించాడు. అయితే విధివశాత్తూ మన హృదయాలు కలిశాయి. అందువల్ల రామారావుహృదయం ఛిద్రమైపోయిందని నాకు తెలుసు. నువ్వు అతనిస్నేహితుడివి కాబట్టి అతనికోసం నీ సౌఖ్యం త్యాగం చేసుకుని, నా హృదయాన్ని అతనికి అర్పించమని కోరడానికి వచ్చావు... కాని రాజ్! మనసులు కలవకపోతే మనుషులు కలవరు...ఇంకేం చెప్పను. నా హృదయం ద్రవించి పోతోంది!..."

వీర్రాజుకి జుట్టు పీక్కునేపర్యంతం మతి పోయింది "ఇదెక్కడిగోల సీతా. తెలుగు లాడువింటే మావాళ్లెవరో వచ్చిపోతే నువ్వు నన్ను ఓదారుస్తున్నావనుకుంటాడు... నే చెప్పేది కాస్త వినవేం ..."

"కాదులేరాజ్. నామాటకి తిరుగులేదు. నిన్నూ నన్నూ వేరుచేస్తే నూతిలో దూకుతానని మా అమ్మకి చెప్పాను"

"నిన్నూ నన్నూ దేవుడుకూడా వేరు చెయ్యడులే కాని చెప్పేది విను" అన్నాడు రాజు.

సీత వినిపించుకునే ధోరణిలో లేదు. "రాజ్! హామ్లెట్ కథ తెలుసా?....కాదు రోమియో...రోమియోకథ తెలుసుగా.... ముందర ఓకన్యని ప్రేమించాడు. విఫలుడయ్యాడు. మళ్లీ ఇంకోకన్యని ప్రేమించగానే ద్విగుణీకృతమైన ప్రేమతో ప్రేమించాడు. అమరజీవి రోమియో...రామారావుకి నువ్వు చెప్పు. వృథాగా హృదయాన్ని వ్యధపెట్టవద్దని చెప్పు. సుబ్బుల్ని ప్రేమించమను. దానికి అతనంటే తగని ప్రేమ. ఎంత ప్రేమో చెప్ప లేను. దాన్ని ప్రేమిస్తే వాళ్ళిద్దరి జీవితాలూ .... హాయిగా...."

"హిప్ హిప్ హుర్రే" అన్నాడు వీర్రాజు అమాంతం ఎగిరిగంతువేస్తూ. ఏటిబాబూ? అన్నాడు తెలకులవీరయ్య. 'ఏవిటిరాజ్?' అంది సీత.

"ఏవిటీలేదు కోవటీలేదు .... వాడిక్కావలసిందదే. సుబ్బులికి వాడంటే ఇష్టం ఉందో లేదో తెలుసుకుందామనే నిన్ను అడగడానికి వచ్చాం" అన్నాడు వీర్రాజు.

సీత బరువుగా నిట్టూర్చింది. "నా హృదయభారం తగ్గిందిరాజూ ... మళ్ళీ చెబుతున్నా. "సుబ్బులు రామారావుని ప్రేమిస్తోంది" అంది సీత.

"రైటో. ఘట్టుక్కొసయిన పనిచేస్తోంది... సరే. మరిప్పుడు వాడితో మాటాడుతుందేమో కనుక్కో."

"మాట్లాడదు. మనంత విశాలభావాలూ ధైర్యం లేవు దానికి....తగని సిగ్గు" అంది సీత.

"మరేంఫరవాలేదు...ఆడదానికి అందం సిగ్గన్నారు...మనసంగతి వేరనుకో...వాని వాడికేసి ఓ చిరునవ్వైనా విసురుతుందేమో అడుగు... తెల్లవార్లూ అనవ్వును తలుచుకుని జాగరం చేస్తాడు" అన్నాడు రాజా.

"నీకు బొత్తిగా ఒళ్లు పొగరెక్కింది రాజ్! హృదయాలతో వేళాకోళా లాడుతున్నావు."

"పోన్లే - వద్దులే. వస్తా సీతా. నీకు దేముడు మేలుచేసి నాకిచ్చి పెళ్ళిచేయింమగాక...వస్తా వీరయ్యా మళ్లీ వస్తా." అన్నాడు వీర్రాజు బయటికి నడుస్తూ. రోడ్డెక్కగానే రామారావు నిట్టూర్చాడు హమ్మయ్య అని.

"అదృష్టవంతుడివిరా రావుడు! సుబ్బులు నీకోసం తిండీ తిప్పలూ మానేసి ఏడుస్తోందిట." అన్నాడు రాజు.

రామారావు ఆనందం అవధులు దాటిపోయింది. మాటలు రాలేదు. రాజు చెయ్యి పట్టుకుని ప్రగాఢంగా అదిమాడు.

కాసేపు ఆగి. మెల్లిగా అన్నాడు. "ఇంకో గొప్ప అదృష్టం - ఈసీత నాపాలబడకుండా నిన్ను ప్రేమించడం! ఆ హృదయం నాకే అర్పిస్తే గుండాగి చచ్చేవాణ్ణి!"

వీర్రాజు జవాబివ్వలేదు - కోపం వచ్చి.

"ఎవడ్రా వాడు. ఇతర దేవతలూ వాళ్ళూ సముద్రం చిలికిన రోజుల్లో హాలాహలం వస్తే మింగేశాడు? ఎవరో దేవుడే."

రాజు జవాబివ్వలేదు - దీనిక్కూడా.

"నాకు గుర్తుకు రాటంలేదు. మొత్తానికి అంత వాడివి నువ్వు. నీకసలు అది ఎలా వచ్చిందిరా?" అన్నాడు రామారావు నవ్వుతూ.

"సీత హృదయం నీకర్థం కాదులేరా" అన్నాడు రాజు బరువుగా.

"అందుకే ఇంత సంతోషం....కొండల్లే వచ్చిన కష్టాలు మంచల్లే కరిగిపోతున్నాయి కదరా రాజూ. దేవుడు లేడని బొత్తిగా కొట్టిపారెయ్యడానికి వీల్లేదు సుమా" అన్నాడు రామారావు విలాసంగా పొగ వదుల్తూ. (ఇంకా వుంది)

పెద్దకథ:



# ఇద్దరమ్మాయిలూ – ముగ్గురబ్బాయిలూ

(గత సంచిక తరువాయి)

రాత్రికి బంగారయ్యగారు పంతులుగారి బడిలో రామభజన, పురాణ కాలక్షేపం ఏర్పాటు చేశాడు. ఊరంతా దండోరా వేయించారు.

రామారావు మావయ్యా, పెద్దమనుషులూ మండిపడ్డారు దండోరా విని.

"మాశావుటోయ్—వీడి గుంటనక్క ఎత్తులూ వీడూనూ—రేపు ఎన్నికలు పెట్టుకుని ఇవాళ భజనలూ హరికథలూ పెట్టిస్తాడూ జనాన్ని వశపరచుకోడానికి! హమ్మ వెధవ! హెంత పన్నాగం!" అన్నాడు సూరయ్య.

"సూరయ్యగోరూ—యీడి పోటీ తట్టుకోవాలంటే మనం సానిమేళం ఎట్టించాలి. బలే రంజుగా ఉంటది" అన్నాడు సుబ్బిశెట్టి కళ్ళెగరేస్తూ.

"మేళమెందుకేస్ ఈపాటిదానికి. మేళమంటే మాటలనుకున్నావా ఏం. డబ్బు ఖర్చుతో పని. మనవూఁ భజనే పెట్టిస్తే సరి" అన్నాడు కంట్రాక్టరు నవ్వుతూ.

గవరయ్య వారించాడు. "మీకు తెలీదండీ. భజన కూడా పెట్టకూడదు నన్నడిగితే. వాడు పెట్టాడని మనమూ పెడితే పోటీ భజనంటారు. బాగుండదు. అదీకాక చేతిదమ్ము రెంగుకూ?—అయినా వీడి భక్తి చట్టుబండలు గానూ—ఇదటయ్యా పద్ధతి! మనం దండోరా వేయించాలి 'మాకు దొంగ భక్తి లేదూ, మాంసం తింటే ఎముకలు వేళ్ళాడగట్టుకుని తింటూరా—అంచేత మాకు భక్తి పుష్కలంగా ఉన్నా మేము భజన పెట్టించలేదూ—రామమందిరం కట్టించడం ద్వారానే మాభక్తి వెల్లడవాలిని అని చాటిస్తే చాలదయ్యా" అన్నాడు.

సూరయ్య ఆలోచించాడు. "చాటింపొద్దుగానీ మనవేఁ నలుగురికీ చెప్పేద్దాం" అన్నాడు.

బంగారయ్యగారు ఏర్పాటు చేసిన భజనకి చాలామంది జనం వచ్చారు. సుబ్బలక్ష్మి వచ్చింది. రామారావుని దూరంనించి చూసింది. ఆమె మందహాసం రామారావుకి కనపడిపోయింది.

హరికథ పూర్తికాకుండానే జగన్నాథంగారొక్కరూ ఇంటికెళ్ళిపోయారు.

ఇదిమాని వీర్రాజు సుందర్రావుని పిలిచాడు. "ఆయన ఒక్కడేవెళ్ళాడు సుందరం. ఇప్పుడే వెళ్ళి చెప్పెయ్. నువ్వు సుబ్బుల్ని చేసుకోవనీ, పైగా చెన్నపట్నం వెళ్ళిపోతున్నావనీ - పనిలోపని - రామారావుకి - ఒద్దులే - నీసంగతి చెప్పెయ్ చాలు" అన్నాడు.

సుందరం నవ్వాడు. హరికథ అవనిచ్చి సుబ్బుల్నీ వాళ్ళమ్మనీ దిగబెట్టే నెపంతో వెళ్ళి మాట్లాడేస్తానన్నాడు.

రామారావు మర్నాడీ సంగతి విని "హమ్మయ్య" అన్నాడు. "పంతులూ-సమస్యలు మెల్లిగా పరిష్కరించి అవతల పారేస్తున్నాం" అన్నాడు కథాసంగ్రహాన్ని ఒక్కమాటు సమీక్షిస్తూ.

ఇంక ఒక్కటే తరువాయి. మావయ్య ఓడిపోవడం. కరణంగారితో తనవిషయమై చేసుకున్న ఒప్పందానికి ఎగనామం పెట్టడం. మూడోదీ ముఖ్యమైనదీ సుబ్బలక్ష్మి పెళ్ళి. ఇందులో సగంపని పూర్తి అవనే అయింది. సుబ్బులుకితనంటే ఇష్టంవుంది. సీతకి తనంటే ఇష్టంలేదు. రాజుకి సీతంటే యిష్టం. సీతికి 'రాజ్' అంటే ఇష్టం. మావయ్య పన్నాగంలో ఒక భాగమయిన సుందరం - సుబ్బలక్ష్మి వివాహం 'పకోడీ' మంత్రంతో ఛిన్నాభిన్నమైపోయింది. సుందరం

★ ముళ్ళపూడి వెంకటరమణ ★

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

రాత్రి వెళ్ళి తను చిన్నపట్నం వెళ్ళిపోతు న్నట్టు సుబ్బులు తండ్రితో చెప్పేశాడు.

ఇక ద్వితీయభాగం వస్తే. ఈభాగంలో రామారావు ఆస్తి హీరోయిన్ అనగా కథానాయకి. కరణంగారు హీరో, లేక నాయకుడు. ఆయన రామారావుఆస్తి గాఢంగా ప్రేమించాడు. వరించడానికి తిప్పలు పడుతున్నాడు. ఈ స్వయంవరానికి సూత్రధారి రామారావు మావయ్య సూరయ్య. మావయ్య ఈ సత్కార్యానికి చేసే కృషివల్ల మావయ్యకి కరణంగారి ముఠా ఓట్లు వస్తాయి. ఓట్లు వస్తే ఎన్నికల్లో గెలుస్తాడు. గెలిస్తే రామమందిర నిర్మాణానికి కంట్రాక్టును నియోగించి తన బాకీనుంచి తప్పించుకుంటాడు. కంట్రాక్టరుకీ డబ్బు ముట్తుంది. ఊరి చివరన రామ మందిరం కడితే ఈసరయ్య వ్యాపారం బాగుపడుతుంది. చివరకి అంతా సుఖంగా వుంటారు.

కానీ రామారావే సుఖంగా ఉండడు. కథానాయకుడు మట్టికొట్టుకుపోయి దగుల్బాజీలు పరస్పరం రాజీలుపడి బాగుపడిపోతారు. అప్పుడు కథ కంచికీ జనం ఇంటికీ వెళ్ళడం కుదరదు.

"డామిట్! ఎక్కడో అక్కడ కథ అడ్డం తిరగాల్సిందే - లేకపోతే తిప్పాల్సిందే." అన్నాడు రామారావు.

రాత్రి హరికథ మూలాన్ని వీర్రాజుకి నిద్ర ముంచుకొస్తోంది. "ఏమిటో రా-రాత్రి దాసుగారు శెలవిచ్చినట్లు మనమంతా నిమిత్తమాత్రులం. అంతే - కథలు మనం అడ్డం తిప్పే కేవుందిరా" అన్నాడు ఆవలిస్తూ.

"అందుకే కథ అడ్డం తిరగడం మన చేతిమీదుగానే జరగాలి" అన్నాడు. "నీ బొంద. నీ కంతశక్తేది. దొంగరాముడి ఎదాన పదిరూపాయలు పోశావు. వాడిచేత ఏవో చేయించి ఉద్ధరిస్తానన్నావు. వెధవ పత్తాలేడు - వాడి మూలాన్ని కథ ఎదురు తిరిగి యీ దొంగరాముడుచేత దోచుకోబడిన మీ వాడి నేస్తాలు మరింత ప్రచారం చేస్తున్నారు. ఏమిటో!.... కాసేపు పడుకో ఇంటికెళ్ళి."

"ఊరు నానా గోలగా ఉంటే నిద్దేమిటా బడుద్ధాయ్ లేరా." అంటూ బలవంతాన వీర్రాజుని బయల్దేరదీశాడు రామారావు.

పదడుగులు వేసేసరికి సుందరం ఎదురయ్యాడు రావి నాయుడి జట్కాలో. "సాయంత్రం మెయిలుకే వెళ్ళడానికి నిశ్చయించుకున్నానండి. మీరుమరిఅడ్డుచెప్పొద్దు మీకు సెల తిరిగేలోగా డబ్బు మనియార్డరు చేస్తా. మీ మేలు మరిచిపోలేను." అన్నాడు రామారావుతో. వీర్రాజు వంక తిరిగి "రాత్రే జగన్నాథంగారికి చెప్పేశానండి. ఆశ్చర్యపడ్డాడనుకోండి. అమ్మాయి బాధపడుతుందని అన్నాడు. అమ్మాయికి ఎవరంటే ఇష్టమోనాకు తెలుసు. కావలిస్తే కనుక్కోండి అన్నా. ఆయన లోపలకెళ్ళి ఆవిడతో చెప్పాడు. ఆవిడ పేరు పేరునా చెప్పి అడిగింది—చివరకి వీరి పేరు (రామారావుని చూపిస్తూ) చెప్పగానే బోలెడు సిగ్గుపడి పెరట్లోకి పారిపోయిందండి" అన్నాడు.

అమాంతం సిగ్గుపడిపోయిన రామారావు పొగ బయటకి విడలబోయి లోపలకి మింగేశాడు. సుందరం మృదువుగా నవ్వాడు. "రామారావుగారూ. ధీరదృష్టవంతులు. సుబ్బులు బంగారుతల్లి...... సెలవండి" అని బండివాడితో "పోనీవోయ్ త్వరగా" అన్నాడు.

మధ్యాహ్నం మూడు గంటలయ్యేసరికి రచ్చబండ దగ్గిర పిల్లామేకా పోగయ్యారు. కాసేపటికి పెద్దలంతా చేరుకున్నారు. నవ్వులాటలూ ఎత్తిపొడుపులూ, ఎకసక్కాలు, ఏడుపులు, ఈలలు, వాదోపవాదాలూ మొదలైన సరంజామాతో అంతా గోలగోలగా, సందడిగా ఉంది.

సూరయ్య, బంగారయ్య ఉపన్యాసాలిచ్చారు. రామమందిరం ఊరు మధ్య ఎందుకు కట్టించాలో, ఊరుచివర ఎందుకు అవసరమో ఎవరికి వారు సమర్థించారు. ఊళ్లో స్వార్థపరులవల్ల నాశనం ఎలా దాపరిస్తుందో విడివిడిగా వివరించారు. అందరూ ఐకమత్యంగా ఉండాలని ఏకగ్రీవంగా ఉద్ఘోషించారు. అదే బలం అనికూడా అన్నారు. ఆతరవాత అదన్నారు ఇదన్నారు. ఆఖరున మీ ఓట్లు మాకే మీ పొట్లు మీకే అన్నారు.

సభికులలో కొందరు గంభీరంగా తలలూచారు మాటలవిలువలు తులతూచుతూ. కొందరు నవ్వారు. కొందరు హేళన చేశారు. అమారాజా డబ్బిచ్చి రామమందిరం కట్టించుకోండయ్యా అంటే ఈగోలా పోటీలూ ఏమిటన్నారు కొందరు గట్టిగా.

చివరకి ఓట్లు లెక్కపెట్టి వారో వీరో తేల్చే ముహూర్తం వచ్చింది. కరణంగారు పెద్దగా కూర్చున్నారు. తీరా అంతా సిద్ధమై అంటే సై అన్నాక కొందరు చేతులెత్తడానికి భయపడ్డారు. ఒక బీదరైతు బంగారయ్యకే నా ఓటు అంటూ చెయ్యి ఎత్తబోయాడు. వెంటనే సూరయ్య పార్టీవాడైన సుబ్బిసెట్టి (అఫ్ ఘంకొపఱాస్ ఫేం) ఓ చూపు చూశాడు క్షణంలో సగంసేపు. చెయ్యెత్తబోయిన రైతు జావగారిపోయి మానేశాడు...ఈ ఏటి పంట సుబ్బిసెట్టి బేరం పెటాడు. సెట్టికి కోపం వస్తే అది కాస్తా చెడుతుందని రైతుకి బాగా తెలుసు. అందుకని ఓటు ఉపసంహరించాడు.

"అదుగో బెదిరింపు...ఆ ఓటు నాకే... ఎత్తు చెయ్యి!" అని బంగారయ్య కర్కశంగా అరిచాడు. బంగారయ్య కేకలో కర్కశత్వం, కక్కుర్తి, అధికార దాహం


ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాల్లో
* అగ్ని * మోటార్‌కార్ * కార్మిక నష్టపరిహారం
* నౌక * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
మాతో సంప్రదించండి;

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.

Telephone: 4241. Telegrams: "UNIGEN"

బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.

కొందరికి జుగుప్స కలిగించింది. రామారావుకి ఏవగింపుతో ఒళ్ళు జలదరించింది.

'ప్రజాస్వామ్యం' అన్నాడు వీర్రాజు.

'ముఠాస్వామ్యం' అన్నాడు రామారావు.

"దబాయింపుస్వామ్యం" అన్నాడు పక్కనే ఉన్న జగన్నాథంగారు.

జనంలో రొద ప్రారంభం అయింది. ఈ దారుణం చూడగానే కొందరికి అసహ్యం వేసింది.

"సూరయ్యగారికీ జై" అనేశారు కంట్రాక్టరూ సుబ్బిసెట్టీ సందుచూసి. వెంటనే అక్కడి కుర్రాళ్లంతా 'సూరయ్యగారికీ జై' అన్నారు. సుబ్బిసెట్టి అన్నాడని కొందరూ, కంట్రాక్టరు అన్నాడని ఈసరయ్యా, అతని ముఠావాళ్లూ, లోపాయికారీ ఒప్పందంప్రకారం కరణంగారి జనం, సూరయ్య మరీ మరీ చెప్పి సిద్ధంచేసుకున్న వారూ ఈ జయధ్వానంలో ఒక్కసారిగా చేరారు. ఓటింగ్ జరక్కుండా సెటీవాళ్లు ఎందుకు జై అన్నారో ఎవరికీ బోధపడ లేదు.

బంగారయ్య కొంచెం తెల్లబోయాడు. తన పార్టీ మనిషిని మోచేత్తో పొడిచాడు. అతగాడు వెంటనే "బంగారయ్యగారికీ జై" అన్నాడు. బంగారయ్య మనుషులు గొంతులెత్తేలోగానే సూరయ్య మనుషులు మళ్ళీ జై జై సూరయ్యకీ జై అన్నారు. దాంతో కరణంగారు కండువా సవరించుకుని, "సూరయ్యగారే గెలిచారు. డబ్బు ఆయనకే ఒప్పగిస్తాం" అని ప్రకటించాడు. బంగారయ్య అభిమాని మునసబుగారు అడ్డుతగిలాడు. 'ఓటింగు లేకుండానే గెలిచినట్టు ఎలా ప్రకటించావయ్యా" అని గద్దించాడు.

"ఇంకా లెక్కెందుకండీ. అంతా ఆయనకే జైకొడుతున్నారు" అన్నాడు కరణంగారు సమరసభావంతో.

అమాంతంగా కంట్రాక్టరు అందుకోవారు మళ్లీ 'సూరయ్యగారికే' జై అన్నారు. పిల్లమేకా, పార్టీవాళ్లూ కలిసి హుషారుగా అందుకున్నారు 'జై' అని.

"హరహర! మా పెద్దదిక్కు మా ఇంటి మొగదిక్కుత ఇలా అన్యాయంగా గెలిచిపోతే నా గతేమిట్రా రాజా! కరణంగారు సూరయ్యని వదుల్తాడురా ఇంక" అన్నాడు రామారావు బాధగా.

"ఎలాగరా?" అన్నాడు వీర్రాజు.

కాలువ గట్టుదగ్గరనుంచి శృంగనాదం వినవచ్చింది. జనం అంతా అటు చూశారు 'ఉప్పదొనె వచ్చింది సింగినాదం ఉదారు' అన్నాడు రామినాయుడు. కరణంగారు కాగితాలు సరుతున్నాడు, సూరయ్యకి డబ్బు అప్పగించే నిమిత్తం.

"ఓటింగులేందే కుదరదయ్యో" అన్నాడు బంగారయ్య.

"ఇంకా ఓటింగేమిటి అంతా తేలిపోతే" అన్నాడు కంట్రాక్టరు. సూరయ్యకీ జై అన్నాడు.

"ఆపండి ఆపండి. ఎన్నికలు ఆపండి. రామనాథంగారొచ్చారు ఎన్నికలాపండి" అంటూ కేకలేస్తూ ఊరి బడిపంతులు శంకరయ్యగారు ఒగుర్చుకుంటూ వచ్చాడు.

అందరూ స్తబ్ధులైపోయారు. కరణంగారూ బంగారయ్యా, సూరయ్యా కొయ్యబారిపోయారు.

శంకరయ్యగారు అరుగుమీద నుంచుని చెప్పాగు "అయ్యలారా! మీరంతా ఒక్కసారి కాలవగట్టుకి దయచెయ్యండి. రామనాథంగారు రమ్మంటున్నాడు. ఆయన సన్యాసం పుచ్చుకున్నందువల్ల ఊళ్లోకి రాడు."

జనం అంతా బయలుదేరారు రకరకాలుగా ఆశ్చర్యపడుతూ. అందరికన్న ముందు శంకరయ్యగారు ఉత్సాహంగా నడిచాడు. ఆయనకి ఈవూరి రాజకీయాలు కూలంకషంగా తెలుసు. ఆయనమాట వినే పెద్దలెవరూ లేరు ఆయన బడిపంతులు కాబట్టి. ఆయన వాటితో ప్రమేయం పెట్టుకోడు. అందుకే ఎన్నికల సమయానికి కాలవగట్టుకి వెళ్ళి కూర్చున్నాడు.

రామమందిర నిర్మాణానికి నాలుగు వేల రూపాయలు విరాళం ఇచ్చి, సన్యసించి రామేశ్వరం వెళ్ళిన రామనాథంగారికి, తన గ్రామంలో రామమందిరం ఏ దశలో ఉందో తెలుసుకు పోదామనే సంకల్పం కలిగింది. ద్రాక్షారామం వెడుతూ పనిగా స్వగ్రామం వచ్చాడు. యాదృచ్ఛికంగా ఆవేళకే అక్కడ కూర్చున్న శంకరయ్యగారు ఆయనకి ఊళ్లో గొడవ యావత్తూ పూసగుచ్చినట్టు తెలియచెప్పాడు.


కాలవగట్టున నీలాటిరేవుకు అరఫర్లాంగు దూరంలో రావిచెట్టుక్రింద ఉపవిష్టుడైన స్వాములవారికి జనం ప్రణామం చేశారు పెద్దలు కొందరు కుశలం అడిగారు. కరణంగారూ, సూరయ్యా, బంగారయ్యా పోటాపోటీలుగా స్వాములవారిని తెగ పొగిడారు.

స్వాములవారు దేనికీ జవాబివ్వలేదు. అందరూ చెప్పదలచింది చెప్పడం అయ్యాక నిశ్శబ్దంగా ఉండమని కోరారు. జనం అంతా ఆయన మాటకోసం చెవులు రిక్కించుకు కూర్చున్నారు. చెట్టుమీద కూర్చున్న ఒక పిల్లకాకి, తెలీక, బాల్యచాపల్యంకొద్దీ 'కావుకావు' అంది. వాళ్లమ్మ 'హాం'' అని గద్దించడంతో నోరు మూసుకుంది. ఇది చూసిన ఒక మేకపిల్ల 'మెమె' అని నవ్వి, గబుక్కున తప్పుగ్రహించి, నాలుక కరచుకొని చెట్టుచాటుకి తప్పుకుంది.




# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

స్వాములవారు తాను చెప్ప దలచిన నాలుగు ముక్కలూ నిష్కర్షగా సూటిగా చెప్పారు. రామమందిరనిర్మాణం ఇన్ని గొడవలు తెస్తుందనీ, దాన్ని కట్టించే పెద్దరికం కోసం ఇంతమందికి పట్టుదలలు పెరిగి, స్పర్థలేర్పడి, రభస జరుగుతుందనీ తాము



ఓవల్‌టిన్

ఆదర్శమైన కుటుంబ పానీయము

సాధారణంగా క్షేమాణంలోను, వాణ్యతలోను నిత్యపోషణ చాలినంత కలిగి వున్న ఆరోగ్యమైన కుటుంబాలే ఆనందంగా వుంటాయి. ఆరోగ్యానికి ముఖ్యమైన ద్రవ్యములు ఒక్కొక్కప్పుడు మామూలు ఆహారములో లోపించి వుంటాయని తెలిసివున్న వివేకం గల చాలమంది గృహిణులు, నిత్యాహారమునకు అదనంగా "ఓవల్‌టిన్" గూడ తమ కుటుంబానికి యిస్తుంటారు.

రుచికరమైన "ఓవల్‌టిన్" వ్యయంచేసిన బలం పూర్తిచేయడానికి, రాత్రిళ్లు హాయిగా నిద్రపట్టడానికి ప్రతివారికి ప్రయోజనకారిగా వుంటుంది. అది, బలిసిన బార్లీ మాల్టు సారము, శుద్ధమైన మీగడ ఆవుపాలు, ప్రత్యేకంగా తయారుచేయబడిన కోకో, యింకను స్వాభావికమైన ఫాస్ఫేట్లు, విటమినులు కలిగిన మిశ్రమము. ఇందులో ఇంకను బి డి విటమినులు చేర్చబడినవి "ఓవల్‌టిన్" కొంటే చాల లాభకరము. దీనితో సమానమైనది లేదు.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.




ఓవల్‌టిన్

ప్రపంచంలో అభిమాన పాత్రమైన ఆహార-పానీయము

సిలోన్ రేడియో మీద శనివారాలు రా. 8 నుండి 8-30 గం.ల వరకు 'ఓవల్‌టిన్' ఎమెచూర్ కార్యక్రమం వినండి (హిందీ-41,72 మీటర్లు)

IV. 444


ఎన్నడూ భావించలే దన్నారు. రామమందిరం పేరు అడ్డుపెట్టుకొని చదరంగాలూ, పేకాటలూ సాగుతాయనుకో లేదన్నారు చాలా బాధ కలిగించిం దన్నారు. స్వాములవారికి ఇక్కడి రాజకీయాలన్నీ తెలిశాయన్న సంగతి ఆయన నోటనే వెల్లడి కావడంతో, ఈ రభసతో రాజకీయాలతో ప్రమేయం లేని, ఏ పాపమూ ఎరుగని జనం సిగ్గుతో తలలు వాల్చారు. పెద్దమనుషులంతా ఇది ఈయనకి ఎలా తెలిసిందా అని ఊహాగానాలు చేయసాగారు.

అర్థ నిమీలిత నేత్రులై, స్వాములవారు గంభీరంగా ప్రవచించారు. "నేను దేముడిని వెతకడంకోసం సన్యసించాను. కాలి నడకన చాలా ఊళ్లు తిరిగాను. గుడిగోపురాలు చూచాను. భగవంతుడిగురించి నేనేమి తెలుసుకో కలిగానో చెప్పలేను. కాని మనుషులంతా మంచివాళ్ళై సుఖంగా ఉండడమే భగవంతుడికి ప్రీతికరమనీ ఆయన మనకు ప్రసాదించినవన్నీ అందుకేననీ, అందుకోసం ఎవరెంత కొద్ది చేసినా ఆయన సంతోషపడగలడనీ నాకు మనసారా అనిపించింది. నమ్మకం కుదిరింది. మన ఊళ్లో రామమందిరం కట్టించడానికి, పూర్వాశ్రమంలో నేను ఆరు మాసాలక్రితం యథాశక్తి కొంత సొమ్ము వదలివెళ్ళేను. దానివల్ల పని కాకపోగా, ఊళ్లో స్పర్థలకు దారితీసిందని ఇప్పుడే తెలుసుకున్నాను. బాగా ఆలోచించుకోగా నాకు ఒకటి తోచింది. స్పర్థలు పూర్తిగాపోయి, అందరూ కావాలనుకున్నప్పుడే రామమందిరం సుకరంగా కట్టుకోవచ్చు. నేను ఇచ్చిన డబ్బుతో ఈ ఊళ్లో పాఠశాల కట్టించాలని నా అభిమతం. మీ పిల్లలూ, తీరికైనపుడు మీరూ చదువుకోవచ్చు. ఇప్పుడు ఉన్న బడి ఒక తాటాకుల పాక. శిథిలావస్థలో ఉంది. అది పంతులగారి ఇల్లు. దాన్నే పెద్దచేసి బడి కట్టించండి. ఈ కార్యభారం యావత్తూ శంకరంగారే నిర్వహిస్తారు."

స్వాములవారిమాటలు జనానికినచ్చాయి. కొందరు తటపటాయించారు. భగవదర్పితమైన ధనం అన్యథా వినియోగించడం అసత్కార్యం ఏమోనని.

"దానికేముంది. బడిలోనే ఒక గదిని ప్రార్థన మందిరం చేయవచ్చు. అప్పుడక్కడ చదరంగాలకీ, పేకాటలకీ, కీచులాటలకీ ఆస్కారం ఉండదు." అన్నారు శంకరయ్యగారు.

కరణంగారు చిన్న అడ్డుపుల్ల వేశారు. కడసారి ప్రయత్నంగా. "స్వామీ. మీరు పూర్వాశ్రమంలో ఈ గ్రామానికి డబ్బు ఇచ్చారు. సన్యాసాశ్రమ స్వీకరణతో, ధర్మశాస్త్రరీత్యా తాము మృతతుల్యులు. అందువల్ల ఈ సొమ్ముని అన్యథా వినియో

గించాలని తమరు ఆదేశించడం ధర్మవిరుద్ధం అవుతుంది. మేము రామ మందిరమే నిర్మిస్తాం. అదే ప్రజల అభిమతం కూడా. తాము కాదనరాదు" అన్నారు.

కంట్రాక్టరు అందుకోవారు హఠాత్తుగా "సూరయ్యగారికీ జై" అన్నారు.


జనం ఎవరూ ఉలక లేదు పలక లేదు.

"మీకు రామాలయం వద్దా" అని గద్దించాడు సూరయ్యగారు.

స్వాములవారు మందహాసం చేశారు. "ఎందుకు వద్దండీ రామాలయం? ఎవరు వద్దంటారు? దానికోసం స్పర్థలు వద్దంటారు. ఇప్పుడు ఈ ఊరికి బడి అవసరం. కాబట్టి బడి కట్టించడం మంచిది. అందులోనే రాముడికి ఓ మందిరం ఏర్పాటు చేయండి. బడే ఒక గొప్ప గుడి. ఆ గుడికి ఇవాళ మీరంతా వెళ్లితే, మీ పిల్లల్ని పంపితే, మీకు మంచిదారి కనపడుతుంది. మీరు కోరే వరాలన్నీ ఆ దారినే వెళ్లితే దేవుడు ఇస్తాడు. కరణంగారు ధర్మశాస్త్రం చెప్పారు. దాని ప్రకారం నాకు ఉత్తరువులు ఇచ్చే హక్కు లేదు. అయితే మీ మంచి కోరేవాడిగా నేను మిమ్మల్ని అడుగుతున్నాను. బడి కట్టించి, అందులో రాముడి బొమ్మ పెట్టి, అదే గుడి అదే బడిగా దాన్ని మీరు గౌరవించి తరించలేరా?"

"రామనాథంగారికీ జై" అన్నాడు వీర్రాజు - స్వాములవారి పూర్వాశ్రమ నామధేయం అలవాటైనందువల్ల. జనం జయధ్వానాలు చేసి స్వాములవారికి ప్రణామాలు ఆచరించారు.

సూరయ్య, కంట్రాక్టరు, సుబ్బిసెట్టి కొరకొర చూశారు. సూరయ్యకు మతి పోత్తిగా పోయింది. కంట్రాక్టరుకీ, సెట్టికీ, నల్లమంగునాశికీ ఇచ్చుకోవలసిన బాకీ సమస్య మళ్లీ వెక్కిరించింది. ముఖాన కత్తివాటేసినా నెత్తురుచుక్క రాలే ఆస్కారం లేకుండా పోయింది. ఈ సంగతి గ్రహించే, కంట్రాక్టరు సూరయ్యముఖాన కత్తివాటు వెయ్యలేదు. రామమందిరం పేరుచెప్పి సంపాదిద్దా మనుకున్న రెండువేలపై చిలుకూ దక్కకుండా పోయినందుకు ఏడుపు వచ్చింది. అయినా తుది ప్రయత్నం చేశాడు. 'కొత్తబడి కట్టించే కంట్రాక్టు నాకు ప్రసాదించాలి స్వామీజీ!' అన్నాడు చేతులు జోడించి భక్తిప్రపత్తులు వెదచల్లుతూ. స్వామిజీ మందహాసం చేశారు. "బడికట్టడానికి ఊళ్లో జనం అంతా శ్రమదానం చేస్తారు. నీకు అభిమానం ఉంటే సలహాలు ఇచ్చి తోడ్పడు. బడి కట్టడం ఒకటే కాదు.

# అనాసిన్

## నాలుగు

## మందులయొక్క

## ఒక వైజ్ఞానిక మిశ్రమము.

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్యస్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును.

1. క్వినైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది. జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధా నివారిణి జ్వర నివారిణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి, మరియు అలాటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు లేక కడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.




లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును

A. 43

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

కాంట్రాక్టులూ కూడా అవీ కావాల్సి ఉంటుంది. అన్నారు.

*　　　*　　　*

ఆఖరికి! కంచికి బయలు దేరినకథ మధ్యలో తప్పుదారినపడి, తిరిగి హఠాత్తుగా అడ్డం తిరిగి కంచికి అభిముఖంగా బయలు దేరింది.

హాస్యములవారు సందేశం ఇవ్వగానే ప్రయాణం అయ్యారు. ఎందరు బ్రతిమాలినా ఆడాళ్ళో భిక్ష స్వీకరించ నిరాకరించారు.

సుబ్బిసెట్టి, కంట్రాక్టరూ, గవరయ్యగారూ సూరయ్యని చాటుకి పిలిచి అతన్ని, అతని దురదృష్టాన్ని, విడివిడిగానూ, జంటగానూ, దుయ్యబట్టి, వారం తిరిగేలోగా బాకీలు చెల్లగట్టకపోతే నడివీధికి లాగుతామని హెచ్చరించి, కొలవగట్టునించే పడవెక్కి పట్నం వెళ్ళిపోయారు.

సూరయ్యగారు తలవంచుకుని విచారపడుతూ కొంపకి బయల్దేరాడు. కరణంగారు వెంటపడ్డాడు. సూరయ్య ఎన్నికలలో గెలవడం ఓడడంతో ఆయనకు పనిలేదు. ఓట్లు ఇప్పించేవరకే. ఒప్పందం ప్రకారం సూరయ్యగారు ఇవాళ సాయంకాలం తన కొడుకు చి॥ రామారావుకి కరణంగారి కూతురు చి॥ సౌ॥ సీతాలక్ష్మిని ఇచ్చి పెళ్ళి చేయించడానికి తాంబూలాలు ఇప్పించాలి.

కరణంగారు వెంటపడగానే సూరయ్యగారు మండిపడ్డాడు. "పోవయ్యా పరువుపోయి, నే నేడుస్తుంటే పెళ్ళంటావు." అన్నాడు చిరాకుగా. కరణంగారికి కోపం రాదు. వస్తే కష్టం వస్తుంది. అదొచ్చినా ఇదొచ్చినా ఆయన మనిషి కాడు. ఆ సంగతే కరణంగారు గట్టిగా చెప్పి 'జాగ్రత్త!' అనడంతో సూరయ్యగారు పరేషానైపోయాడు—కట్నంలో అడ్వాన్సుగా కొంచెం డబ్బులు తీసుకుని బస్తీలో బాకీలు చెల్లగొట్టొచ్చునన్న ఊహతో.

దగ్గిరుండి సూరయ్యగారినీ, పెళ్ళికొడుకు రామారావుని ఇంటికి తీసుకెళ్ళే ఉత్సాహంతో 'పదండి ముందు మీ యింటికెళ్ళి సూరమ్మగారికి చెబుదాం...అడుగో అబ్బాయి...రా! రామారావూ! రావోయ్' అన్నాడు కరణంగారు.

కొంచెం అవతలగా పోతున్న రామారావూ వీర్రాజూ దగ్గరికొచ్చారు. కరణంగారు రామారావు చెయ్యి పట్టుకున్నారు ఆప్యాయంగా. వీర్రాజు గబగబ ఆలోచించాడు, కర్తవ్యం ఏమిటా అని. అరనిముషంలో స్వంతంగా ఓ ప్లాను వేసుకున్నాడు: ఇప్పుడది రామారావుకి వెంటనే చెప్పెయ్యాలి. కరణంగారూ సూరయ్యగారూ పక్కనే ఉన్నారు యమదూతల్లా. ఎలా?

పూర్వం తెలుగుదేశంలో 'క' భాష, 'గా' భాష, 'లత్రికింకుల పాఠి' (అంటే తలక్రిందుల భాష) అని కొన్ని భాషలు అమలులో ఉండేవి. వీటని కనిపెట్టినవారూ బహుళ వ్యాప్తిలోకి తెచ్చినవారూ పిల్లలూ, ఆడపిల్లలూను. 'గా' భాష తెలుగు పాఠశాలల ఆస్థాన భాషగా, భాషన్గా, చెలామణీ అయిన రోజుల్లోనే వీర్రాజు 'గా' భాషని క్షుణ్ణంగా అవగతం చేసుకున్నాడు. ధారాళంగా మాట్లాడే నేర్పు సంపాదించాడు. రామారావుకి 'గా' భాష బాగానే అర్థం అయిపోతుంది కాని మాట్లాడ్డం బాగా రాదు. 'గర' భాష అని ఇంకో భాష ఉంది. చిన్నపిల్లలూ, ఆడపిల్లలూ, పరిమిత మేధస్సంపన్నులూ దాన్ని వాడుతారు. పాత భాష అయినా ఈ అపత్కాలంలో అదే ఆదుకుంది. విద్య విదేశ బంధువన్నారు.

కరణంగారి చెయ్యి పట్టుకు నడుస్తూన్న రామారావుకి, అతని పక్క నడుస్తూన్న వీర్రాజు ఈ క్రింది సందేశం ఇచ్చాడు.

"వెగధగ వాగాయా! సీగీ తగ వాగాకుగు రాగాసి గిఆగ ఉగుత్తగరగం ఇగింద. అగందుగుకో" అంటే 'వెధవాయా సీత నాకు రాసిన ఉత్తరం ఇంద అందుకో.' పగమగయగం చుగూసిగి నగలుగురిగి ముగుందగరగ పెగట్టెగెయ్ (సమయంచూసి నలుగురి ముందరా పెట్టెయ్")

రామారావు సందేశం బోధపరుచుకుని గుట్టుగా వీర్రాజు అందిచ్చిన ఉత్తరం తీసుకుని జేబులో పెట్టుకున్నాడు. వీర్రాజుకి సీత రాసిన ఉత్తరం అది. రెండు క్షణాలలో రామారావుకి ఒక ఊహ తోచింది. తనకు ప్రావీణ్యత ఉన్న 'గర' భాషలో వీర్రాజుకి ఈ క్రింది సందేశం ఇచ్చాడు.

"ఒగో రోగెరేయ్ రగరాజా! నుగురుగువ్వు పగరరిగెట్టుకుని మిగిరిమీ ఇగిరింటికి వెగిరెళ్ళి మిగిరిమీ అగరమ్మని బగరబామ్మనీ తగర లగా ఇగిరింటికి తిగిరి తీసుకురా (ఒరేయ్ రాజా నువ్వు పరిగెట్టుకుని మీ ఇంటికి వెళ్ళి మీ అమ్మనీ బామ్మనీ తీసుకురా.)

'సైకో' అని తుర్రుమన్నాడు వీర్రాజు.

"ఏమిట్రా ఆ గొణుగుడు" అని గద్దించాడు సూరయ్యగారు.

"ఏదో కుర్రాళ్ళు. కబుర్లు పోనిస్తురు" అన్నాడు కరణంగారు.

ఇల్లు చేరీచేరగానే "ఇప్పుడే వస్తానండి" అంటూ పరుగెత్తాడు రామారావు. పక్కవీధిలో ఉన్న జగన్నాథంగారింటికి సరాసరి వెళ్ళాడు. సావిట్లో ఉయ్యాలబల్లమీద కూర్చుని తల దువ్వుకుంటూంది సుబ్బులక్ష్మి. రామారావుని చూడగానే చెంగున లేచి స్తంభంచాటుకి వెళ్ళి నించుంది. రామారావుకి ఈసారి ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. "మీ నాన్నగారున్నారా?" అని అడిగేశాడు.

"ఉన్నారు" అంది సుబ్బులు తలవంచుకొని. "పిలుస్తా" అంది లోపలికి బయల్దేరుతూ.

రామారావు ఇటూ అటూ చూశాడు. "ఏయ్! సుబ్బులూ!" అన్నాడు మెల్లిగా.

సుబ్బులు తప్పుని ఆగిపోయి మెల్లిగా వెనక్కి తిరిగిచూసింది.

రామారావు గుటక మింగాడు.

రామారావుకి స్పృహ వచ్చేసరికి "ఏం? రామం?" అన్నారు జగన్నాథంగారు

"ఏంలేదండి. మీరు మా యింటికి అర్జెంటుగా రావాలి. మా మావయ్య నాకు అన్యాయం చేసేస్తున్నాడు......సీతని, నాకు......రండి...... ఏమనుకోకండి" అన్నాడు.

"అబ్బే. అనుకోడాని కేముందోయ్.... కాని చూడు."

"మీరు సందేహించకండి......రండి చెబుతా" అని చెయ్యి పట్టుకున్నాడు రామారావు.

జగన్నాథంగారిని వెంటపెట్టుకొని రామారావు గుమ్మంలో అడుగుపెట్టేసరికి సూరయ్యగారు కరణంగారు మండిపడిపోతున్నారు జమిలిగా. జగన్నాథంగారిని చూసి కొంచెంతగ్గారు. ఇంతలో వీర్రాజూ వాళ్ళమ్మనీ, బామ్మనీ వెంటపెట్టుకుని వచ్చేశాడు. సూరమ్మగారు చాప వేసి మర్యాద చేసింది. రామారావుకీ వీర్రాజుకీ తప్ప ఇంకెవ్వరికీ ఇదంతా ఏమిటో అంతు చిక్కలేదు. ఒక అరనిముషం నిశ్శబ్దం ప్రవర్తిల్లింది.

కరణంగారు గొంతు సవరించుకున్నారు. "సూరయ్యగారు, మనం లేద్దామా మరి? వేళయింది" అన్నారు.

"ఆc. ఆc. పదండి...రారా. రాcవుడు"






"ప్రొదవె సంజను వార్షుకాంబుదము పోరాయలు."

—డి. వెంకటేశ్వరరావు, ఏలూరు

అన్నాడు సూరయ్యగారు వ్యవహారించి కు డులా.

'ఎక్కడికి?' అన్నాడు రామారావు.

"కరణంగారి ఇంటికిరా. తాంబూలాలు పుచ్చుకోడానికి ... ముహూర్తం పెట్టించడానికీ అనుకో" అన్నాడు సూరయ్యగారు ఆదరంగా.

"ఎందుకూ?" అన్నాడు రామారావు అమాయకంగా.

"ఎందుకేమిట్రా. సీతని చేసుకోడానికి"

"ఎవరు? నేనా?".

"అఁహ. నేను" అన్నాడు సూరయ్యగారు చిరాకుపడి.

"ఓ. అలాగా!" అన్నాడు రామారావు వాళ్ళమ్మ వంకచూసి. సూరమ్మగారు కోప్పడింది. "నీకు మరీ పుర్రచేష్టలు ఎక్కువవుతున్నాయేమిట్రా!" అందావిడ.

రామారావు విజృంభించాడు. "ఏమిటమ్మా ఆమాటలు. రాజు సీతని చేసుకోవాలనుకుంటూఉంటే నేనెలా చేసుకోను! వాడూ సీతా అన్నతమ్ముళ్ళలా కళ్ళముందు పెరగలేదా?" అన్నాడు.

కరణంగారు గయ్యిమన్నాడు "రాజుకి చేసుకోవాలనుంటే నాకివ్వాలని ఉంటే, సీతకి ఇష్టం ఉండద్దా!"

పిర్రాజు తల్లికి అభిమానం వేసుకొచ్చింది. "బాబూ కరణంగారూ. మేం మిమ్మల్నేమీ అడగలేదుగా, మీ పిల్లనిస్తారా అని! ఆ పుర్రాకి మాటలు పట్టుకుని ఎందుకలా విసుక్కుంటారూ?... ఏంరా రాజూ! ఇందుకా నన్నిల్లి ఇక్కడికి తీసుకొచ్చావు?... ఏమిటీ గోల?" అంది.

"పిన్నిగారూ! మీరు కోప్పడకండి" అంటూ జేబులోంచి ఉత్తరం తీశాడు రామారావు. "రాజు సీతని చేసుకోవాలని ఉబలాటపడుతున్నాడు. ఎదటే ఉన్నాడు. కావాలంటే అడగండి. ఇంక సీతకి కూడా వీడంటే తగని అభిమానం అందుకు ఇదే నిదర్శనం. ఇక్కడి పరాయివాళ్ళెవరూ లేరు కొబట్టి చూపిస్తున్నా. ఇదుగో ఇది సీత

# ఇద్దరమ్మాయిలూ - ముగ్గురబ్బాయిలూ

రాజుకి రాసిన ఉత్తరం, ఏవమ్మా ఇవన్నీ చూసి, రాజు నా అన్నతమ్ముడింటివాడని ఎరిగుండీ నేను సీతని చేసుకోవాలని ఇంకో పట్టుపడతావా అమ్మా... పైగా నాకు ఆ పిల్ల అంటే ఇష్టంలేదు. మన సత్తాలు కలవవు... అయ్యా కరణంగారూ కోప్పడకండి. ఉన్నమాట ఇప్పుడే చెప్పాను. ముసుగులో గుద్దులాటలు నాకు నచ్చవు... ఏం అమ్మా.. ఇంకా తాంబూలాలు పుచ్చుకోవాలంటారా?" అన్నాడు ధీమాగా.

సూరమ్మగారు నాను స్తూ, అంది. "అయినా నీ కిష్టంలేకపోతే నే నెందుకు బలవంతం చేస్తానురా... నీకు నచ్చిందాన్నే చేసుకో."

కరణంగారు చురుకుగా ఆలోచించాడు. వీర్రాజు హోదాకీ, కులానికీ కూడా పేదకాడు. తండ్రి లేడు. బాగానే ఉంటాడు. ఇంతో అంతో చదువుంది. ఎటొచ్చీ ఒక్కటే లోపం. రామారావుకన్న తెలివైనవాడు. లౌక్యం బాగా తెలుసు. పైగా సీత రాసిన ఉత్తరం ఇక్కడివాళ్ళే కాక, పైవాడు జగన్నాథానికి తెలిసిపోయింది ఇది బయటపడితే పిల్లకి పెళ్ళవడం కష్టంకూడా. పట్టు సడలకుండానే, కట్నం పెరగకుండానే కరితీకం చెయ్యాలి.

"అయితే ఇంకేం! నా కూతురికి రాజు నచ్చి, వాడికి అది నచ్చితే ఇంక అడ్డేమిటి? ...ఇప్పుడే తాంబూలాలు ఇచ్చుకుందాం.

...ఏమంటారు అక్కగారూ?" అన్నాడు వీర్రాజు తల్లివంక తిరిగి. ఆవిడ ఇలా అవుతుందని ఎన్నడూ అనుకోలేదు.

"పిల్లాడి సుఖంకన్న మా క్కావలసిందేమిటి పిన్నీ" అని రామారావు చిన్నపాడి చేశాడు.

"ఔను అక్కగారూ, ఊ అనండి" అంది సూరమ్మగారు.

"శుభస్య శీఘ్రం" అన్నాడు ఇప్పటికి తేరుకుని సంగతి సందర్భాలు బోధపరచుకున్న జగన్నాథంగారు.

"తథాస్తు" అన్నాడు రామారావు మావయ్య. ఏడవాళ్లో నవ్వాలో ఇదమిత్థంగా నిర్ధారణ చేసుకోకుండానే

"సరే...మీరంతా ఇంత ఇదిగా మా మేలుకోరి చెబుతూ ఉంటే నేను కాదంటానా...ఏమంటారు అత్తయ్యా?" అంది వీర్రాజు తల్లి.

"సరేనమ్మ సరే" అంది వీర్రాజు బామ్మగారు.

"రైకో రైకో" అనేశాడు వీర్రాజు అలవాటుకొద్దీ. వెంటనే రామారావు ఇంగ్లీషులో మాట్లాడేసి, ఇంగ్లీషులో నవ్వేసి రాజు వెకిలిచేష్ట కప్పిపుచ్చాడు...అంతా ఆనందంగా నవ్వారు.

అమాంతంగా నిశ్శబ్దం ఏర్పడింది. ఎవరికేలా మాట్లాడాలో తోచలేదు—ఏం మాట్లాడబడాలో తెలిసినా.

కరణంగారే మళ్లా కొంచెం దగ్గి గొంతు సవరించుకున్నాడు. ఊఁ అన్నాడు. "చెప్పవయ్యా పెళ్లికొడకా...నీకు నచ్చిన పిల్ల ఎవరేనా ఉంటే ఇప్పుడే చెప్పేయ్." అన్నాడు.

సూరయ్యగారు మందహాసం చేశాడు ఓడిపోయిన ఛాంపియన్‌లాగ.

రామారావు వాళ్లమ్మవంక చూశాడు పరీక్షగా. ఆ తరవాత జగన్నాథంగారివేపు చూశాడు. తలవంచుకున్నాడు. "సుబ్బులు" అన్నాడు మృదువుగా.

జగన్నాథంగారు త్రుళ్లిపడి తక్షణం తమాయించుకుని "అంతకన్న నాక్కావలసిందేముంది నాయనా! సూరమ్మగారు నాపిల్లని కడుపులో పెట్టుకుంటానంటే కాదంటానా. సందేహించేది ఇంకా ఆవిడే కావాలిగాని" అన్నాడు.

సూరమ్మగారు రామారావు వంక చూసింది. విప్పారిన కళ్ళతో ఆశగా చూస్తున్నాడు. ఆవిడలో వాత్సల్యం పొంగింది. కంటనీరు తిరిగింది. "వాడి ఇష్టానికి నే నెప్పుడూ అడ్డుచెప్పను... సుబ్బులు బంగారుతల్లి. మాలక్ష్మి" అంది నెమ్మదిగా.

"ఇంకేం పనిలోపని ఈజంటకీ ఇవాళే తాంబూలాలు ఇచ్చుకోవడం మంచిది. శుభస్య శీఘ్రం" అన్నాడు కరణంగారు.

"తథాస్తు" అన్నారు గుమ్మందాటి అప్పుడే సావిట్లో కాలుపెట్టిన బడిపంతులు శంకరయ్యగారు ★

(అయిపోయింది)

**27** Persons are awarded prizes in our Competition No. 46—1st prize 11, 3rd prize 7 an 4th prize 9 persons. Full particulars are sent against 0—4—0 annas stamps.

## గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 028. పోటీ నెం. 48

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రథమ బహుమతి అల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500 మూడవ బహుమతి మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబరు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యేలైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

KEY & NO 46 •125 to 140-530

| | | | |
|---|---|---|---|
| 125 | 139 | 138 | 128 |
| 136 | 130 | 131 | 133 |
| 132 | 134 | 135 | 129 |
| 137 | 127 | 126 | 140 |


We hereby certify that the above is the solution as original deposited with us by Raising Competitions No 46 on 10-8-55 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

ఆఖరు తేది 27-9-55 ఫలితములు 12-10-55

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/; 14 ఎంట్రీలకు రు. 10/-.

546



సొల్వ్ చేయవలసిన విధానము :—ఈ చదరములో 129 నుండి 144 వరకు గల అంకెలు నిలువునా అయినూలలా అడ్డముగా ఎటు కూడినా 546 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకసారే వాడాలి. సాదాకాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను ప్రతి మనియార్డరు ఫారము వెనుక జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తమ పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలునుబట్టి బహుమతు- సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు, కట్టుబడ్డమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోస్టులో ఫలితములలిస్టు పంపబడును. మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 48, 28, (3) Chandavaraya Gramani St., MADRAS-21.